జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 10, ఆగస్టు 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



# అన్ని స్కూళ్ళలో ఇంటర్ నెట్

- నాణ్యమైన విద్యాబోధనతో ప్రభుత్వ స్కూళ్లపై నమ్మకం పెంచాలి!
- సిఎంతో సహా అందరం మోడల్ పిటిఎం సమావేశాలకు హాజరవుతాం
- గత ప్రభుత్వం వేలకోట్లు వెచ్చిస్తే 2లక్షల మంది విద్యార్థులు ఎలా తగ్గారు?
- బాల్యం నుంచే మహిళలను గౌరవించేలా వచ్చే విద్యా సంవత్సరం నుంచి పాఠ్యాంశాల్లో మార్పులు
- "సాల్ట్" ప్రాజెక్టుపై పాఠశాల విద్య అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష

**అమరావతి, మహానాడు:** నాణ్యమైన విద్యాబోధన ద్వారా ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో నమ్మకం పెంచాల్సి ఉందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రపంచ బ్యాంకు సహకారంతో అమలవుతున్న సపోర్టింగ్ ఆంధ్రాస్ లెర్నింగ్ ట్రాన్స్ ఫర్మేషన్ (ఎస్ఏఎల్‌టీ) ప్రాజెక్టు అమలుతీరుపై పాఠశాల విద్య అధికారులు, సంబంధిత ఏజన్సీల ప్రతినిధులతో శుక్రవారం ఉండవల్లి నివాసంలో మంత్రి సమీక్షించారు.

మిగతా.. 2లో

# సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ల రద్దు

- సీఎం చంద్రబాబు సమీక్షలో నిర్ణయాలు
- త్వరలో రిజిస్ట్రేషన్ విలువల పెంపు




**అమరావతి,మహానాడు:** రాష్ట్రవ్యాప్తంగా రిజిస్ట్రేషన్ విలువలను త్వరలో పెంచనున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో రిజిస్ట్రేషన్ శాఖపై గురువారం నిర్వహించిన సమావేశంలో సూత్రప్రాయంగా నిర్ణయించారు.

కనిష్ఠంగా 10% నుంచి గరిష్ఠంగా 20% వరకు రిజిస్ట్రేషన్ విలువలు పెంచనున్నారు. సాధ్యమైనంతవరకు 10% నుంచి 15%

మిగతా.. 2లో

# వైసీపీ రాజకీయాలకి ఆళ్ల గుడ్ బై



**ఏలూరు,మహానాడు:** మాజీ ఉప ముఖ్యమంత్రి, పశ్చిమ గోదావరి జిల్లాలో వైసీపీ కీలక నేత ఆళ్ల నాని వైసీపీకి గుడ్‌బై చెప్పారు. పార్టీ పదవులకు సైతం రాజీనామా చేసిన ఆళ్ల.. తానిక రాజకీయాల నుంచి నిష్క్రమిస్తున్నట్లు ప్రకటించడం, వైసీపీలో సంచలనం సృష్టించింది. వివాద రహితుడిగా పేరున్న ఆళ్ల నాది నిష్క్రమణకు పార్టీ అధినేత జగన్ నియంతృత్వ వైఖరి, పార్టీ ఓడినప్పటికీ ఇంకా పద్ధతి మార్చుకోని మొండితనమే కారణమని వైసీపీ సీనియర్లు వ్యాఖ్యానిస్తున్నారు.

**ఆళ్ల విరక్తికి జగన్ వైఖరే కారణమా?**

మారని జగన్ నైజంతో – 54 ఏళ్ల

మిగతా.. 2లో



"మా సంగతేమిటి? మీ పార్టీ అధినేత జగన్ మహిళలకు ఇచ్చే సందేశం ఇదేనా? భార్యాబిడ్డలను వదిలి, మరొక ఆడదానితో సహజీవనం చేయమని మీ జగనన్న చెప్పారా? ఇదేనా మీ పార్టీ సిద్ధాంతం? ఇదేనా మహిళలకు మీరిచ్చే గౌరవం? మాకు న్యాయం కావాలి' అంటూ తండ్రి ఇంటిముందు ధర్నాకు దిగారు. ఇది మొన్నటి వరకూ ఒక్క శ్రీకాకుళం జిల్లాకే పరిమితమైన సిటీకేబుల్ సినిమా. ఇప్పుడు రాష్ట్రం మొత్తం చూస్తున్న శాటిలైట్ చానెల్ సినిమా!



# ఆమెతో పెళ్ళి.. ఈమెతో సహజీవనం

- ఇద్దరు పెళ్లాల ముద్దుల మొగుడు దువ్వాడ!
- చిక్కుల్లో వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ
- సొంత భార్యను పట్టించుకోని దువ్వాడ
- మరో మహిళతో సహజీవనం
- న్యాయం కోసం రోడ్డెక్కిన కూతుళ్లు
- దువ్వాడ ఇంటి ముందు మెరుపు ధర్నా
- ఇప్పటికే విజయసాయిరెడ్డి వివాదంతో అ'శాంతి'
- ఇప్పుడు కొత్తగా తెరపైకి దువ్వాడ అనైతిక అంశం
- వైసీపీకి ఇదో కొత్త మహిళా సంకటం

**(మార్తి సుబ్రహ్మణ్యం)**

ఇదో దువ్వాడ హీరో-నిర్మాత కమ్ దర్శకుడిగా తీసిన వైసీపీ ప్రొడక్షన్స్ 'ఇంట్లో రామయ్య వీధిలో కృష్ణయ్య' సినిమా. ఆయన గత ఐదేళ్ల జగనన్న పాలనలో చక్రం తప్పిన వైసీపీ నేత. నాటి టీడీపీ ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడుకు పోటీగా జగనన్న ఆ నేతను రంగంలోకి దింపారు. ఎమ్మెల్సీ పదవి ఇచ్చి అచ్చెన్నపైకొదిలారు. అంతే.. ఆ నేత చెలరేగిపోయారు. అంత హవా సాగించిన సదరు వైసీపీ ఎమ్మెల్సీ, ఇప్పుడు ఆడవారి పంచాయితీలో చిక్కుకున్నారు.



దువ్వాడ కూతురు

కట్టుకున్న భార్య వాణిని వదిలేసి, మరొక మహిళలతో కలిసి చేస్తున్న సహజీవనాన్ని చివరాఖరకు సొంత కూతుళ్లే బట్టబయలు చేశారు. అంతేనా?..

"మా సంగతేమిటి? మీ పార్టీ అధినేత జగన్ మహిళలకు ఇచ్చే సందేశం ఇదేనా? భార్యాబిడ్డలను వదిలి, మరొక ఆడదానితో సహజీవనం చేయమని మీ జగనన్న చెప్పారా? ఇదేనా మీ పార్టీ సిద్ధాంతం? ఇదేనా మహిళలకు మీరిచ్చే గౌరవం? మాకు న్యాయం కావాలి' అంటూ తండ్రి ఇంటిముందు ధర్నాకు దిగారు. ఇది మొన్నటి వరకూ ఒక్క శ్రీకాకుళం జిల్లాకే పరిమితమైన సిటీకేబుల్ సినిమా. ఇప్పుడు రాష్ట్రం మొత్తం చూస్తున్న శాటిలైట్ చానెల్ సినిమా!



మాధురి

శ్రీకాకుళం జిల్లా వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ తన పార్టీ పరువుతీశారు. ఇప్పటికే విజయసాయిరెడ్డి అ'శాంతి'ని భరిస్తున్న వైసీపీకి ఇది మరో అనైతిక వ్యవహారం. భార్య, పిల్లలు ఉండగనే మరొక మహిళతో కలసి ఉంటున్న వైనాన్ని సొంత కూతుళ్లే బయటపెట్టడంతో, ఎమ్మెల్సీ అడ్డంగా ఇరుక్కుపోయారు.

దువ్వాడ కూతుళ్లు.. హటాత్తుగా వేరొక మహిళతో కలసి ఉంటున్న

మిగతా.. 2లో

## సమగ్ర ప్రణాళికతో ఆదివాసీల్లో

# పేదరిక నిర్మూలన

- ఆర్టిఫియల్ ఇంటలిజెన్స్ గురించి మాట్లాడుకునే రోజుల్లో డోలీ మోతలు కనబడటం బాధాకరం.. ఆ పరిస్థితి మారుస్తాం
- గిరిజన విద్యార్థుల కోసం విశాఖ, విజయవాడ, తిరుపతిలో స్టడీ సర్కిళ్ల ఏర్పాటు
- గిరిజనుల అభివృద్ధి కోసం ఇకపై చైతన్యం 2.0 కార్యక్రమం
- 2,191 గ్రామాలకు రోడ్ కనెక్టివిటీ కల్పిస్తాం
- రూ.2,373 కోట్లతో ప్రతి గిరిజన కుటుంబానికి స్వచ్ఛమైన తాగునీరు
- కూటమి ప్రభుత్వంలో వివక్ష ఉండదు...కక్ష సాధింపులుండవు
- గత పాలకులు దోచిన ప్రజల సొమ్మును కక్కించి పేదలకే ఖర్చు చేస్తాం
- అరకు కాఫీతో పాటు ఆర్గానిక్ ఉత్పత్తులకు మరింత ప్రోత్సాహం
- పాడేరులో మెడికల్ కాలేజీని రూ.500 కోట్లతో పూర్తి చేస్తాం
- లంబసింగిలో స్వాతంత్ర్య సమరయోధుల కోసం మ్యూజియం ఏర్పాటు
- ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- గిరిజన మహిళలతో కలిసి థింసా నృత్యం చేసిన సీఎం... అడవి తల్లికి చీర సమర్పించిన చంద్రబాబు



**అమరావతి,మహానాడు:** 'గిరిజనులు పేదరికంలో పుట్టి పేదరికంలోనే చనిపోతున్నారు. పేదరికం లేని సమాజాన్ని మనం నిర్మించుకోవాలి. ఏ పని చేసినా పేదలను దృష్టిలో పెట్టుకోవాలి. ఆదివాసీల్లో పేదరికం ఎక్కువగా ఉంది...వారిని అన్ని విధాలా పైకి తీసుకొచ్చేందుకు నేను తప్పకుండా శ్రద్ధ తీసుకుంటా. రాబోయే ఐదేళ్లలో నిర్దిష్ట ప్రణాళికతో పేదరికాన్ని తగ్గిస్తాం. పేరుకు పథకాలు ఇవ్వడం కాదు...వాటి ఫలితాలు ఇచ్చేలా ఉండాలి. చేసే ప్రతి ఒక్క పనితో గిరిజనుల జీవన ప్రమాణాల్లో మార్పులు తీసుకొస్తాం. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ గురించి మాట్లాడుకుంటున్న ఈ రోజుల్లో డోలీ మోతలు కనబడటం చాలా బాధగా ఉంది. నేను రాజకీయ వివక్ష చూపించను...కక్ష సాధింపులకు పాల్పడను. కానీ రాష్ట్ర ప్రజల ఖజానాను, ఆస్తులను దోచిన వారిని శిక్షిస్తా. దోచిన సొమ్మును రికవరీ చేసి పేదలకు ఖర్చు పెడతా. ఈ రోజు నుండి చైతన్యం 2.0 ప్రారంభమైంది. ఈ 2.0 చైతన్యం ఎక్కడ పేదవాడుంటే అక్కడికొచ్చి మీకు కావాల్సిన

మిగతా.. 9లో



# తెలంగాణ.. ఫ్యూచర్ స్టేట్

- మన లక్ష్యం సూచించే కొత్త నినాదం
- ట్యాగ్ లైన్ ఖరారు
- కాలిఫోర్నియాలో ఏఐ యూనికార్న్ కంపెనీ ప్రముఖులతో సీఎం రేవంత్ సమావేశం

**హైదరాబాద్, మహానాడు:** ఇకపై తెలంగాణ రాష్ట్రాన్ని.. తెలంగాణ ఫ్యూచర్ స్టేట్ అని పిలుద్దామని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. హైదరాబాద్ పునర్నిర్మాణంలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్, నెట్ జీరో సిటీ లాంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులతో తెలంగాణ రాష్ట్రం "ది ఫ్యూచర్ స్టేట్"కు పర్యాయపదంగా నిలుస్తుందని సీఎం ప్రకటించారు. కాలిఫోర్నియాలో ఇండియన్ కాన్సులేట్ జనరల్ నిర్వహించిన ఆర్టిఫిషియల్

మిగతా.. 2లో

# పథకాలు ఉచితమా? అనుచితమా?

- పన్ను కట్టే వారి నుంచి పేదలకు పథకాలు ఖర్చు చేయడం సబబేనా?
- విదేశాల్లో ఉచితాలు ఎలా ఉన్నాయి?
- ప్రజలను సోమరిపోతులని చేస్తున్నారా?
- ఆ డబ్బు పేదలదేనా?
- ఎవరు నిజమైన లబ్ధి దారులు?




**(వి.ఎల్.ప్రసాద్)**

మీరు తరచుగా పేదలు ఉచిత పథకాలు అనుభవిస్తున్నారు. అందుకే దేశాలు ఇలా అయ్యాయి. రాష్ట్రాలు ఇలా తయారవుతున్నాయి అంటూ వాదిస్తూ ఉంటారు. మేము చెల్లించే పన్నుల



సొమ్మంతా వారు తినేస్తున్నారు అని మధ్య తరగతి ప్రజలు.. ఉద్యోగులైతే మేము నిఖార్సుగా పన్నులు కట్టి దేశ సంపదను పెంచుతుంటే, ఉచితాలు పేదలకు పంచి మా నోట్లో మట్టి కొడుతున్నారని భావిస్తుంటారు.

కానీ ఇదంతా పచ్చి అబద్ధం. మీరే కాదు 90%గా ఉన్న అల్పాదాయ, మధ్యతరగతి ప్రజలు ఎవ్వరూ అలా భావించ వద్దు. ఈ దేశం ఆ 90 % మందిదే. వారు

మిగతా.. 8లో




## పంద్రాగస్టు కోసం పంచాయతీలకు

# నిధులు పెంపు

- వేడుకల నిర్వహణకు పంచాయతీలకు నిధుల పెంపు
- ఆగస్టు 15 కార్యక్రమాలకు రూ.100, రూ.250 ఇచ్చే మొత్తాలను రూ.10 వేలు, రూ.25 వేలకు పెంపు
- గ్రామగ్రామాన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**అమరావతి,మహానాడు:** ప్రతీ గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని.. ఆనాడు నిర్వహించే కార్యక్రమాల నిర్వహణకు పంచాయతీలకు నిధుల కొరత లేకుండా తమ ప్రభుత్వం తగిన చర్యలు

మిగతా.. 2లో



**రాజకీయ లబ్ధి కోసమే వైసీపీ నీచ రాజకీయం**

3లో




**50 ఏళ్ల అక్షర శిఖరం ఈనాడు**

4లో



**కాకాణీ.. నీకు సిగ్గు శరం ఉన్నాయా?**

7లో



**అప్లికేషన్ తీసుకోవడం కాదు...స్పాట్‌లోనే పరిష్కరిస్తాం**

5లో

జనం గుండె చప్పుడు
# మహానాడు
2
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 10, ఆగస్టు 2024

## ఆమెతో పెళ్లి.. ఈమెతో సహజీవనం

(మొదటిపేజీ తరువాయి..)

తన తండ్రి ఇంటి వద్ద ప్రత్యక్షమయ్యారు. తమకు న్యాయం చేసేవరకూ అక్కడినుంచీ కదిలేది లేదని భీష్మించుకున్న వైనం గుప్పుమనడంతో, మీడియా అక్కడికి చేరింది. విషయేమిటని ఆరా తీస్తే.. తండ్రి తమ కుటుం బాన్ని వదిలేసి, వేరొక మహిళతో ఉంటూ తమకు అన్యాయం చేస్తున్నారని, కనీసం ఫోన్లు చేసినా తీయడం లేదని, ఇంట్లోకి



రానీయడం లేదని కూతుళ్లు ఆవేదన వ్యక్తం చేశారు.

'మహిళలకు జగనన్న ఏం సందేశం ఇస్తు న్నారు? పెళ్లైన మహిళల కుటుంబాన్ని వదిలేసి వేరొకరితో ఉండాలని జగన్ చెబుతున్నారా? మీ పార్టీ సిద్ధాంతం ఇదేనా? మహిళలకు మీరిచ్చే గౌరవం, వివాహ వ్యవస్థపై మీకున్న నమ్మకం ఇదేనా? మా తండ్రి లాంటి వారు మీ పార్టీలో ఇంకా ఎంతమంది ఉన్నారు? జగనన్నా. మాకు న్యాయం చేయండి. మా తండ్రిని మా వద్దకు చేర్చండి" అని కన్నీరుమున్నీరయ్యారు.

అటు దువ్వాడ భార్య, వైసీపీ జడ్పీటీసీ వాణి కూడా తన భర్త దువ్వాడ అనైతిక వ్యవహారాన్ని దుయ్యబట్టారు." ఒక క్యారక్టర్ లేని వైసీపీ మహిళా నేతతో తన భర్త కలసి ఉంటున్న వైనం నా బిడ్డల జీవితంపై ప్రభావం చూపకూడదన్నదే నా బాధ. ఆయన చేసిన పనితో మా బిడ్డల జీవితం అంధ కారమయింది. పలాసలో దువ్వాడ బ్రదర్స్ మా పిల్లలపై ఇబ్బందికరంగా వ్యవహరించారు. మేం దువ్వాడను బయటకు పంపించలేదు. గతంలో మా ఇద్దరికీ అభిప్రాయబేధాలున్నప్పటికీ ఎన్నికల్లో ఆయన గెలవాలనే నేను పోటీకి దూరంగా ఉన్నా" నని వాణి మీడియాకు చెప్పారు.

కాగా దివ్వల మాధురి అనే మహిళా నేతకు, గతంలో వైసీపీ మహిళా అధ్యక్ష పదవి ఇచ్చిన తర్వాతనే వారిద్దరి అక్రమ సంబంధం బయట పడిందని కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఆ విషయం తెలిసిన వాణి, కుటుంబంలో రచ్చ చేసిన తర్వాత మాధురి తన పదవికి రాజీనామా చేశారని చెబుతున్నారు.

ఇప్పటికే పార్టీ ఎంపి విజయసాయిరెడ్డి సృష్టించిన అ'శాంతి' తలనొప్పులే కొనసాగుతున్న నేపథ్యంలో.. ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ మరొక మహిళతో సహజీవనం సాగిస్తున్న వైనాన్ని, సొంత కూతుళ్లే బట్టబయలు చేయడం వైసీపీకి మహిళా సెంటి'మంట'గా మారింది. నా అక్కచెల్లె మ్మలని దీర్ఘాలు తీస్తూ మాట్లాడి, నెత్తిన చెయ్యి పెట్టే వైసీపీ అధినేత జగనన్న, తన పార్టీ ఎమ్మెల్సీ దువ్వాడ కుటుంబానికి ఏం న్యాయం చేస్తారో చూడాలి.

## చిందేసిన చంద్రబాబు!

(మార్తి సుబ్రహ్మణ్యం)

ఎప్పుడూ సీరియస్‌గా కనిపించే సీఎం చంద్రబాబునాయుడు.. ఆదివాసీ దినోత్సవం రోజున రొటీన్‌కు భిన్నంగా కనిపించారు. అధికారంలో ఉన్నప్పుడు అధికారుల సమీక్షల్లోగానీ, విపక్షంలో ఉన్నప్పుడు పార్టీ నేతల సమావేశాల్లోగానీ బాబు సీరియస్‌గా ఉండటం రివాజు. ఆయన నవ్వుతూ కనిపించే సందర్భాలు బహు అరుదు.

ఒక అంశంపై మాట్లాడితే ఇక దాని లోతుల్లోకి వెళ్లి, ఇతరులు చెప్పేది వినడం, నచ్చితే అందులోని పాయింట్లు నోట్ చేసుకోవడం ఆయనకున్న ఒక అలవాటు. మళ్లీ తాను తెలుసుకున్న దాని మరోక సమావేశంలో ప్రస్తావించి, 'ఆవిధంగా ముందుకువెళ్లాల'ని సూచిస్తుంటారు. అలాంటివి ఇంకెక్కడయినా ఇంటే స్టడీ చేయాలని చెబుతుంటారు.

పని.. పని.. పని. ఇదే చంద్రబాబులో చాలామంది చూసేది. ఇటీవలి కాలంలో పార్టీ ఆఫీసుకు వ చ్చి, బాధితుల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న సమయంలో.. దాదాపు మూడు గంటలు వారి మధ్యనే గడుపుతున్నారు. ఆ మూడు గంటల్లోనూ ఆయన కూర్చోకుండా.. అలుపులేకుండా నిలబడే వారి అర్జీలు స్వీకరించడం, చెప్పింది వినడం, ముఖ్యమైనవయితే అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు జారీ చేసే దృశ్యాలు చూస్తున్నాం. అదే మంత్రులు-



పార్టీనేతలు కూర్చునే అర్జీలు తీసుకుంటున్నారు. బాబు ఏది చేసినా ఒక ఉద్యోగం మాదిరిగా చేస్తుంటారంతే. ఏడుపదులు దాటిన చం

ద్రబాబు స్టామినా అదీ! అందుకే ఆయనను అధికారులు-పార్టీ నేతలు పనిరాక్షసుడంటారు.

అలాంటి చంద్రబాబు, గిరిజన దినోత్సవం రోజున రొటీన్‌కు భిన్నంగా కనిపించారు. వారితో కలసి సరదాగా ధింప్సా నృత్యం చేశారు. వారు పెట్టిన సంప్రదాయ కిరీటం ధరించారు. సహజంగా ఇవి బాబు శైలికి విరుద్ధం. ఎందుకంటే ఆయనెప్పుడూ సీరియస్సే కాబట్టి!

వారు తయారుచేసిన ఉత్పత్తుల స్టాళ్లను ఒక్కటి కూడా వదలకుండా పరిశీలించారు. ఆ సందర్భంగా గిరిజనుల కష్టం తాలూకు శ్రమ, అందుకు వారికి పట్టిన సమయాన్ని వారిని అడిగితెలుసుకున్నారు. మొత్తంగా గిరిజన దినోత్సవం మరో చంద్రబాబును ఆవిష్కరించింది.

## ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌లో పరిశ్రమల స్థాపనకు కృషి

**- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి భరత్**



**విజయవాడ, మహానాడు:** ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌లో పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ చెప్పారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డితో కలిసి ఆయన ఓర్వకల్లు ఇండస్ట్రియల్ జోన్‌ను పరిశీలించారు. అంతకు ముందు ఎయిర్ పోర్టు సమీపంలో టిడిపి ప్రభుత్వ హయాంలో సీఎం చంద్రబాబు ఇండస్ట్రియల్ జోన్‌కు శంకుస్థాపన చేసిన ప్రాంతాన్ని మంత్రి పరిశీలించారు. కొందరు దుండగులు శిలాఫలకం ధ్వంసం చేయడాన్ని ఆయన ఖండించారు. ఆ తర్వాత ఇండస్ట్రియల్ జోన్‌కు వెళ్లి అధికారులతో మాట్లాడారు. నీరు, విద్యుత్, ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై ఏపీఐఐసీ అధికారులతో చర్చించారు. అనంతరం జయరాజ్ ఇస్పత్ స్టీల్ ఫ్యాక్టరీని సందర్శించి ఫ్యాక్టరీ యాజమాన్యం, ఏపీఐఐసీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జయరాజ్ ఇస్పత్ స్టీల్ ఫ్యాక్టరీకి సంబంధించిన వివరాలను మంత్రి టి.జి భరత్, ఎమ్మెల్యే చరితారెడ్డికి ఫ్యాక్టరీ యాజమాన్యం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు సీఎం అవ్వడంతో ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయిన పరిశ్రమలు మళ్లీ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నాయని తెలిపారు. గడిచిన ఐదేళ్లలో విధ్వంసం తప్ప జరిగిందేమీ లేదన్నారు. తమ టిడిపి ప్రభుత్వం అభివృద్ధే మంత్రంగా ముందుకు వెళుతోందని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న జయరాజ్ ఇస్పత్ స్టీల్ ఫ్యాక్టరీ యాజమాన్యం.. మళ్లీ టిడిపి ప్రభుత్వం రావడంతో ఇప్పుడున్న ఫ్యాక్టరీని మరింత విస్తరించేందుకు ముందుకొస్తోందని తెలిపారు. గడిచిన ఐదేళ్లలో ప్రభుత్వ సహకారం లేకపోవడంతో జయరాజ్ ఇస్పత్ స్టీల్ ఫ్యాక్టరీ నిర్మాణం నెమ్మదిగా సాగిందన్నారు. ప్రభుత్వం తరుపున ఫ్యాక్టరీకి అందించాల్సిన విద్యుత్, వాటర్, రైల్వే సైడింగ్స్ ఏదీ గత ప్రభుత్వం చేయలేదన్నారు. పారిశ్రామికవేత్తలందరితో చర్చలు జరుపుతున్నామని.. వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు వారందరూ ఆసక్తిగా ఉన్నట్లు మంత్రి టి.జి భరత్ తెలిపారు.

గత ప్రభుత్వ హయాంలో ఏపీ నుండి వెళ్లిపోయిన ఓ పరిశ్రమ చెన్నైలో రూ.3 వేల కోట్లతో ప్లాంటును ఇప్పుడు నడుపుతుందని తెలిపారు. మళ్లీ మన రాష్ట్రానికి రావడానికి వాళ్లు ఆసక్తిగా ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం సైతం ఓర్వ కల్లు ఇండస్ట్రియల్ జోన్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు 1800 కోట్ల రూపాయలు ఇస్తున్నట్లు తెలిపారు. శ్రీసిటీ గ్రీన్ జోన్‌లో ఉందని, ఓర్వకల్లు రెడ్ జోన్‌లో ఉండటంతో ఎలాంటి పరిశ్రమలైనా ఇక్కడ ఏర్పాటుచేయొచ్చన్నారు. ఇలాంటి చోట మౌలిక సదుపాయాలు బాగా కల్పిస్తే ఓర్వకల్లులో పరిశ్రమలు భారీగా ఏర్పాటయ్యేందుకు అవకాశం ఉంటుందన్నారు. అందుకే బెస్ట్ కన్సల్టెన్సీతో మాట్లాడి ఇండస్ట్రియల్ జోన్లో సమస్యలేమైనా ఉంటే గుర్తించి సరిచేసుకుంటామన్నారు. జయరాజ్ ఇస్పత్ స్టీల్ ఫ్యాక్టరీ యాజమాన్యం సమస్యలను పరిష్కరిస్తామన్నారు. తమ ప్రభుత్వం మరో రెండు దశాబ్దాల పాటు కొనసాగుతుందని.. పారిశ్రామికవేత్తలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో ఏపీని అభివృద్ధిలో ముందుకు తీసుకెళతా మన్నారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ జోన్లో పెట్టుబడులు ఊహిం చిన దానికంటే ఎక్కువగానే వస్తాయన్నారు. ఇక్కడ నీరు, విద్యుత్, రోడ్డు, రైల్వే లైన్ ఇతర సమస్యలన్నీ పరిష్కరిస్తా మన్నారు. త్వరలోనే కర్నూలు నుండి విజయవాడకు విమాన సర్వీసులు ప్రారంభమవుతాయన్నారు.

అనంతరం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ పారిశ్రామిక వాడను అభివృద్ధి చేసేందుకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని, ఇక్కడ అనేక పరిశ్రమలు నెలకొల్పడం ద్వారా ఈ గ్రామాల లోని యువతకు ఉద్యోగావకాశాలు కూడా కల్పించడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో జయరాజ్ ఇస్పత్ స్టీల్ ఫ్యాక్టరీ ఎండి కొయాంక, కర్నూల్ ఆర్డీవో శేషిరెడ్డి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సోమశేఖర్ రెడ్డి, ఇండస్ట్రీస్ జిఎం మారుతి ప్రసాద్, ఓర్వకల్లు తహసిల్దార్ వెంకటరమణ, ఇండస్ట్రియల్ ఏఈ సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని స్కూళ్ళలో ఇంటర్ నెట్

(మొదటిపేజీ తరువాయి..)

ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... గత ప్రభుత్వ హయాంలో సాల్ట్ ప్రాజెక్టు అమలులో వెనుకబడటంపై కారణాలను తెలుసుకున్నారు.

నాడు-నేడు, సాల్ట్ వంటి పథకాలపై గత ప్రభుత్వం వేలకోట్లు ఖర్చుచేసినట్లు కాగితాల్లో చూపుతోందని, అదే నిజమైతే గత ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో 2లక్షలమంది విద్యార్థులు ఎందుకు తగ్గారని ప్రశ్నించారు. దీనిపై లోతైన విశ్లేషణ చేసి, నాణ్యమైన విద్య అందించి మెరుగైన ఫలితాల సాధనకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. రాబోయే అయిదేళ్లలో ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ స్కూళ్లను తీర్చిదిద్దడానికి అవసంమైన ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంటర్ నెట్ తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ప్రాథమిక పాఠశాలల స్థాయిలో ఎసెస్‌మెంట్ మరింత శాస్త్రీయంగా ఉండేవిధంగా డిజైన్‌లో మార్పులు చేయాలని ప్రథమ్ సంస్థ ప్రతినిధులకు సూచించారు.

డిజిటలైజ్డ్ ఎసెస్‌మెంట్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించి ఆన్ లైన్ కు అనుసంధానించడంపై దృష్టిసారించాలని ఎడ్యుకేషనల్ ఇనిషియేటివ్స్ సంస్థను ఆదేశించారు. టీచింగ్ టూల్స్ అబ్జర్వేషన్, ఆబ్జెక్టివ్ ఓరియంటెడ్ బోధనాపద్ధతులను మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకోవాలని లీడర్ షిప్ ఫర్ ఈక్విటీ (ఎల్ఎఫ్ఇ) ప్రతినిధులకు సూచించారు. ఆయా ఏజన్సీలు నిర్వహిస్తున్న ఎసెస్‌మెంట్, శిక్షణా కార్యక్రమాలు అర్థవంతంగా, ఫలితాల మెరుగుదలకు దోహదపడేలా ఉండాలని అన్నారు. ఇంటర్మీడియట్‌లో మార్కులకు బదులుగా గ్రేడింగ్ విధానాన్ని అమలు చేయడానికి గల అవకాశాలను పరిశీలించాలని సూచించారు.

ముఖ్యమంత్రి నుంచి ఎమ్మెల్యే వరకు ప్రజాప్రతినిధులంతా మోడల్ పిటిఎం సమావేశాలకు హాజరై తల్లిదండ్రుల మనోగతాన్ని తెలుసుకుంటామని, ప్రభుత్వ పాఠశాలల మెరుగైన పనితీరు కోసం తల్లులను భాగస్వాములను చేయాలని అన్నారు. బాల్యం నుంచే మహిళలను గౌరవించేలా వచ్చే విద్యా సంవత్సరం నుంచి పాఠ్యాంశాల్లో మార్పులు చేయాలని మంత్రి లోకేష్ అధికారులను ఆదేశించారు.

ఈ సమీక్షలో పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి కోన శశిధర్, డైరక్టర్ విజయరామరాజు, ఇంటర్మీడియట్ విద్య డైరక్టర్ కృతికా శుక్లా, సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరక్టర్ బి.శ్రీనివాసరావు, పిడబ్ల్యుసి ప్రతినిధులు సుచీంద్ర కుమార్, సోనాల్ శివగుండే, సునీత, కె.సురేష్ బాబు (ప్రథమ్), దత్తాత్రేయ, మజీద్ (ఎడ్యుకేషనల్ ఇనిషియేటివ్స్), వైభవ్ పాండే, నాగ సాయికృష్ణ(క్రైవల్య ఫౌండేషన్), సిద్దేష్ శర్మ (లీడర్ షిప్ ఫర్ ఈక్విటీ) తదితరులు పాల్గొన్నారు.

## పంద్రాగస్టు కోసం పంచాయతీలకు నిధులు పెంపు

(మొదటిపేజీ తరువాయి..)

తీసుకుందని ఉప ముఖ్యమంత్రివర్యులు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

పంచాయతీల్లో ఆగస్టు 15న వేడుకల నిర్వహణకు ఇచ్చే మొత్తాన్ని గణనీయంగా పెంచుతున్నామన్నారు. ఇప్పటివరకూ మైనర్ పంచాయతీలకు రూ.100, మేజర్ పంచాయతీలకు రూ.250 ఇచ్చేవారు. ఇప్పుడు ఆ మొత్తాలను రూ.10 వేలు, రూ.25 వేలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని పవన్ కళ్యాణ్ ప్రకటించారు.

2011 జనాభా ఆధారంగా 5 వేలులోపు జనాభా ఉన్న పంచాయతీలకు రూ.10 వేలు, 5వేలు పైబడి జనాభా ఉన్న పంచాయతీలకు రూ.25 వేలు అందిస్తారు. ఈ మొత్తంతో స్వాతంత్ర్య దినోత్సవం రోజున కార్యక్రమాలు నిర్వహించాలి. జనవరి 26న గణతంత్ర దినోత్సవ కార్యక్రమాలకు ఇదే విధంగా రూ.10 వేలు, రూ.25 వేలు చొప్పున నిధులు అందిస్తారు.

పవన్ కళ్యాణ్ ని ఇటీవల పలువురు సర్పంచులు కలిసిన సందర్భంలో- స్వాతంత్ర్య దినోత్సవం, రిపబ్లిక్ డే నిర్వహణ కూడా కష్టంగా ఉందని వాపోయారు.

జెండా పండుగను ఘనంగా చేసేందుకు కూడా తగినన్ని నిధులు ఉండటం లేదని తెలిపారు. ఇందుకు సంబంధించి పంచాయతీలకు ఎంత మొత్తాలు ఇస్తున్నదీ తెలియచేయాలని పవన్ కళ్యాణ్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గత 34 ఏళ్లుగా రూ.వంద, రూ.250 చొప్పునే అందిస్తున్నట్లు తెలిపారు. ఆ స్వల్ప మొత్తాలతో కార్యక్రమాల నిర్వహణ సాధ్యం కాదనీ, ఈ వేడుకలను పంచాయతీ సర్పంచులు, సిబ్బంది ఘనంగా చేపట్టాలంటే తగిన మొత్తం ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆ మేరకు రూ.10 వేలు, రూ.25 వేలు నిర్ణయించారు.

పంచాయతీల అధ్వర్యంలో ఆగస్టు 15, జనవరి 26 నాటి కార్యక్రమాలు ఏ విధంగా చేయాలో కూడా మార్గదర్శకాలు నిర్దేశించారు. జాతీయ వేడుకలైన స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవాల విశిష్టత ఉట్టిపడేలా కార్యక్రమాల నిర్వహణ ఉండాలి. పంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు ఆగస్టు 15 విశిష్టత, రాజ్యాంగ విలువ, స్థానిక సంస్థల పాలన లాంటి అంశాలపై వ్యాస రచన, క్విజ్, డిబేట్ లాంటి పోటీలు నిర్వహించాలి.

ఆటల పోటీలు నిర్వహించాలి. ఈ పోటీల నిర్వహణలో సంబంధిత పాఠశాలల ఉపాధ్యాయులను భాగస్వాములను చేయాలి. బహుమతులు అందించాలి. పంచాయతీ పరిధిలోని స్వతంత్ర సమరయోధులు, రక్షణ రంగం నుంచి వచ్చివారినీ, పారిశుధ్య కార్మికులను సత్కరించాలి.

పాఠశాలలు, అంగన్వాడీల్లోని పిల్లలకు మిఠాయిలు/చాక్లెట్లు అందించాలి. పారిశుధ్యంపై మహాత్మా గాంధీజీ చెప్పిన మాటలతో ప్రమాణం చేయించాలి

## తెలంగాణ.. ఫ్యూచర్ స్టేట్

(మొదటిపేజీ తరువాయి..)

ఇంటెలిజెన్స్ బిజినెస్ రౌండ్‌టేబుల్‌లో టెక్ యునికార్న్ సీఈఓలను ఉద్దేశించి ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఐటీ యూనికార్న్ ప్రతినిధులందరూ తెలంగాణకు రావాలని ఆహ్వానించారు. 'మీ భవిష్యత్తును ఆవిష్కరించుకోండి. అందరం కలిసికట్టుగా సరికొత్త భవిష్యత్తును తీర్చిదిద్దుకుందాం" అని పిలుపునిచ్చారు.

'ఇప్పటి వరకు మేము న్యూయార్క్, న్యూజెర్సీ, వాషింగ్టన్ డీసీ, టెక్సాస్‌లో పర్యటించాం. ఇప్పుడు కాలిఫోర్నియాలో ఉన్నాం. అమెరికాలో ప్రతి రాష్ట్రానికి ఒక ప్రత్యేక లక్ష్యం.. ఆ లక్ష్యాన్ని సూచించే నినాదం ఉంది. అవుటాఫ్ మెనీ.. వన్ అనేది న్యూయార్క్ స్టేట్ నినాదం. టెక్సాస్‌ను లోన్‌స్టార్ స్టేట్ అని పిలుస్తారు. కాలి ఫోర్నియాకు యురేకా అనే నినాదం ఉంది. మన దేశంలో రాష్టాలకు ఇటువంటి ప్రత్యేక నినాదాలేమీ లేవు. ఇప్పటినుంచి మన తెలంగాణ రాష్ట్రానికి అటువంటి ఒక లక్ష్య నినాదాన్ని ట్యాగ్ లైన్‌గా పెట్టుకుందాం. ఇకపై మన రాష్ట్రాన్ని తెలంగాణ ఫ్యూచర్ స్టేట్?.. అని పిలుద్దాం..' అని సీఎం ప్రకటించారు.

ప్రపంచ టెక్ పరిశ్రమలకు తెలంగాణలో అనుకూలమైన వాతావరణం ఉందని మంత్రి డి.శ్రీధర్ బాబు అన్నారు. పెట్టుబడులకు అనుకూలమైన విధానాలను తమ ప్రభుత్వం అనుసరిస్తుందని స్పష్టం చేశారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యునికార్న్ కంపెనీల వ్యవస్థాపకులు స్వయంగా హైదరాబాద్‌ను సందర్శించాలని మంత్రి ఆహ్వానించారు. అక్కడ పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, సదుపాయాలను పరిశీలించాలని కోరారు.

## సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ల రద్దు

(మొదటిపేజీ తరువాయి..)

మధ్యనే పెంపుదల ఉండొచ్చు. శాస్త్రీయంగా అధ్యయనం చేశాకే ప్రాంతాలవారీగా రిజిస్ట్రేషన్ విలువల పెంపుపై నిర్ణయాలు జరుగుతాయి. ఈ ప్రక్రియకు కనీసం 45 రోజుల వరకు పడుతుంది. పెంపు ప్రతిపాదనలను ముఖ్యమంత్రి చంద్రబాబుకు అధికారులు నివేదించిన తర్వాత అధికారిక నిర్ణయం వెలువడుతుంది.

ప్రస్తుతం కొన్నిచోట్ల రిజిస్ట్రేషన్ విలువలు ఎక్కువగాను, బహిరంగ మార్కెట్ విలువలు తక్కువగాను ఉన్నాయి. వీటినీ సరిదిద్దుతారు. వాస్తవానికి పట్టణ ప్రాంతాల్లో ఏటా ఆగస్టు 1న, గ్రామీణ ప్రాంతాల్లో రెండేళ్లకోసారి రిజిస్ట్రేషన్ విలువలు పెంచుతారు. వైకాపా పాలనలో 2019లో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో 10-20%, 2020లో ఎంపికచేసిన పట్టణాల్లో 10-20%, 2022లో జిల్లా కేంద్రాల్లో 20%, 2023లో జాతీయ రహదారులు, ఎంపికచేసిన ప్రదేశాల్లో 20% వరకు విలువలు పెంచారు.

సీఎం చంద్రబాబు నిర్వహించిన సమీక్షలో రాష్ట్ర రెవెన్యూ, స్టాంపుల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోదియా, రిజిస్ట్రేషన్ శాఖ ఐజీ శేషగిరిబాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు. సీఎం ఆమోదం తెలిపిన మేరకు రిజిస్ట్రేషన్ విలువల పెంపునకు వీలుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లాలకు ఆదేశాలు వెళ్తాయి.

### కార్పొరేట్ విధాన ప్రతిపాదనలకు స్వస్తి

ఎంపికచేసిన సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దే విధానానికి ముఖ్యమంత్రి చంద్రబాబు స్వస్తి పలికారు. ప్రస్తుతం ఉన్న సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో క్రయ, విక్రయదారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు రూ.10 కోట్లు అవసరమని ఐజీ శేషగిరిరావు ప్రతిపాదించగా విడుదలకు సీఎం అంగీకారం తెలిపారు.

### హడావుడి తప్ప.. స్పందన లేదు

గ్రామ సచివాలయాల్లో వైకాపా ప్రభుత్వం ప్రవేశపెట్టిన రిజిస్ట్రేషన్ల విధానం రద్దుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదం తెలిపారు. ఈ విధానానికి క్రయ, విక్రయదారుల నుంచి స్పందన బాగా తక్కువగా ఉంది. గడిచిన రెండేళ్లలో సుమారు 3,700 గ్రామ సచివాలయాల్లో ఈ విధానం ప్రారంభించగా ఇప్పటివరకూ 5,000 రిజిస్ట్రేషన్లే జరిగాయి. వీటివల్ల అదనంగా ఖర్చు, మానవవనరుల వృథాతోపాటు సాంకేతిక సమస్యలు ఉన్నాయని అధికారులు సీఎం చంద్రబాబుకు నివేదించారు.

## వైసీపీ రాజకీయాలకి ఆళ్ల గుడ్ బై

(మొదటిపేజీ తరువాయి..)

వయసుకే రాజకీయ వృత్తిని వదులుకొన్న ఆళ్ల నాని 20 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎమ్మెల్యే నుండి డిప్యూటీ సిఎం వరకు ఎదిగాడు ఆళ్ల నాని. ఏ పార్టీకైనా గెలుపు ఓటములు సహజం. కానీ దేశంలోనే ఘోరాతి ఘోరంగా వైకాపాను జనం సమాధి చేశారు. పార్టీకి కనీసం ప్రతిపక్ష స్థానం కూడా లేదు.

పార్టీ ఏ స్థాయిలో వుందో దానికి తగ్గట్లుగా కాకుండా.. మళ్లీ తన పాలనలో జరిగిన దౌర్జన్యాలు, హత్యల లెక్కనే ప్రస్తుతం వుందని, నెలకే ఆగలేక రాష్ట్రపతి పాలన పెట్టమంటూ.. ఆ పథకం అమలు చేయలేదు. ఈ పథకంలో మోసం దగా అంటూ.. వైకాపాను బతకకుండా జగనే ఇంకా ఇంకా నాశనం చేస్తున్నారు.

దుర్మార్గ పార్టీ వైకాపా అని ప్రజలు ఇంకా ఇకా ఛీకొట్టేలా జగన్, సాక్షి కలిసి చేస్తుంటే.. మింగుడుపడని పార్టీ నాయకులు, పార్టీ కార్యకర్తలు పార్టీ మారతున్నారు. రాజకీయాల నుండే తప్పుకొంటున్నా అంటూ 54 ఏళ్లకే ఆ వృత్తి నుండి తప్పుకొంటున్నా అని ఆళ్ల నాని రాజీనామా చేయడం పెద్ద ఆశ్చర్యానికి గురి చేయడం లేదు.

ఆ పార్టీ పేరు తనను నీడలా వెంటాడి, వ్యక్తిత్వ హననం చేస్తుంది అని భావించి, రాజకీయల నుండి తప్పుకొంటే.. జనంలో కాస్త పరువు, మర్యాదలు మిగులుతాయి అని ఆలోచిస్తే తప్పు.. 20 ఏళ్ల రాజకీయ జీవితం నుండి, 54 ఏళ్ల వయసులో ఇలాంటి తప్పుకొనే నిర్ణయం తీసుకోరు.

3
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 10, ఆగస్టు 2024

# రాజకీయ లబ్ది కోసమే వైసీపీ నీచ రాజకీయం

- విజయవాడలో అంబేద్కర్ విగ్రహానికి ఉన్న జగన్ పేరును ఆగంతకులు తొలగిస్తే వైసీపీ నేతలు నానా యాగీ చేస్తున్నారు
- ఈ ఘటనకు ప్రభుత్వానికి ఎలాంటి సంబందం లేదు
- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి

**విజయవాడ, మహానాడు:**



విజయవాడలో అంబేద్కర్ విగ్రహానికి ఉన్న జగన్ పేరును ఎవరో ఆగంతకులు తొలగిస్తే... నానా యాగీ చేస్తున్న వైసీపీ నేతలు నాడు విదేశీ విద్యకు అంబేద్కర్ పేరు మార్చి జగన్ తన పేరు పెట్టుకుంటే ఎందుకు నోరు మెదపలేదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మండిపడ్డారు. శుక్ర వారం ఆయన ఒంగోలు పట్టణంలో విలేకరులతో మాట్లాడుతూ....విజయవాడలో అంబేద్కర్ విగ్రహానికి ఉన్న జగన్ పేరును అర్ధరాత్రి ఎవరో ఆగంతకులు తొలగిస్తే వైసీపీ నేతలు సిగ్గులేకుండా నానా యాగీ చేస్తున్నారు. కానీ నాడు విదేశీ విద్యకు అంబేద్కర్ పేరు తొలగించి జగన్ తన పేరు పెట్టుకుంటే వైసీపీ దళిత నేతలు ఎందుకు నోరు మెదపలేదు?

అంబేద్కర్ విగ్రహంపై చిన్న గీత కూడా పడలేదు. కానీ అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేస్తున్నారంటూ తప్పుడు ప్రచారం చేయటం సిగ్గుచేటు. దీన్ని ప్రభుత్వానికి ఆపాదించటం సరికాదు. దీనికి ప్రభుత్వానికి ఎటువంటి సంబందం లేదు. ప్రభుత్వంపై బురద చల్లే పనులు మానుకోవాలి. ప్రభుత్వం ఎవరి పేరు తొలగించలేదు. మేం అలాంటి పనులు చేయాల్సిన అవసరం మాకు లేదు. వైసీపీలో దళిత మంత్రులు 5 ఏళ్ల అధికారంలో ఉండి ఎప్పుడూ జగన్ మెప్పు కోసం పాకులాడటం తప్ప దళితులకు చేసిందేంటి? నాడు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేసిన మేరుగ నాగార్జున, విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన ఆదిమూలపు సురేష్ ఏం ఒరగబెట్టారు? ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలు అధ్వానంగా ఉన్నాయి. విద్యార్ధులకు కనీస సౌకర్యాలు కల్పించలేకపోయారు. జాతి ప్రయోజనాలు పక్కన పెట్టి రాజకీయ ప్రయోజనాల కోసం పాకులాడే వారిని జాతి క్షమించదు. జగన్ ఎస్సీ కార్పోరేషన్ నిర్వీర్యం చేశారు. ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు పెట్టారు. దళితుల్ని, గిరిజనుల్ని జగన్ దారుణంగా మోసం చేశారని మంత్రి విమర్శించారు.

నాడు ఈవీఎంలు సూపర్ అన్న జగన్ నేడు ఈవీఎంలు ట్యాంపరింగ్ అంటున్నారు. నాడు సంఖ్యాబలం లేకుండా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన జగన్ నేడు ఎమ్మెల్సీ ఎన్నికల గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించటమే. మాట తప్పడం మడప తిప్పడం జగన్ కి అలవాటే. ఒంగోలులో కొన్నిస్థానాల్లో రీకౌంటింగ్ జరపాలని వైసీపీ నేతలు అంటున్నారు. ఏం చేసినా ప్రజలిచ్చిన తీర్పును ఎవరూ మార్చలేరు. వాలంటీర్లు నా సైన్యం అన్న జగన్ 2023 ఆగస్టు నుంచి వారిని రెన్యూవల్ చేయకుండా ద్రోహం చేశాడు. వాలంటీర్లను మేం రెన్యూవల్ చేస్తామని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.






### భద్రాచలం రామాలయం
# అభివృద్ధికి మరిన్ని నిధులివ్వండి

- సింగరేణి సంస్థను ప్రైవేటుపరం కాకుండా కాపాడండి
- బయ్యారంలో ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పండి
- మంత్రి కిషన్ రెడ్డితో ఢిల్లీలో సీఐఐ ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమంలో ఎంపీ వద్దిరాజు మనోగతం
- సీఐఐ సదస్సులో ఎంపీ వద్దిరాజు

**ఢిల్లీ,మహానాడు:**

తెలంగాణలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం భద్రాచలం సమగ్రాభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించాల్సిందిగా రాజ్యసభలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర డిమాండ్ చేశారు.

అయోధ్య తర్వాత భగవాన్ శ్రీరాముల వారు నడయాడిన దివ్య క్షేత్రం భద్రాచలం సమగ్రాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కేటాయించిన 50కోట్ల రూపాయలు సరిపోవని,ఈ మొత్తాన్ని ఇంకా పెంచాలని ఎంపీ రవిచంద్ర విజ్ఞప్తి చేశారు.

కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) ఢిల్లీలో తెలంగాణకు చెందిన పార్లమెంట్ సభ్యులను ఆహ్వానించి కేంద్ర ఉక్కు గనుల శాఖ మంత్రి జేసీ.కిషన్ రెడ్డితో ముఖాముఖి సమావేశాన్ని ఏర్పాటు చేసింది.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ,మన రాష్ట్రానికి చెందిన కిషన్ రెడ్డి ఉక్కు గనుల శాఖ మంత్రిగా ఉండడం సంతోషదాయకమన్నారు.

తెలంగాణకు కొంగు బంగారంగా ఉన్న సింగరేణిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా ఉందని, దీనిని ప్రైవేటుపరం కాకుండా కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. తీవ్ర నష్టాలలో కూరుకుపోయిన ఈ సంస్థను తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తన దార్శనికతతో లాభాల బాట పట్టించారని ఎంపీ వద్దిరాజు వివరించారు. మన రాష్ట్రంలోని బయ్యారంలో ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పాలని, అవసరమైన ఇనుప ఖనిజాన్ని పక్కనే ఉన్న ఛత్తీస్గఢ్ నుంచి తీసుకోవచ్చని ఎంపీ రవిచంద్ర వివరించారు.

# వక్ఫ్ ప్రాపర్టీ అల్లాకు సంబంధించినది

- వక్ఫ్ బిల్లును వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తుంది
- కర్నూలు మాజీ ఎమ్మెల్యే హాఫీజ్ఖాన్

**కర్నూలు,మహానాడు:**



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ బిల్లును వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తుంది.ఇది పార్లమెంటు లో వెనుక తీసుకోవాలి, వక్ఫ్ ప్రాపర్టీ అంటే అది అల్లాకు సంబంధించినది. ఓ ముస్లిం తన ధర్మం కోసం, సమాజ సంక్షేమ కోసం మేలు చేయడానికి ఇచ్చిన ప్రాపర్టీ. ఒక్కసారి ఇచ్చిన తరువాత ఎవరు కొనుగోలు, అమ్మాకాలు చేయరాదు.దీని నుంచి వచ్చే ఆదాయంతో సమాజం మేలు కోసం ఉపయోగించాలి.

వక్ఫ్ ముస్లిం ధర్మంలో ఉన్న ఒక్క అంశం, భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కు ప్రకారంగా ధర్మానికి సంబంధించిన విషయాలను పూర్తిగా స్వేచ్ఛతో ఆలోచించుకోవాలి. రాజ్యాంగానికి విరుద్ధంగా ఈ బిల్లులో అంశాలు ఉన్నాయి. జిల్లా కలెక్టర్కు పూర్తి అధికారం ఇవ్వడం, వక్ఫ్ బోర్డు ను పూర్తిగా నిర్వీర్యం చేయడం ఈ బిల్లులో పొందుపరిచారు. వక్ఫ్ ట్రిబ్యునల్ కూడా ఈ బిల్లులో తీసే విధంగా ఉంది.

వక్ఫ్ బోర్డులో నియామకాలను కూడా నామినేటెడ్ పద్ధతి చేసి ఎన్నుకోబడే యంత్రాన్ని కూడా తీసి వేయడం, ఎంపీ, ఎమ్మెల్యేలు, మాజీ జడ్జిలను, ముస్లిం సోదరులను తీసి వేయడాన్ని ఈ బిల్లులో పొందుపర్చారు.

ఇద్దరు వ్యక్తులను ఇతర మతస్తులను నామినేటెడ్ చేసేందుకు ఈ బిల్లులో పొందుపరుచారు. తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము. రాజ్యాంగానికి విరుద్ధంగా నిర్ణయాలు తీసుకున్నారు. పార్లమెంటులో ఫ్లోర్లీడర్ మిథున్ రెడ్డి వ్యతిరేకించారు. తాము మద్దతు ఇవ్వమని ప్రకటించారు. ముస్లిం సోదరులకు సంబంధించిన సున్నితమైన విషయాన్ని పునరాలోచన చేయాలి..

తెలుగుదేశం పార్టీ ఎన్నికల ముందు ముస్లిం సమాజానికి ఇచ్చిన వాగ్దానాలకు కట్టుబడి ఉండాలి. ఈ బిల్లును వ్యతిరేకించాల్సింది పోయి.. మద్దతు ఇవ్వడం చాలా దారుణం, ఇది ముస్లింలు సోదరులు గమనిస్తున్నారు. ఏ మాట ఇచ్చారో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ మాటకు కట్టుబడి ఉండాలని డిమాండ్ చేస్తున్నాము.

ఈ బిల్లును వ్యతిరేకించిన మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ముస్లిం సోదరుల తరుపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

# కేటీఆర్ షాడో సీఎంగా పనిచేయలేదా?

- ఎంఓయులు చేసుకున్నవన్నీ బోగస్ బోగస్ కంపెనీలే
- ధాత్రి బయో సిలికాన్ కూడా బోగస్ కంపెనీ
- మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్,మహానాడు:**



గుమ్మడికాయ దొంగ అంటే భుజాలు తడుము కున్నట్లుగా కేటీఆర్ వ్యవహరిస్తున్నారు.కేటీఆర్ గతంలో అమెరికా పర్యటన ఎందుకు చేశారు? బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అడ్డగోలుగా దోచుకుంది. పెట్టుబడులు రావాలి రాష్ట్రం బాగుపడాలి అని సీఎం రేవంత్ విదేశీ పర్యటన సాగుతుంది.

కానీ బిఆర్ఎస్ నేతలు రేవంత్ తమ్ముడిపై ఆరోపణలు చేస్తున్నారు. గతంలో కేటీఆర్ షాడో సీఎంగా పనిచేయలేదా? పనికిరాని మాటలు మాట్లాడుతున్నారు. బట్టకాల్చి మీదేసే పని చేస్తున్నారు. గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఎంఓయు లు చేసుకున్న కంపెనీలు అన్ని బోగస్ కంపెనీలే.

వాళ్ళ పత్రిక నమస్తే తెలంగాణలోనే వార్తలు వచ్చాయి.. ఏ ఏ కంపెనీలతో ఎంఓయులు చేసుకున్నారో.ప్రజలను మోసం చేశారు. ధాత్రి బయో సిలికాన్ కూడా బోగస్ కంపెనీ. వాణిజ్య ఒప్పందాల మేరకు అవకతవకలు చేశారనే దానికి నిదర్శనం ఈ ఒప్పందాలు.

కాళేశ్వరం, మిషన్ కాకతీయ, దళిత బంధు, మిషన్ భగీరథ అన్ని స్కామ్లే. లక్షల కోట్లు దోచుకున్నారు. సీఎం రేవంత్ రాష్ట్రాన్ని బాగుచేయాలని పనిచేస్తున్నారు. కేటీఆర్ ఇలా మాట్లాడితే ఎలా? ప్రజల సొమ్మును దోచుకొని ప్రతిపక్షంలో కూర్చున్నారు.

రుజువులతో మాట్లాడితే మంచిది.. అడ్డగోలుగా మాట్లాడ్డం మంచిది కాదు..

రేవంత్ సర్కార్పై చేడు ప్రచారం చేయడానికి సోషల్ మీడియాను ఏర్పాటు చేశారు. సోషల్ మీడియాపై గాంధీ భవన్ టీమ్ ఎదుర్కుంటది.

# జల్సాల కోసం మంత్రుల పర్యటనలు

- కాళేశ్వరం పంపులు ప్రారంభించాలి
- సుంకిశాల నిర్మాణంలో ఉన్న ప్రాజెక్ట్
- నిర్మాణ సంస్థ బాధ్యత తీసుకుంటుంది
- సూర్యాపేట కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి

**సూర్యాపేట,మహానాడు:**



తెలంగాణ రాష్ట్రంలో పరిపాలన ప్రారంభం కాలేదు. ముఖ్యమంత్రితో సహా ఏ ఒక్క మంత్రికి రాష్ట్రం పట్ల చిత్తశుద్ధి , బాధ్యత లేదు. జల్సాల కోసం మంత్రులు పర్యటనలు చేస్తున్నారు. హామీలు నెరవర్చలేక సబ్ కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారు.

తెలంగాణకి జీవధార ఎప్పటికైనా కాళేశ్వరమే, అందుకే కేసీఆర్ కాళేశ్వరం కట్టాడు. రాష్ట్రంలో ఒక్క ఎకరం పంట ఎండిన కూడా ప్రభుత్వానిదే బాధ్యత. ప్రభుత్వానికి రైతుల పట్ల ఎంమాత్రం చిత్తశుద్ధి ఉన్న కాళేశ్వరం పంపులు ప్రారంభించాలి.

సుంకిశాల నిర్మాణంలో ఉన్న ప్రాజెక్ట్. ఉప ముఖ్యమంత్రి అవగాహన లేకుండా అడ్డగోలుగా మాట్లాడుతున్నాడు. సుంకిశాల విషయంలో నిర్మాణ సంస్థ బాధ్యత తీసుకుంటుంది. తెలంగాణ విద్యార్థులకు అన్యాయం చేసే జి.ఓ నెంబర్ 33 ని రద్దు చేయాలి.

కాంగ్రెస్ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయంతో జీవో 33ని తీసుకొచ్చింది. రేవంత్ గురువు చంద్రబాబును సంతృప్తి పరచడం కోసమే ఈ జీవో తెచ్చారా అనే అనుమానం కలుగుతుంది.

నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం గురించి ఆలోచన చేసింది,కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం వారి సంక్షోభం కోరుకుంటుంది.జీవో 33 వల్ల విద్యార్థుల భవిష్యత్ ప్రమాదంలో పడే పరిస్థితి వచ్చింది.

ఇప్పటికైనా ప్రభుత్వం జీవో 33ని ఉపసంహరించుకోవాలి... లేదంటే విద్యార్థుల పేరెంట్స్కు మద్దతుగా న్యాయపోరాటం చేస్తాం. ముఖ్యమంత్రి, మంత్రులు ప్రాజెక్టుల మీద అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు.

పోటీలు పడి నోరు పారేసుకుంటూ ప్రజల్లో అబాసుపాలవుతున్నారు. సుంకిశాల ప్రాజెక్టు ప్రమాదాన్ని వారం రోజులు దాచి పెట్టాల్సిన అవసరం ఏమొచ్చింది..?

# హంతకులనే కాదు..
## హత్య చేయించిన వారినీ వదలొద్దు

- లోకేష్, చంద్రబాబునూ ముద్దాయిలుగా చేర్చాలి
- సీతారామాపురంలో పసుపులేటి సుబ్బారాయుడు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్రెడ్డి

**సీతారాంపురం,మహానాడు:**

రాష్ట్రంలో రెండు నెలలుగా అరాచక పాలన, రావణకాష్టంలా హింసాకాండ కొనసాగుతోందని.. హత్యలు, హత్యాయత్నాలు, దాడులు దారుణంగా కొనసాగుతున్నాయని మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ వెల్లడించారు. హత్య



కేసుల్లో హంతకులను మాత్రమే కాకుండా, అది చేయించిన వారినీ ముద్దాయిలుగా చేర్చి, జైలుకు పంపిస్తేనే పరిస్థితి మారుతుందని ఆయన తేల్చి చెప్పారు. ఇంకా వాటికి మద్దతు ఇస్తున్న నారా లోకేష్, చంద్రబాబును కూడా ముద్దాయిలుగా చేరిస్తే తప్ప, రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ బ్రతకదని స్పష్టం చేశారు.

ప్రెస్మీట్లో వైయస్ జగన్ ఇంకా ఏమన్నారంటే.. చంద్రబాబు ఎన్నికల వేళ ఎన్నో మాటలు చెప్పారు. ప్రజలకు మోసం చేస్తూ, ఓట్లు వేయించుకున్నారు. ఇప్పుడు ఆ ప్రజలంతా ప్రశ్నిస్తారన్న భయంతో, వారు ప్రశ్నించకూడదన్న ఆలోచనతో ఒక భయానక వాతావరణాన్ని రాష్ట్రవ్యాప్తంగా సృష్టిస్తున్నారు.



ఇదే పెద్దమనిషి చంద్రబాబు , ఆయన పార్టీ వారంతా ఒకటే ప్రచారం చేశారు. ఆ ఎన్నికల్లో వారేం చెప్పిన మాటలు..

పిల్లలు కనిపిస్తే చాలు.. నీకు రూ.15 వేలు, నీకు రూ.15 వేలు అని చెప్పి ప్రలోభాలకు గురి చేయడం, ఇలాంటి అక్క చెల్లెమ్మలు కనిపిస్తే నీకు రూ. 18 వేలు, అవ్వాతాతలు కనిపిస్తే రూ.4 వేల పెన్షన్, ఇలా నిరుద్యోగి కనిపిస్తే నీకు నెలకు రూ.3 వేల భృతి.. ఇంకా రైతు కనిపిస్తే నీకు రూ.20 వేలు.. సంతోషమా? అంటూ ప్రచారం చేశారు.

అదే ఎన్నికలు అయిపోయిన తర్వాత అందరినీ మోసం చేశాడు.

అదే జగన్ అన్న ఉండి ఉంటే, అమ్మ ఒడి కింద ప్రతి తల్లికి రూ.15 వేలు వచ్చి ఉండేవి. అది పోయింది. తల్లికి వందనం అని చెప్పి పిల్లలకు మోసం చేసి, తల్లికి పంగనామం పెట్టారు. వ్యవసాయం పనులు మొదలయ్యాయి. జగనే ఉండి ఉంటే, రైతు భరోసా కింద పెట్టుబడి సాయం అంది ఉండేది. అవి పోయే. చంద్రబాబు ఇస్తానన్న రూ.20 వేలు కూడా పోయాయి. అలా రైతులను మోసం చేశారు. 18 ఏళ్లు నిండిన అక్కచెల్లెమ్మలకు నెలకు రూ.1500 చొప్పున ఏటా, రూ.18 వేలు ఇస్తామని చెప్పి, వారిని కూడా మోసం చేశారు. ఇంకా.. చంపించిన వారికి మద్దతు ఇస్తున్న నారా లోకేష్, చంద్రబాబునాయుడిని కూడా ముద్దాయిలుగా చేరిస్తే తప్ప, రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ బ్రతకదు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 10, ఆగస్టు 2024



## సిఎస్‌తో భేటీ అయిన భారత నావికాదళ వైస్ అడ్మిరల్ సర్దేశాయి

**అమరావతి,మహానాడు:**
భారత నావికాదళ ప్రధాన కేంద్రం న్యూఢిల్లీ వైస్ అడ్మిరల్ ఎవై సర్దేశాయి)శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు అధికారులు రాష్ట్రంలో నావికాదళ కార్యకలాపాలకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.

ఈ కార్యక్రమంలో రియర్ అడ్మిరల్ గిరిష్ కె.గార్గ్ (వివిఎస్ఎం), రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా పాల్గొన్నారు.

## పని వేళల్లో కార్యదర్శులు సచివాలయంలో ఉండాలి

- అనుమతి లేకుండా గైర్హాజరైతే చర్యలు
- ఆకస్మిక తనిఖీల్లో కమిషనర్ హరికృష్ణ ఆగ్రహం

**గుంటూరు, మహానాడు:**
నగరంలోని వార్డు సచివాలయ కార్యదర్శులు తప్పనిసరిగా సమయ పాలన పాటిస్తూ, పని వేళల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ జవాబుదారీదనంతో ఉండాలని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే కార్యదర్శులపై శాఖాపరమైన చర్యలు తప్పవని నగర కమిషనర్ (ఎఫ్ఏసి) కె.హరికృష్ణ స్పష్టం చేశారు. శుక్రవారం కమిషనర్ సంపత్ నగర్ లోని 59, 60, 61, 62, 67, 68 వార్డ్ సచివాలయాలను డిప్యూటీ కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్ తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు.

తొలుత హాజరు రిజిస్టర్లు తనిఖీ చేసి సచివాలయ కార్యదర్శుల హాజరు సక్రమంగా లేకపోవడం, పని వేళల్లో మూవ్మెంట్ రిజిస్టర్ లో నోట్ చేయకుండా వెళ్ళడం గమనించి, ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక నుండి వార్డ్ సచివాలయాలు ఆకస్మిక తనిఖీలు చేస్తామని, కార్యదర్శులు ప్రజలకు జవాబుదారీతనంతో వ్యవహరించకుంటే చర్యలు తప్పవన్నారు. కార్యదర్శులు స్థానిక సమస్యలు గుర్తించి, వాటి పరిష్కారానికి సచివాలయం పరిధిలోనే చర్యలు తీసుకోవాలని, అప్పుడే సిబ్బంది స్థానికులకు సత్సంబంధాలు ఉంటాయన్నారు.

అలాగే ప్రతి రోజు మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల



వరకు సచివాలయంలో కార్యదర్శులు అందరూ అందుబాటులో ఉండి, ప్రజల నుండి అందే అర్జీలను తీసుకోవాలన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో ప్రజల సర్వీస్ రిక్వెస్ట్ లు పెరగాలన్నారు. వివిధ ప్రభుత్వ సేవల కోసం ప్రజలు చెల్లించే సర్వీస్ చార్జీల రుసుంను ఎప్పటికప్పుడు సంబందిత ప్రభుత్వ అకౌంట్ కి జమ చేయాలన్నారు. సచివాలయం పరిధిలో ఇంటి, కుళాయి పన్నులను నూరు శాతం వసూళ్ళ చేయడంలో కార్యదర్శులు కృషి చేయాలని ఆదేశించారు. ప్రతి కార్యదర్శి తమ విభాగం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్దం చేసుకోవాలని తెలిపారు.



గుంటూరు 33వ డివిజన్ - పండరీపురం 1 వ లైన్ రామాలయం వద్ద పూజా కార్యక్రమ అనంతరం బీటీ రోడ్డు నిర్మాణానికి పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి శంకుస్థాపన చేశారు.
ఈ కార్యక్రమంలో స్థానికులు, పలువురు నేతలు పాల్గొన్నారు.
- గుంటూరు, మహానాడు

## విద్యార్థుల బ్యాగుల్లో గంజాయి!

- లక్షల్లో డబ్బులు
- విజయవాడలోని ఓ స్కూల్స్‌లో సంఘటనలు

**విజయవాడ, మహానాడు:**
తెలుగు రాష్ట్రాల్లో గత కొంతకాలంగా డ్రగ్స్ సరఫరా కలకలం రేపుతోంది. అందులోను ఆంధ్రప్రదేశ్‌లో మాదక ద్రవ్యాల వినియోగంపై సర్వత్రా ఆందోళన నెలకొంది. మరీ ముఖ్యంగా పాఠశాల విద్యార్థుల బ్యాగ్లలో డ్రగ్స్‌తో పాటు లక్షల రూపాయల నగదు పట్టుబడిన ఘటన ఆసక్తికరంగా మారింది. గత వారం విజయవాడలో ప్రముఖ పాఠశాలలో ప్రిన్సిపల్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా కొంతమంది స్టూడెంట్స్ టాయిలెట్స్లో డ్రగ్స్ తీసుకుంటూ కనిపించేసరికి అంతా షాక్ కు తిన్నారు.

అనుమానం వచ్చి 9,10వ తరగతి విద్యార్థుల స్కూల్ బ్యాగ్‌లను తనిఖీ చేయడంతో కొంతమంది బ్యాగుల్లో ఎలక్ట్రానిక్ సిగార్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలు దొరికాయి. ఆ విద్యార్థుల పేరేంట్స్‌ను పిలిచి కౌన్సిలింగ్ ఇచ్చింది స్కూల్ యాజమాన్యం. మత్తు పదార్థాలు సేవిస్తున్న విద్యార్థులపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలో విధ్యార్థులకు సంబందించి ఎన్నో ఆందోళనకరమైన అంశాలు వెలుగులోకి వచ్చాయి.

ఇదే స్కూల్‌కు చెందిన ఓ స్టూడెంట్ ఆన్‌లైన్ గేమ్స్‌లో పది లక్షల రుపాయలు గెలిచాడట. ఆ డబ్బును తన దగ్గర ఉంచుకుంటే ఇబ్బంది కలుగుతుందని, సుమారు ఆరేడు లక్షలు స్నేహితులకు ఇచ్చాడు. అంత డబ్బు ఇళ్లకు తీసుకువెళ్లిన విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నించగా ఫ్రెండ్ ఇచ్చాడని చెప్పడంతో వారు స్కూల్ మేనేజ్మెంట్ కు కంప్లైంట్ చేశారు. దీనిపై స్కూల్లో విచారణ చేయగా ఆ స్టూడెంట్ మొబైల్ ఫోన్‌లో ఆన్లైన్లో పలురకాల బెట్టింగ్ గేమ్స్ ఆడుతున్నట్టు గుర్తించారు.

ఇలా ఆన్‌లైన్‌లో సంపాదించిన డబ్బులను ఫ్రెండ్స్‌కు ఇవ్వడంతో ఈ వ్యవహారం వెలుగుచూసింది. ఆ విద్యార్థిపై సైతం స్కూల్ మేనేజ్మెంట్ క్రమశిక్షణా చర్యలు తీసుకుంది. ఇక 9వ తరగతి చదివే కొంతమంది స్టూడెంట్స్ ఈ మధ్య విజయవాడలోని



ఓ స్టార్ హెూటల్లో బర్త్ డే పార్టీ జరుపుకొన్నారు. 14ఏళ్లలోపు విద్యార్థులు మాత్రమే ఉన్న వారికి చెన్నై కోల్కత్తా నేషనల్ హైవేపై ఉన్న ఓ స్టార్ హెూటల్లో పార్టీ చేసుకోడానికి అనుమతించారు. ఈ పార్టీలో కొంతమంది స్టూడెంట్స్ మద్యం సేవించినట్టు తెలుస్తోంది.

హెూటల్‌లో పుట్టిన రోజు పార్టీ విషయం ఆలస్యంగా తెలిసిన పేరెంట్స్ స్కూల్ మేనేజ్మెంట్ కు కంప్లైంట్ చేశారు. పాఠశాలలో టాయిలెట్ ప్రదేశాలు మినహా, ప్రతి ప్రాంతం కవర్ అయ్యేలా సీసీ కెమెరాల ఏర్పాటు చేసినా విద్యార్థులు గాడి తప్పుతున్నారని స్కూల్ యాజమాన్యం ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఇంటి దగ్గర పేరెంట్స్ పర్యవేక్షణా లోపంతోనే ఈ సమస్య వస్తోందని అంటున్నారు. పిల్లలు ఏంచేస్తున్నారో, ఎక్కడికి వెళ్తున్నారో, ఎవరితో తిరుగుతున్నారో తల్లిదండ్రులు గమనించాలని సూచిస్తున్నారు.

## ఆర్టీసీ బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- గత ఐదేళ్ల పాలనలో ఆర్టీసీని నాశనం చేశారు
- విలీనం పేరుతో ఆర్టీసీ కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడారు
- మచిలీపట్నం బస్ స్టాండ్‌లో కనీస సదుపాయాలు కూడా కల్పించలేదు
- గత ప్రభుత్వంలో రవాణా మంత్రిగా ఉండీ మచిలీపట్నానికి చేసిందేమీ లేదు
- నూతనంగా కొనుగోలు చేసిన ఐదు బస్సుల్ని ప్రారంభించిన మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం,మహానాడు:**
రాష్ట్ర రవాణా రంగాన్ని అభివృద్ధి బాటలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు & ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నం బస్టాండు వద్ద నూతనంగా కొనుగోలు చేసిన బస్సుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ మేరకు ఆర్టీసీ అధికారులు గజమాలతో సత్కరించారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. జెండా ఊపి బస్సుల్ని ప్రజలకు అంకితమిచ్చారు.

ఆర్టీసీ ఆదాయం పెంచడమే లక్ష్యంగా గతంలో కార్గో సేవల్ని చంద్రబాబు ప్రారంభించారని, ప్రస్తుతం కొత్త బస్సులతో ఆర్టీసీకి సరికొత్త హంగులు జోడించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1500 కొత్త బస్సులు కొనుగోలు చేయాలని నిర్ణయించి, తొలివిడతలో 200 బస్సులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మచిలీపట్నం డిపోకు 5 కొత్త బస్సులు కేటాయించారన్నారు.

విలీనం పేరుతో ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగుల జీవితాలతో గత ప్రభుత్వం చెలగాటం ఆడారు. వారి భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చారు. కానీ చంద్రబాబు అధికారంలోకి రాగానే ఆర్టీసీ కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపేలా చర్యలు తీసుకున్నారు. అదే సమయంలో గత ప్రభుత్వం చేసిన విధ్వంసం నుండి ఆర్టీసీ వ్యవస్థను బయటకు లాగే ప్రయత్నం చేస్తున్నామన్నారు. నాడు చంద్రబాబు తీసుకున్న కార్గో సేవల నిర్ణయంతో ఆర్టీసీకి మెరుగైన ఆదాయం సమకూరుతోం దన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు త్వరలోనే ఆడబిడ్డలకు శుభవార్త చెబుతామని, ఉచిత బస్సు ప్రయాణానికి మార్గదర్శకాలు రూపొందిస్తున్నట్లు తెలిపారు.

గతంలో రవాణా శాఖ మంత్రిగా ఉన్నవారు చేసిందేమీ లేదన్నారు. మచిలీపట్నం ఆర్టీసీ డిపోలో మురుగు నీరు చేరి అవస్థలు పడుతున్నారు. కనీస సదుపాయాలు కూడా లేక ప్రజలు బస్ ప్రయాణమంటేనే భయపడుతున్నారు. ఇప్పటికీ వర్షం వస్తే రోడ్లపై ఉండాల్సిన మురుగు మొత్తం బస్టాండుకు చేరుతోంది. గత ప్రభుత్వ పాపాల నుండి మచిలీపట్నాన్ని కాపాడుకునేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తాననని మంత్రి కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు.

## కృష్ణానది వరద నీటిని పరిశీలించిన ఎమ్మెల్యే గద్దె

**విజయవాడ,మహానాడు:**
వర్షాల కారణంగా ఎగువ నుంచి కృష్ణానదిలోకి వచ్చిన వరద నీటిని శుక్రవారం ఉదయం 21వ డివిజన్ పాత పోలీసు స్టేషన్ రోడ్డు చివర ఉన్న పుష్కర ఘాట్ సమీపంలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్, కార్పొరేషన్, ఇరిగేషన్ అధికారులతో పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ రిటైనింగ్ వాల్ వెంబడి వరద తీవ్రతతో ఊట వచ్చి చుట్టు ప్రక్కల ఉన్న కొన్ని ఇళ్ళల్లోకి నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే చుట్ట ప్రక్కల వారు వాడుకునే మురుగునీరు చెత్తా చెదారంతో నిండిపోయి పడుగులా ఏర్పడిందని, దాంతో దుర్గంధం వస్తుందని తెలిపారు.

వరద తీవ్రతతో వచ్చిన ఊట నీరును మోటార్లు పెట్టించి తిరిగి కృష్ణాదిలోకి మళ్ళించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని మున్సిపల్ అధికారులు, కార్పొరేషన్ అధికారులకు గద్దె రామమోహన్ కోరారు.



### అందరి సహకారంతో వ్యాధుల నియంత్రణ

కూటమి ప్రభుత్వం ఏర్పాడ్డాక పరిశరాల శుభ్రత, దోమల నియంత్రణ ద్వారా వ్యాధుల పెరుగుదలను అరికట్టేందుకు ఫ్రైడే - డ్రై డే కార్యక్రమం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు.

## 50 ఏళ్ల అక్షర శిఖరం ఈనాడు


- ఈనాడు పూర్తిగా ప్రజల పత్రిక
- ప్రజల కోసం పనిచేసే ప్రజాస్వామ్య కరదీపిక
- 5 దశాబ్దాల ఈనాడుకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**అమరావతి,మహానాడు:**
జనం కోసమే జర్నలిజం....ప్రజల కోసమే పత్రికా రంగం అని చాటిన 50 ఏళ్ల అక్షర శిఖరం ఈనాడు పత్రిక. 1974లో విశాఖలో ప్రస్థానాన్ని ప్రారంభించి తెలుగు ప్రజల జీవన



విధానంలో భాగమైన అద్భుత ఆవిష్కరణ ఈనాడు. సమాజాన్ని జాగృత పరచడానికి, ప్రజల గళం వినిపించడానికి ఆవిర్భవించి....దినదిన ప్రవర్ధమానమై వెలుగొందుతున్న ఈనాడు పత్రికకు స్వర్ణోత్సవ వేళ మనసారా శుభాకాంక్షలు తెలుపుతున్నాను.

అక్షర యోధుడు రామోజీరావు తెలుగు జర్నలిజంపై వేసిన తిరుగులేని ముద్ర ఈనాడు తన 50 ఏళ్ల ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి, పాత్రికేయులకు, పాఠకులకు, జర్నలిస్టులకు శుభాకాంక్షలు.విలువలు, విశ్వసనీయత, ప్రజల తరపున పోరాటం, తలవంచని నైజం, నిత్య నూతనంతో అనునిత్యం ప్రజాహితంగా సాగుతున్న ఈనాడు దినపత్రిక తెలుగు జాతికి లభించిన ఆభరణం. పత్రిక అంటే వ్యాపారం కాదని, మీడియా అంటే సమాజహితం అని నమ్మి, ఆ సిద్ధాంతాన్ని 5 దశాబ్దాల పాటు ఆచరించింది కాబట్టే...నేడు ఈనాడు పత్రిక ఎవరూ




అందుకోలేని స్థాయిని చేరుకుంది.

కొన్నిలక్షల మందికి రోజువారీ దినచర్య ఈనాడు పఠనంతోనే ప్రారంభం అవుతుంది. వార్తల గురించి ఏ అంశంపై చర్చ వచ్చినా ఈనాడులో వచ్చిందా అని అడిగే పరిస్థితి మనం ఎప్పుడూ చూస్తాం. అదీ ఈనాడుకు ఉన్న విలువ, గౌరవం.

ఉన్నది ఉన్నట్టు చెప్పడంలో ఈనాడు ఎప్పుడూ నిష్కర్షగా పనిచేసింది. ప్రభుత్వం ఎవరిది అన్నది చూడదు...ప్రజల కష్టనష్టాలే చూస్తుంది. పలుసందర్భాల్లో మా ప్రభుత్వంలో తప్పులను ఈనాడు రాస్తే...వాటిని మేం సరిదిద్దుకున్న సందర్భాలు అనేకం ఉన్నాయి.

1984 నాటి ప్రజాస్వామ్య ఉద్యమంలో ఈనాడు పోషించిన పాత్ర నాకెప్పటికీ గుర్తుంటుంది. విశ్వసనీయత ఉన్న ఒక పత్రిక న్యాయం వైపు నిలబడి వాస్తవాలను ప్రజలకు వివరిస్తే ఎంతటి ప్రజా చైతన్యం వస్తుంది అనే దానికి నాటి ప్రజాస్వామ్య ఉద్యమం ఒక మచ్చుతునక.

ఈనాడు అనేది పూర్తిగా ప్రజల పత్రిక. ప్రజల కోసం పనిచేసే ప్రజాస్వామ్య కరదీపిక. ప్రజా సమస్యలపై ప్రశ్నించడం, ప్రజా చైతన్యం తేవడం, ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడంలో సామాన్యుడి అక్షర ఆయుధంగా పనిచేసిన ఈనాడు దినపత్రిక అర్ధ శతాబ్దపు ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న వేళ...అందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నాను.

తెలుగు జాతికి ఆస్తి లాంటి ఈనాడును అందించిన దివంగత రామోజీ రావుకి నివాళులు అర్పిద్దాం. ఈనాడు వార్తా పత్రికను సమున్నతంగా తీర్చిదిద్దిన ఆయనను ఈ సందర్భంగా స్మరించుకుందాం. 10.08.1974వ తేదీన పుట్టిన ఈనాడు పత్రిక తెలుగు నేల కీర్తి.... దాని సృష్టికర్త రామోజీరావు ఎప్పటికీ స్ఫూర్తి.

## నాగార్జున సాగర్‌కు భారీగా వరద ప్రవాహం

### సాగర్ ప్రాజెక్ట్ 26 క్రస్టు గేట్లు ఎత్తివేత

**నాగర్జునసాగర్, మహానాడు:** నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ కు ఎగువనుంచి భారీగా ప్రవాహం కొనసాగుతోంది.దీనితో సాగర్ ప్రాజెక్టు 26 గేట్లను తెరచి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఇన్ ఫ్లో: 2,74,065 లక్షల క్యూసెక్కులు, ఔట్ ఫ్లో:2,74,065 లక్షల క్యూసెక్కులు, పూర్తి స్దాయి నీటిమట్టం 590 అడుగులు, ప్రస్తుతం: 585.40 అడుగులు, పూర్తిస్థాయి నీటి నిల్వ :312.5050 టీఎంసీలు, ప్రస్తుతం: 298.5890టీఎంసీలు, కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాలలో కొనసాగుతున్న విద్యుత్ ఉత్పత్తి అవుతోంది.





5
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 10, ఆగస్టు 2024

# కొణిజేటి..కావమ్మ మొగుడు కథ

దివంగత కొణిజేటి రోశయ్య శాసనసభలో గాని, మండలిలో గాని ఎంత క్లిష్ట సమస్యపైన మాట్లాడుతున్న తనదైన హాస్యం జత చేసేవారు. ఒకసారి మండలిలో ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ గురించి మాట్లాడుతూ మిమ్మల్ని చూస్తే నాకు కావమ్మ మొగుడు కథ గుర్తుకొస్తుంది అన్నారు. ఎన్‌టిఆర్ స్పందిస్తూ నాకు కథ లంటే చాలా ఇష్టం చెప్పండి అన్నారు. రోశయ్య చెప్పిన కథ సంక్షిప్తంగా ఇదీ:

ఒక ఊళ్ళో వైశ్య దంపతులు కూతురుకు 8 ఏళ్ళు రాగానే





వివాహం చేసారు. తరువాత అల్లుడు వచ్చి మీ అమ్మాయిని కాపురానికి తీసుకువెళ్ళటానికి 2-3 ఏళ్ళు పడుతుంది, నేను దేశాటనచేసి వ్యాపారంలో డబ్బు, అనుభవం సంపాదించుకొని వస్తానన్నాడు. అత్తమామలు సంతోషంగా సరేనన్నారు. రెండేళ్ళు నాలుగేళ్ళయినా అల్లుడి రాలేదు. అత్తమామలు ఆందోళన చెందారు. ఇలా ఉండగా ఒకరోజు ఉదయం అమ్మలక్కలు మంచి నీళ్ళ కోసం బావి దగ్గరకెళ్ళారు.

అక్కడ ఒక యువకుడు కాషాయ బట్టలు కట్టుకొని కని పించాడు. అతనిని చూసి ఒక స్త్రీ కావమ్మ మొగుడులా ఉన్నాడంటే మిగిలిన వారు కూడా అవునని వెంటనే కావమ్మ తల్లిదండ్రులకు కబురు పంపించారు. వారు పరుగున వచ్చి, ఇంటికి తీసుకెళ్ళారు. స్నానం చేయించి కొత్త బట్టలు కట్టించి విందు భోజనంపెట్టి అమ్మాయితో శోభనం జరిపించారు.

నెలరోజులు గడిచిన తరువాత అసలు భర్త వచ్చాడు. కంగుతిన్న అసలు భర్త, ఎందుకు ఇలా చేశారని నిలదీశాడు. అత్తగారు వెళ్ళి ఆ దొంగవాడిని అదే మాట అడిగింది. అందుకు అతడు కావమ్మ మొగుడంటే కామోసు అనుకున్నాను. కాదంటే నా కాషాయ బట్టలు ఇచ్చేస్తే వెళ్ళిపోతాను. మీకు వచ్చిన ఇబ్బంది ఏముంది అన్నాడు.

రోశయ్య చెప్పిన కథ విని ఎన్‌టిఆర్‌తో సహ సభ్యులందరూ నవ్వారు. తరువాత ఎన్‌టిఆర్ తేరుకుని.. నాకూ కావమ్మ మొగుడికీ సంబంధం ఏమిటి? అనడిగారు.

మీరు విశ్వవిఖ్యాత నటసార్వభౌములు. సినిమాల్లో డబ్బు, కీర్తి అర్జించారు. 60 ఏళ్ళు దాటాక రాజకీయాల్లోకి వచ్చారు. నటనలో ఉన్న అనుభవం పరిపాలనలో లేనందున అభివృద్ధి కుంటుపడింది. రాష్ట్ర చరిత్రలో మొదటిసారి నెగిటివ్ గ్రోత్ రికార్డు అయ్యింది. ధరలు పెరుగుతున్నాయి. విద్యుత్ ఉత్పత్తి తగ్గింది. పరిశ్రమలు మూతపడుతున్నాయి. దీని ఫలితం ప్రజలపై పడటానికి సంవత్సరం పడుతుంది. అప్పుడు వాళ్ళు మిమ్మల్ని ప్రశ్నిస్తారు. మీరు- నాకేం తెలుసు మీరంతా ముఖ్యమంత్రి అంటే కామోసు అనుకున్నాను. కాదంటే చెప్పండి మళ్ళీ సినిమాల్లోకి పోతానంటారు... అని ముక్తాయించారు రోశయ్య.

ఎవరినైనాబోల్తా కొట్టించగల నేర్పరితనం రోశయ్యకు ఉంది.

పి.వి. నరసింహారావు, రోశయ్య నంద్యాలలో ఒక సభలో ప్రసంగించారు.సభానంతరం వెళ్ళుతున్నప్పుడు నరసింహారావు... ఏమయ్యా రోశయ్య! జనం నీప్రసంగం చప్పట్లు, ఈలలు వేస్తూ విన్నారు. కానీ నేను ప్రసంగిస్తుంటే స్తబ్ధుగా ఉండిపోయారు. ఏమిటి కారణం?. దీనికి రోశయ్య బదులిస్తూ... అయ్యా, మీ ప్రసంగం ఎంఎస్ సుబ్బలక్ష్మి పాట కచేరీలా ఉంటుంది. మరి నా ప్రసంగం ఎల్ఆర్ ఈశ్వరి పాటలాగా ఉంటుంది అని చెప్పి పీవీని నవ్వించారు. అది ఆయన విలక్షణ వ్యక్తిత్వం.

# కిడ్నాప్‌ను ఛేదించిన పోలీసులు

**వినుకొండ, మహానాడు:** వినుకొండ మండలం వెంకుపాలెం వద్ద గురువారం ఉదయం కిడ్నాప్ గురైన ఒంటేరు నాగరాజుని పోలీసులు క్షేమంగా పట్టుకున్నారు. మర్రిపాలెం వద్ద గాయాలతో ఉన్న నాగరాజుని పోలీసులు గుర్తించి బాధితున్ని బండ్లమోటు పోలీస్ స్టేషన్ కు తరలించారు. పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు బాధితుని విచారించి, వినుకొండ ప్రభుత్వ వైద్యశాలలో వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం నాగరాజుని వాళ్ళ కుటుంబ సభ్యులకు అప్పగించారు.






## రేపు ఆ గంటలు యూపీఐ సర్వీసు నిలిపివేత!

**ముంబయి:** హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు తన యూపీఐ సేవలను తాత్కాలికంగా నిలిపేస్తున్నట్లు ప్రకటించింది. ఆగస్టు 10న సిస్టమ్ మెయింటెనెన్స్ కారణంగా మూడు గంటల పాటు వినియోగదారులకు యూపీఐ సేవలు అందుబాటులో ఉండవని స్పష్టం చేసింది. ఈమేరకు బ్యాంక్ ప్రకటన విడుదల చేసింది. బ్యాంక్ 'ఎమర్జెన్సీ సిస్టమ్ మెయింటెనెన్స్' కారణంగా యూపీఐ సేవలు పనిచేయవు. రేపు ఉదయం 2:30 నుంచి 5:30 వరకు ఈ సేవలు నిలిపేస్తున్నారు.

# పంద్రాగస్టు వేడుకలకు ప్రత్యేక అతిథి చల్లపల్లి సర్పంచ్ కృష్ణకుమారి

- న్యూఢిల్లీ(ఎర్రకోట)లో జరిగే వేడుకలకు ఆహ్వానం
- రాష్ట్రం నుంచీ ఎంపికైన ఐదుగురు మహిళా ప్రజా ప్రతినిధుల్లో కృష్ణకుమారి ఒకరు

**చల్లపల్లి, మహానాడు:** న్యూఢిల్లీ ఎర్రకోటలో ఈనెల 15వ తేదీన జరిగే స్వాతంత్ర్య దిన వేడుకలకు చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారికి ప్రత్యేక అతిథిగా ఆహ్వానం అందింది. రాష్ట్రీయ గ్రామ్ స్వరాజ్ అభియాన్ సంస్థ ద్వారా వేడుకల్లో సర్పంచ్ కృష్ణకుమారి పాల్గొననున్నారు. ఢిల్లీలో జరిగే పంద్రాగస్టు వేడులకు రాష్ట్రంలో ఐదుగురు మహిళా ప్రజాప్రతినిధులను ప్రత్యేక అతిథులుగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ఎంపిక చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధిశాఖ డైరెక్టర్ విఆర్.కృష్ణతేజ మైలవరపు ఉత్తర్వులు అందించారు..



### ఐదుగురిలో కృష్ణకుమారి ఒకరు

ఎర్రకోటలో జరిగే పంద్రాగస్టు వేడుకలకు రాష్ట్రం నుంచీ ఎంపికచేసిన మహిళా ప్రజాప్రతినిధుల్లో చల్లపల్లి సర్పంచ్ కృష్ణకుమారి ఒకరు. చల్లపల్లి సర్పంచ్ కృష్ణకుమారితోపాటు అల్లూరి సీతారామరాజు జిల్లా మినుములూరు సర్పంచ్ లంకెలి చిట్టమ్మ, అనంతపురం జిల్లా గోళ్ల సర్పంచ్ బి.కవిత, పశ్చిమ గోదావరి జిల్లాలో వీరవాసరం ఎంపీపీ వీరవల్లి దుర్గా భవాని, గుంటూరు జడ్పీచైర్పర్సన్ కె.హెనీ క్రిస్టీనాలు ఐదుగురు ఎంపికయ్యారు. విద్యావంతురాలైన సర్పంచ్ కృష్ణకుమారి గతంలో జడ్పీటీసీగా పనిచేసి ప్రస్తుతం చల్లపల్లి సర్పంచ్‌గా ప్రజలకు సేవచేస్తున్నారు.

సుపరిపాలన, క్లీన్ అండ్ గ్రీన్ అంశాల ప్రాతిపదికన పంచాయతీరాజ్ శాఖ అధికారులు సర్పంచ్ లను ఎంపిక చేశారు. చల్లపల్లి గ్రామ పంచాయతీలో జరుగుతున్న అభి వృద్ధి పనులు, ఓడీఎఫ్ ప్లస్‌గా ఉండటం, ప్రతి రోజూ చెత్త సేకరణ, పరిశుభ్రత, తాగునీటి సరఫరా తదితర అంశాలను ప్రాతిపదికగా తీసుకున్నారు. ప్రతి జిల్లా నుంచీ పంచా యతీరాజ్ అధికారులు ఒక సర్పంచ్‌ను ప్రతిపాదించగా వారిలో నుంచీ రాష్ట్రం తరపున ముగ్గురిని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ అధికారులు ప్రందాగస్టు వేడుకలకు ప్రత్యేక అతిధులుగా ఎంపికచేశారు. ఎంపికైన ప్రజాప్రతి నిధులు భర్తతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు పంచాయతీ రాజ్ శాఖ ఏర్పాట్లు చేసింది.

ఢిల్లీలోని జన్ పథ్ లోని డాక్టర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్లో 14వ తేదీన జరిగే "పాజిటివ్ ఇంపాక్ట్ ఆఫ్ వుమెన్ లీడర్షిప్ ఇన్ పంచాయతీ" జాతీయ వర్క్ షాపులో సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి పాల్గొంటారు. అనంతరం తీన్ మూర్తి మార్గ్‌లోని ప్రధాన మంత్రి సంగ్రహాలయను సందర్శిస్తారు. 15వ తేదీ ఉదయం ఎర్రకోటలో జరిగే వేడుకల్లో ప్రత్యేక అతిథిగా కృష్ణకుమారి పాల్గొంటారు.

## విద్యార్థినులపై లైంగిక వేధింపుల వ్యవహారంలో

# అధికారుల చర్యలు

- ముగ్గురు సస్పెండ్, ఉద్యోగాల నుంచి ఇద్దరి తొలగింపు

**కారంపూడి, మహానాడు:** పల్నాడు జిల్లా కారంపూడిలోని ఆదర్శ పాఠశాలలో ఇంగ్లీష్ బోధించే బి.రవికుమార్ విద్యార్థినులను ల్యాబ్ కు పిలిపించి, వారితో అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడు. ఇటీవల 9వ తరగతి చదువుతున్న ఐదుగురు విద్యార్థినులతో అలాగే ప్రవర్తించడంతో పాటు వారికి రాత్రి సమయాల్లో ఫోన్లు, మెసేజ్ లు చేస్తున్నాడు. ఈ విషయాన్ని ఓ తండ్రి గమనించి.. తమ కుమార్తెను ప్రశ్నించడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది.

కొందరు తల్లిదండ్రులు కలిసి గురువారం పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయుడికి దేహశుద్ధి చేశారు. ప్రిన్సిపల్ నయోమి ఆ ఉపాధ్యాయుడిని రక్షించి, తల్లిదండ్రులకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. విషయం తెలుసుకున్న ఎంఈఓ రవి కుమార్ పోలీసులకు సమాచారం ఇచ్చి, పాఠశాల వద్దకు చేరుకుని వివరాలు సేకరించారు. ఘటనపై ఆర్జేడీ, డీఈఓలకు తెలిపారు. అధికారులు విచారిస్తుండగా మరోసారి ఉపాధ్యాయుడిపై తల్లిదండ్రులు దాడికి దిగడంతో పోలీసులు అతడిని స్టేషన్ కు తరలించారు.

ఆగ్రహంతో ఉన్న తల్లిదండ్రులు ప్రిన్సిపల్‌పైనా దాడి చేశారు. ఎస్సై అమీర్ బాధిత విద్యార్థినుల నుంచి ఫిర్యాదు స్వీకరించారు. సాయంత్రం ఆర్జేడీ లింగేశ్వరరెడ్డి, డీఈఓ వెంకటేశ్వర్లు, డిప్యూటీ డీఈఓ ఏసుబాబు పాఠశాలకు



చేరుకుని విచారణ చేశారు.

ఉపాధ్యాయుడు రవికుమార్, ప్రిన్సిపల్ నయోమి, వైస్ ప్రిన్సిపల్ శుభశ్రీలను సస్పెండ్ చేశారు. కీచక ఉపాధ్యాయుడికి సహకరించిన జూనియర్ అసిస్టెంట్ ఖాజావలి, బాలికల వసతిగృహ వార్డెన్ నాగలక్ష్మిని సర్వీసు నుంచి తొలగిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి.. ధ్వంసాలు చేయకూడదు

- మాజీ మంత్రి, టీడీపీ నేత డొక్కా మాణిక్యవరప్రసాద్

**గుంటూరు, మహానాడు:** అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని గానీ, ధ్వంసాలకు పూనుకొరాదని మాజీ మంత్రి, టీడీపీ నాయకులు డొక్కా మాణిక్యవరప్రసాద్ అన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం విలేఖర్లతో మాట్లాడారు. ఇంకా ఏమన్నారంటే... విజయవాడ అంబేద్కర్ స్మృతి వనంలో జరిగిన ఘటన ను ఖండిస్తున్నా అరాచక శక్తులు ఏమైనా దీని వెనుక ఉన్నా యేమో




ఇంటెలిజెన్స్ దర్యాప్తు చేయాలి. అంబేద్కర్ విగ్రహం కంటే జగన్ మోహన్ రెడ్డి పేరును హైలైట్ చేసేవిధంగా శిలాఫలకం ఏర్పాటు చేశారు. దళితుల కోసం భూములు పంచే కార్యక్రమంలో చేయాలని కోరుతున్నాం. విగ్రహం విధ్వంసం చేసిన శక్తులకు గుణపాఠం చెప్పాలి.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయ కులు మెరుగల మణికుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు బిక్కు నాయక్, జనసేన పార్టీ నాయకులు పాలకాయల వెంకట్, బట్టు సురేంద్ర పాల్గొన్నారు.

# అప్లికేషన్ తీసుకోవడం కాదు...స్పాట్‌లోనే పరిష్కరిస్తాం

- ప్రజల కోసమే... ప్రజా సమస్యల పరిష్కార వేదిక
- కొన్నింటిని స్పాట్‌లోనే పరిష్కారం
- మరికొన్నింటిని పరిశీలించి త్వరితగతిన పరిష్కారం
- టిడ్కో ఇళ్లపై సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి
- నిధుల దుర్వినియోగంపై ప్రభుత్వం సీరియస్
- ఎవరిని వదిలి పెట్టే ప్రసక్తే లేదు
- రాష్ట్ర పురపాలక శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ వార్నింగ్
- నెల్లూరు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీలు స్వీకరించిన మంత్రి, రూరల్ ఎమ్మెల్యే
- పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ, కమిషనర్, జేసీ, పలువురు అధికారులు
- అధిక సంఖ్యలో తరలి వచ్చిన బాధితులు

**నెల్లూరు,మహానాడు:** ప్రజల కోసమే... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని తీసుకువచ్చారని... ఈ వేదికలో అప్లికేషన్లు తీసుకోవడం కాదని... వాటికి స్పాట్‌లోనే పరిష్కారం చూపుతున్నామని... రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్



పొంగూరు నారాయణ తెలిపారు.

నెల్లూరు కలెక్టరేట్‌లో శుక్రవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్, కమిషనర్ సూర్యతేజలతో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. పలువురు బాధితులు సార్... మా సమస్యను పరిష్కరించాలంటూ నారాయణకు మొర పెట్టుకున్నారు.

వెంటనే స్పందించిన నారాయణ...కొన్ని అర్జీలను స్పాట్‌లోనే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. మరి కొన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి...విచారించి పరిష్కరించాలని సంబంధిత అధికారుల్ని మంత్రి ఆదేశించారు.

ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. ఈ రోజు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సుమారు 50 మంది వరకు అర్జీలు ప్రజలు అందచేశారన్నారు. వాటిలోనే కొన్నింటిని స్పాట్‌లోనే పరిష్కరించడం జరిగిందన్నారు. మరి కొన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి... త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించామని తెలిపారు.

కొన్నింటిని కేబినెట్ స్థాయిలో పరిష్కరించాలని వాటన్నింటిని కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ రోజు కొన్ని రెవెన్యూ సమస్యలు, అదే విధంగా టౌన్ ప్లానింగ్ శాఖలో మరి కొన్ని సమస్యలు వచ్చాయన్నారు. టౌన్ ప్లానింగ్‌లో కమిషనర్ సూర్యతేజ స్పాట్‌లోనే పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నారన్నారు.

అదే విధంగా పోలీసు డిపార్ట్ మెంట్‌కి సంబంధించి ఒక కేసు వచ్చిందని...దానిని కూడా ఎస్పీ బాధితులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని చెప్పారన్నారు. ఏదో అర్జీ తీసుకున్నామా...అయిపోయిందనే విధంగా కాకుండా... బాధితులు అందించే ప్రతీ అర్జీని పరిష్కరించేందుకే...సీఎం ప్రజా సమస్యల పరిష్కార వేదికను తీసుకువచ్చారన్నారు. ఉదాహారణకి బుచ్చిరెడ్డిపాళెంలో ప్రభుత్వ పార్కు స్థలంలో ఓ వ్యక్తి ఇటుక బట్టీలు పెట్టుకొని ఉన్నారన్నారు. వెంటనే సంబంధిత అధికారుల్ని ఆదేశించి...అక్కడ పరిస్థితి పరిశీలించి వివరాలు సేకరించాలని చెప్పడం జరిగిందన్నారు. ఆ బిల్డింగ్ పూర్తయి పోగానే... ఆ స్థలంలో పార్కుని నిర్మించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.

ముఖ్యంగా ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీలు తీసుకోవడం కాదని... వాటిని పరిష్కరించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని నారాయణ స్పష్టం చేశారు. ఈ సిస్టమ్‌ని కంటీన్యూ చేస్తామని చెప్పారు. అలాగే టిడ్కో ఇళ్లపై ఇప్పటికే సీఎం చంద్రబాబునాయుడు ప్రత్యేక దృష్టి సారించారన్నారు. వాటన్నింటిని విజిట్ చేయమని మంత్రులందరికి సీఎం ఆదేశాలు జారీ చేశారన్నారు. ప్రజల సొమ్ముని దుర్వినియోగం చేసిన వారిని ఎట్టి పరిస్థితిలో వదిలేదని లేదని తనదైన శైలిలో హెచ్చరించారు.

ఈ క్రమంలోనే తణుకులో టీడీఆర్ బాండ్లలో సుమారు రూ. 700 వందల కోట్లు దుర్వినియోగానికి పాల్పడ్డారని. ఇప్పటికే దానిపై విచారణ జరుగుతోందని...ఎంక్వైరీ రిపోర్ట్ వచ్చిందని... దానిని కూడా సీఎంకి పంపించడం జరిగిందన్నారు. గత ఐదేళ్లు వైసీపీ ప్రభుత్వం ప్రజా పాలన కనిపించని పాలన చేసింది. వీటన్నింటిని పూర్తి స్థాయిలో విచారించి...లీగల్‌గా యాక్షన్ తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 10, ఆగస్టు 2024

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

- అమెరికా కంపెనీలకు సీఎం రేవంత రెడ్డి ఆహ్వానం

హైదరాబాద్, మహానాడు:

రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు రావాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అమెరికాలోని ఐటీ సర్వీసెస్ కంపెనీల ప్రతినిధులకు పిలుపునిచ్చారు. ఐటీ సంస్థల అసోసియేషన్ ఐటి సర్వ్ అలయన్స్ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. హైదరాబాద్ అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న ప్రాజెక్టుల్లో ప్రవాసులు భాగస్వామ్యం పంచుకోవాలని కోరారు.






ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'ఎన్నో ఏళ్లుగా కష్టపడి చారిత్రాత్మకమైన హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌లను నిర్మించుకున్నాం. ఇప్పుడు మనందరం కలిసి ప్రపంచ స్థాయి నాల్గవ నగరంగా ఫ్యూచర్ సిటీని తయారు చేసుకుంటున్నాం. హైదరాబాద్లో ఇప్పుడు మీరు పెట్టుబడి పెట్టే ప్రతి రూపాయి తప్పకుండా మీ భవిష్యత్తుకు పెట్టుబడిగా ఉపయోగపడుతుంది..' అని స్పష్టం చేశారు.

రాబోయే దశాబ్దంలో హైదరాబాద్‌ను పునర్నిర్మించే భారీ వ్యూహంతో తమ ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ, మెట్రో విస్తరణ , మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులను చేపట్టిందని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సభలో మాట్లాడారు. హైదరాబాద్ ను అర్టిఫిషియల్ ఇంటెలిజెన్సు టెక్నాలజీ సెంటర్ గా అభివృద్ధి చెందుతుందని, ప్రపంచ స్థాయి ప్రమాణాలున్న భవిష్యత్తు నగరంగా మారుతుందని అన్నారు. హైదరాబాద్ తో పాటు టైర్ 2 పట్టణాల్లోనూ సేవా రంగాలను వృద్ధి చేయటంతో పాటు తయారీ రంగాన్ని విస్తరించి అన్ని ప్రాంతాల అభివృద్ధికి సమ తుల్యత పాటిస్తున్నామని చెప్పారు. రాబోయే దశాబ్దంలో తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా ఎంచుకున్నారని, ఈ వృద్ధిని సాధించేందుకు అందరూ కలిసిరావాలని శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు.

అమెరికాలోని అన్ని ప్రతిష్ఠాత్మక ఐటీ కంపెనీల గొంతుకగా.. ఈ అలయెన్స్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ ఏడాది చివర్లో వేగాస్‌లో ఐటీ సర్వ్ అలయెన్స్ తమ వార్షిక ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. అమెరికా మాజీ అధ్యక్షులు సహా పలువురు పేరొందిన లీడర్లు ఈ ఉత్సవాల్లో పాల్గొంటారు. బిల్ క్లింటన్, జార్జ్ డబ్ల్యూ బుష్, హిల్లరీ క్లింటన్, స్టీవ్ ఫోర్బ్స్ లాంటి ప్రపంచ దిగ్గజాలు హాజరవుతారు. ఈ ఉత్సవాలకు హాజరు కావాలని అలయెన్స్ ప్రతినిధులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డిని ఆహ్వానించారు.

# యాపిల్ ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

హైదరాబాద్,మహానాడు:

అమెరికా కాలిఫోర్నియాలోని కుపెర్టినోలోని ఆపిల్ కార్పొరేట్ ప్రధాన కార్యాల యమైన ఆపిల్ పార్క్‌ను సందర్శించడం చాలా ఆనందంగా ఉందన్నారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.



175 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ క్యాంపస్ అనేక రంగాల్లో ప్రముఖ పెట్టుబ డులకు గమ్యస్థానంగా ఉందని హైదరాబాద్ మరియు తెలంగాణకు బలమైన పిచ్‌ని రూపొం దించడానికి అనువైన ప్రదేశమని అన్నారు.

సీఎం. ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సీనియర్ అధికారులతో సహా తన అధికారుల బృందం, కొత్త ఎలక్ట్రానిక్స్ పార్క్, స్కిల్స్ యూని వర్సిటీ, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ సిటీ, ఫ్యూచర్ సిటీ, పబ్లిక్ పాలసీ మరి యు ఆపిల్‌ను చూసే అవకాశం కలిగిందన్నారు.

ఆపిల్ ప్రతినిధులు, సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు ఇతర కార్యక్రమాలను హైలైట్ చేశారని చెప్పారు. ఈ సందర్భంగా అత్యంత ప్రోత్సాహకరమైన, స్నేహ పూర్వక చర్చలు జరిగా యిని, హైదరాబాద్ మరియు తెలంగాణకు అనేక సానుకూల ఫలితాలకు ఈ చర్చలు దారితీస్తాయని రేవంత్ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు.

# బంగ్లాదేశ్‌లో హిందువులకు భద్రత కల్పించాలి

- విశ్వ హిందూ పరిషత్

హైదరాబాద్,మహానాడు:

పొరుగున ఉన్న బంగ్లాదేశ్ హింస, అరాచకాలతో అట్టుడుకు తోందని విశ్వ హిందూ పరిషత్ ఆందోళన వ్యక్తం చేసింది. బంగ్లాదేశ్‌లో హిందువుల పరిస్థితి దయనీయంగా మారిందని, బిక్కుబిక్కుమంటూ ప్రాణాలు అరచేతిలో పట్టుకొని కాలం వెళ్ళదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసింది.

సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నరసింహమూర్తి, జాతీయ అధికార ప్రతినిధి శశిధర్, తెలంగాణ రాష్ట్ర ప్రచార ప్రసార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి విలేకరులతో మాట్లాడారు.

బంగ్లాదేశ్ ప్రజల చేత ఎన్నికైన ప్రధానమంత్రి షేక్ హసీనా రాజీనామా చేసి, దేశం విడిచిపెట్టిన తరువాత, అరాచకవాద శక్తులు ఆధిపత్యం చలాయిస్తున్నాయని విమర్శించారు. శాంతి భద్రతలు పూర్తిగా నిర్వీర్యమయ్యాయని, అస్తవ్యస్తమైన ఈ పరిస్థితిలో అతివాద జిహాదీ శక్తులు అక్కడి మైనారిటీ వర్గమైన హిందూ సమాజంపై పెద్ద ఎత్తున విరుచుకు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులుగా బంగ్లాదేశ్‌లో హిందూ దేవాలయాలు, మతపరమైన స్థలాలు, వ్యాపార సంస్థలు, హిందూ మైనారిటీల ఇళ్లు దెబ్బతిన్నాయని విశ్వహిందూ పరిషత్ నేతలు చెప్పారు. బంగ్లాదేశ్‌లోని ప్రతి జిల్లాలో ఈ దారుణమైన చర్య జరుగు తున్నట్లు వివరించారు. చివరకు హిందూ శ్మశాన వాటికలను కూడా జిహాది శక్తులు ధ్వంసం చేశాయన్నారు.

ఆలయాలు భారీగా దెబ్బతిన్నాయని, బంగ్లాదేశ్‌లో వారి హింస, భీభత్సానికి గురికాని ఏ జిల్లా కూడా మిగిలలేదన్నారు.




భారత్ నుంచి విడిపోయిన సమయంలో బంగ్లాదేశ్‌లో 32% ఉన్న హిందువులు.. ఇప్పుడు 8% కంటే తక్కువగా ఉన్నారనీ, వారు కూడా నిరంతరం జిహాదీ మూఖల దౌర్జన్యాలకు గురవుతూనే ఉన్నారని తీవ్ర ఆవేదన చెందారు.

బంగ్లాదేశ్‌లోని మైనారిటీలకు భద్రత కరువైందని, మానవ హక్కులు హరించి వేస్తున్నారన్నారు. అయినా వీటి గురించి లౌకికవాద శక్తులు స్పందించకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మైనార్టీల రక్షణ కోసం సభ్య సమాజం స్పందించాలన్నారు. బంగ్లాదేశ్‌లోని మైనారిటీల రక్షణ కోసం భారత ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ నేతలు కోరారు.

ఈ క్లిష్ట పరిస్థితిని సద్వినియోగం చేసుకుని, జిహాదీలు సరిహద్దు దాటి భారత్‌లో చొరబడేందుకు పెద్దఎత్తున ప్రయత్నం చేసే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. కాబట్టి ఈ విషయంలో భారత భద్రతా దళాలు సరిహద్దులో కట్టుదిట్టమైన నిఘా పెంచి,ఎలాంటి ఆక్రమణలకు అనుమతించకుండా చర్యలు చేపట్టాలన్నారు. బంగ్లాదేశ్‌లో వీలైనంత త్వరగా ప్రజాస్వామ్యం, లౌకిక ప్రభుత్వం తిరిగి ఏర్పాటు కావాలని విశ్వహిందూ పరిషత్ నేతలు కోరారు. సమావేశంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు సుభాష్ చందర్, అనిల్, ధీరజ్ పాల్గొన్నారు.



**గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవిని శుక్రవారం మర్యాదపూర్వకంగా సినీ నటుటు పృధ్వీరాజ్ కలిశారు**

- గుంటూరు, మహానాడు

# స్ట్రామ్ వాటర్ నిధులతో నగరం అభివృద్ధి

- కేంద్రంతో మాట్లాడటానికి ముఖ్యమంత్రి అంగీకారం
- 4వ డివిజన్ పర్యటనలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్

విజయవాడ, మహానాడు:

విజయవాడ నగరాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి స్ట్రామ్ వాటర్ నిధులను అధిక భాగం కేటాయించేలా చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అంగీకరించారని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. ఇప్పటికే ఈ అంశంపై నగర పరిధిలోని ముగ్గురు ఎమ్మెల్యేలం చర్చించుకుని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్ళామని అన్నారు.

తూర్పు నియోజకవర్గ పరిధిలోని 4వ డివిజన్ ఎల్ ఐసీ కాలనీలో నెల్సన్ మండేలా పార్కు పరిసర ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే పర్యటించారు. భూగర్భ డ్రైనేజీ సమస్యతో పాటుగా స్థానికంగా ఉన్న సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్ఐసీ కాలనీ, క్రీస్తురాజపురం పరిసర ప్రాంతాల్లో కొద్దిపాటి వర్షానికే వర్షం నీరు నిల్వ ఉంటున్నాయని చెప్పారు. రోడ్లపై వర్షం నీరు నిల్వ ఉండకుండా తమ ప్రభుత్వ హయాంలో స్ట్రామ్ వాటర్ నిధులను కేంద్రం నుంచి తెచ్చి పనులు చేపట్టామన్నారు. నగర పరిధిలో చాలా వరకు పనులను కూడా ప్రారంభించామన్నారు.

2019వ సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ అధికారంలోకి రావడంతో స్ట్రామ్ వాటర్ నిధులను ఆ పనులకు ఉపయోగించకుండా ప్రక్కకు మళ్ళించారన్నారు. దీనివల్ల స్ట్రామ్ వాటర్ పనులు ఎక్కడికక్కడ నిలిచి పోయాయని అన్నారు. అందువల్లనే ఇప్పుడు కొద్దిగా వర్షం పడినా నీరు రోడ్లపై చేరుతుందని అన్నారు. ఇప్పుడు చంద్రబాబు నాయుడు మళ్ళీ అధికారంలోకి వచ్చారు కాబట్టి పక్కా ప్రణాళికతో ఎంపీ కేశినేని శివనాథ్ సహకారంతో కేంద్రంతో మాట్లాడి స్ట్రామ్వటర్ నిధులను అధిక భాగం కేటాయించుకుని నగరంలోని పనులు మళ్ళీ ప్రారంభిస్తామని అన్నారు. నగర పరిధిలోని ముగ్గురు ఎమ్మెల్యేలు ఈ విషయంపై చర్చించామని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్ళామని ఆయన కూడా కేంద్రంతో మాట్లాడతానని హామీ ఇచ్చారన్నారు.

స్థానికంగా ఉన్న నెల్సన్ మండేలా పార్కులో అసాంఘిక



కార్యక్రమాలు జరుగుతున్నాయని, వాటిని అరికట్టే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానికులు కలిసి పనిచేస్తేనే మంచి ఫలితాలు వస్తాయన్నారు. అందువల్ల స్థానికంగా ఉంటున్న యువత కూడా ఈ పార్కులో జరుగుతున్న కార్యక్రమాలపై నిఘా పెట్టి అధికారుల దృష్టికి తీసుకువెళ్ళాలని చెప్పారు. పార్కు ఆవరణలో ఉన్న వోవర్హెడ్ ట్యాంక్ వాచ్మెన్ కూడా కేవలం ట్యాంక్కే పరిమితం కాకుండా పార్కు ఆవరణలో జరుగుతున్న పరిణామాలపై కూడా దృష్టి పెట్టాలన్నారు. కార్పోరేషన్ అధికారులు, పోలీసులను కూడా ఈ విషయంపై దృష్టి పెట్టాల్సిందిగా ఎమ్మెల్యే గద్దె రామ మోహన్ ఆదేశించారు.

డాక్టర్ వసుంధర మాట్లాడుతూ స్థానికంగా ఉన్న పార్కులో గంజాయి, ఇతర మత్తు పదార్థాలను తీసుకువచ్చి ఇక్కడ సేవించి పార్కు ఆవరణలో పడవేస్తున్నారన్నారు. స్థానికంగా ఉన్న వాచ్మెన్లను కూడా యువకులు బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. స్థానికంగా ఉన్న వారందరూ ఐక్యంగా ఉంటేనే ఎంతటి సమస్యనైనా పరిష్కరించుకోవచ్చునని అన్నారు. కాలనీలో నాటిన మొక్కలను స్థానికంగా ఉంటున్న వారు పరిరక్షించాలన్నారు. కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు మాట్లాడుతూ డివిజన్లోని పార్కుల పరిస్థితిని ఎమ్మెల్యే గద్దె రామ మోహన్ స్వయంగా పరిశీలించారన్నారు. పార్కులో ఉన్న సౌకర్యాలను మెరుగుపరచాలన్నారు. కొంచెం వర్షానికే రహదారులు జలమయంగా మారుతున్నాయన్నారు. కార్పొరేషన్లో అధికారంలో ఉన్న వైఎస్సార్సీపీ పాలకపక్షం అసమర్థత వల్లనే ఈ సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు.

# భూ కబ్జాలపై నిలదీస్తే కేసులు పెట్టారు...

- గ్రీవెన్స్‌లో బోరుమన్న జగన్ బాధితులు
- అర్జీలు స్వీకరించి, అండగా ఉంటామన్న మంత్రి నిమ్మల, ఎమ్మెల్సీ దువ్వరపు

మంగళగిరి, మహానాడు:

రాష్ట్రంలో ఐదేళ్లు ప్రజలు తమ గోడు చెప్పుకునేందుకు భయపడ్డారు. ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు, దాడులు జరిగాయి. అసమర్థ, అరాచక నిర్ణయాలతో విసుగుబోయిన జనం వైసీపీ ప్రభుత్వానికి కోలుకోలేని గట్టి దెబ్బ కొట్టారు. గత ప్రభుత్వ బాధితులకు న్యాయం చేసేందుకు మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో గ్రీవెన్స్ కార్యక్రమం జరుగుతోంది. అందులో భాగంగా శుక్రవారం రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్సీ దువ్వరపు రామారావు, టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు ప్రణవ్ గోపాల్ బాధితుల వద్ద నుంచి వినతులు స్వీకరించారు. ప్రజల వద్ద నుంచి వైసీపీ నేతలు చేసిన అక్రమాలపైనే ఎక్కువగా అర్జీలు వచ్చాయి.







గత పాల కుల భూ కబ్జాలు బాధితులు మంత్రి ముందు బోరుమన్నారు. వైసీపీ చేతిలో రాజకీయ కక్ష సాధింపులకు గురైన టీడీపీ కార్యకర్తలు మంత్రితో తమ బాధను చెప్పుకున్నారు. తమపై గత పాలకులు అక్రమ కేసులు బనాయించి వేధించారని గోడు విన్నవించుకున్నారు.

- పల్నాడు జిల్లా యడ్లపల్లి గ్రామం, ధనరాజుపల్లి కోటయ్య మూడ ఎకరల భూమిని జగన్ రెడ్డి ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే విడదల రజని మరిదైన గోపినాథ్ పేరునా రూ.25 లక్షలు కొన్నరు.. కాని ఇంతవరకు ఆ డబ్బును ఇవ్వకుండా వేధిస్తున్నారని గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు.
- నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం, దగదర్తి గ్రామంలో టీడీపీకి చెందిన వడ్డే పవన్ కుమార్ కుటుంబాన్ని వైసీపీ నేతలు కక్ష పూరితంగా అక్రమ కేసులు పెట్టి వేధించారిన, కాబట్టి న్యాయం చేయాలని అర్జీ పెట్టుకున్నారు.
- పల్నాడు జిల్లా బోల్లాపల్లి మండలం రావులాపురం గ్రామంలో 40 సంవత్సరాల నుంచి సాగుచేసుకోంటు వస్తున్న భుమిని ఆన్ సర్వే ల్యాండ్ అని చూపి వైసీపీ కార్యకర్తలు పొట్లపాటి హరిబాబు, కొత్తపల్లి మేసొబు, గంగదేవర వెంకటేశ్వర్లు అక్రమించి మాపై దాడి చేసి చంపటానికైన వెనుకాడమని దౌర్జన్యం చేస్తున్నారని వారి నుంచి రక్షన కల్పించాలని గ్రీవెన్స్ లో విజయ నిర్మల మరియు మేరీ అనే మహిళలు వేడుకున్నారు.
- ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట పట్టణంలో తెలుగుదేశానికి చెందిన కొప్పు పేదేశ్వరరావు అనే వికలాంగుడుపై గత పాలకులు రాజకీయ కక్ష సాధింపులు చేశారు. అతని వస్తున్న పింఛన్ను, తెల్ల రేషన్ కార్డును గత ప్రభుత్వం రద్దు చేసిందని ఫిర్యాదు చేశారు.
- గుంటూరు జిల్లా, పెద్ద కాకాని మండలం, నంబూరు గ్రామానికి చెందిన చెల్ల నాగదుర్గ కుటుంబం 2020లో షార్ట్ సర్క్యూట్ అవ్వడంతో ఇళ్లు దగ్ధమయ్యిందని, 4 సంవత్సరాల నుంచి గూడు కట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నామని, భర్త అనారోగ్యంతో బాధ పడుతున్నారని కన్నీరుమున్నీరైంది.
- అర్జీలు తీసుకువచ్చిన ప్రతీఒక్కరి సమస్యలను, బాధలను మంత్రి, ఎమ్మెల్సీ తెలుసుకున్నారు. వారి వద్ద నుంచి వినతులు స్వీకరించి సంబంధిత శాఖలకు పంపించారు. తప్పకుండా వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని నేతలు హామీ ఇచ్చారు.

# స్వచ్ఛమైన గాలి కోసం మొక్కలు నాటండి

- బిజెపి జిల్లా అధ్యక్షుడు వనమా నరేంద్ర

విజయవాడ, మహానాడు,

నేను మా అమ్మ పేరుతో మొక్క నాటాను అలాగే ప్రతి ఒక్కరూ వారి వారి ఇళ్ల దగ్గర గాని, వీధుల్లో గాని అమ్మ పేరుతో మొక్కను నాటండి అని నరేంద్రమోడీ మన్ కీ బాత్ లో ప్రస్తావించిన "మా కే నామ్ పే ఏక్ పెడ్" (అమ్మ పేరుతో ఒక మొక్క నాటడం) శుక్రవారం మహిళా మోర్చా అధ్యక్షురాలు నడ్డి నాగమల్లేశ్వరి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. కృష్ణనగర్ పార్కు ప్రాంగణం వద్ద మొక్కలు నాటారు. ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షుడు వనమా నరేంద్ర విచ్చేసి, మాట్లాడుతూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో ఆనందదాయకంగా ఉందని రేపటి భవిష్యత్తు తరాలకి స్వచ్ఛమైన గాలి అందజేయటానికి ఈ బృహత్తర కార్యక్రమం తోడ్పడుతుందన్నారు.

"వృక్షో రక్షిత రక్షితః" ఏ మొక్కల్ని అయితే ఈరోజు మనం పాతుతున్నామో అవి వృక్షాలుగా మారి రేపటి తరానికి అమోఘమైన ఫలాలను, ఆరోగ్యమైన జీవితాన్ని ఇవ్వాలని మనస్ఫూర్తిగా అభిలాషిస్తున్నానన్నారు. ఇలా మొక్కల్ని పాతటం వాటిని పరిరక్షించడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని కోరారు. మహిళామోర్చా జిల్లా అధ్యక్షురాలు నడ్డి నాగమల్లేశ్వరి



మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. మహిళా మోర్చా ఉపాధ్యక్షులు వాణి వెంకట్, జిల్లా కన్వీనర్ సుకన్య, కోలా రేణుకాదేవి, జిల్లా కార్యదర్శి సరోజినీ, మహిళామోర్చా ఉపాధ్యక్షులు మహాలక్ష్మి, సభ్యులు మణి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈదర శ్రీనివాసరెడ్డి, లీగల్ సెల్ కన్వీనర్ గూడూరు రాంబాబు, పబ్లిసిటీ అండ్ లిటరేచర్ రాష్ట్ర కన్వీనర్ పాలపాటి రవికుమార్, బిజెపి 2వ మండల అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్ గౌడ్, తిరుపతిరావు, బిజెపి రాష్ట్ర మీడియా కోకన్వీనర్ వెలగలేటి గంగాధర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పద్మనాభం, రాయుడు, పొన్నపల్లి సోమశేఖర్, మైలవరపు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

7

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 10, ఆగస్టు 2024


## నా తుపాకీకి లైసెన్స్ ఇవ్వండి!

- ఎస్పీకి దువ్వాడ దరఖాస్తు

టెక్కలి, మహానాడు:
నా దగ్గర తుపాకీ ఉంది. దానికి లైసెన్స్ ఇవ్వండి... అని వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ఎస్పీకి దరఖాస్తు చేసుకున్నారు. అసలు లైసెన్స్ లేకుండా గన్ కలిగి ఉండటం... The Arms Act 1959 ప్రకారం నేరం కాదా....? ఇక అసలు విషయంలోకి వెళ్తే... ఎస్పీ మహేందర్ రెడ్డికి ఈనెల ఏడోతేదీన దువ్వాడ దరఖాస్తు చేసుకున్నారు. తనకు కొంత మంది వ్యక్తుల నుంచి బెదిరింపు కాల్స్ వస్తున్నాయని, కొంత మంది తన ఇంటి వద్ద అనుమానంగా రెక్కీ నిర్వహిస్తున్నారని ఎస్పీకి ఫిర్యాదు చేశారు. తన వద్ద ఉన్న తుపాకీకి లైసెన్స్ మంజూరు చేయాలని కోరారు.


ఇదే విషయమై జులైలో కూడా టెక్కలి పోలీసులకు ఫిర్యాదు చేశారు.


హైదరాబాదులోని రాష్ట్ర ప్రభుత్వ శిక్షణ సంస్థ సెట్విన్ చైర్మన్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన N. గిరిధర్ రెడ్డిని రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, ఉత్తమ్ కుమార్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ సంస్థ ఎండి వేణుగోపాల్ పాల్గొన్నారు.


నెల్లూరు జిల్లా పర్యటనలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్. ఉషా సాహితీ పత్రికను ప్రదర్శిస్తున్న దృశ్యం. ఫోటోలో ఉషా సంపాదకులు శరత్ చంద్ర ఏఆర్. డి. విల్సన్

## మంత్రి నారాయణతో ఆనం దంపతులు భేటీ

- జడ్పీ సమావేశాలకు రావాలంటూ మంత్రికి ఆహ్వానం

నెల్లూరు, మహానాడు:
రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరుతో... జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, ఆనం విజయకుమార్‌రెడ్డిలు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నెల్లూరులోని నారాయణ నివాసంలో మంత్రి నారాయణను ఆనం దంపతులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. త్వరలో



జరగనున్న జడ్పీ సమావేశాలకు రావాలంటూ మంత్రిని ఆహ్వానించారు. జిల్లా పరిషత్ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఆనం అరుణమ్మ మంత్రితో సుదీర్ఘగంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల జియం భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

## 'వారధి'తో వికసిత ఏపీ కోసం ఏపీ బీజేపీ

- ఏపీ బీజేపీ ముఖ్య అధికారప్రతినిధి లంకా దినకర్

విజయవాడ, మహానాడు:
భారతీయ జనతా పార్టీ నుండి ప్రాతినిధ్యం వహించే కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రతి నెల రెండు రోజులు ముందస్తుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండి వివిధ రకాల ప్రజా సమస్యల పైన వినతులను స్వీకరించి వాటి పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమమే వారధి అని ఏపీ బీజేపీ ముఖ్య అధికారప్రతినిధి లంకా దినకర్ తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. ఆ వివరాలు... వారధిలో బీజేపీ రాష్ట్ర కేంద్ర కార్యాలయం అందుబాటులో ఉండే బీజేపీ ప్రజాప్రతినిధులు.. దగ్గుబాటి పురందేశ్వరి బీజేపీ ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలు -ప్రతి నెలలో మొదటి సోమవారం, మూడోవ సోమవారం. నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి శాసన సభ్యులు ప్రతి నెలలో నాలుగోవ సోమవారం, నాలుగోవ మంగళవారం. మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రతి నెలలో మొదటి మంగళవారం, మూడోవ మంగళవారం. సుజనా చౌదరి శాసన సభ్యులు ప్రతి నెలలో మొదటి బుధవారం, రెండొవ బుధవారం అందుబాటులో ఉంటారు. ఈశ్వర రావు శాసన సభ్యులు ప్రతి నెలలో మూడోవ బుధవారం, మూడోవ గురువారం. కామినేని శ్రీనివాస రావు శాసన సభ్యులు ప్రతి నెలలో మొదటి గురువారం, రెండోవ గురువారం. విష్ణు కుమార్ రాజు శాసన సభ్యులు - ప్రతి నెలలో నాలుగోవ బుధవారం, నాలుగోవ గురువారం. సీఎం రమేష్ ఎంపీ ప్రతి నెలలో మొదటి శుక్రవారం, రెండోవ శుక్రవారం. ఆది నారాయణ రెడ్డి శాసనసభ్యులు- ప్రతి నెలలో మూడోవ శుక్రవారం,మూడోవ శనివారం అందుబాటులో ఉంటారు. పార్థసారధి శాసన సభ్యులు - ప్రతి నెలలో నాలుగోవ శుక్రవారం,నాలుగోవ శనివారం. భూపతి రాజు శ్రీనివాస వర్మ కేంద్ర మంత్రి - ప్రతి నెలలో మొదటి శనివారం,రెండోవ శనివారం. సోము వీర్రాజు జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ - ప్రతి నెలలో రెండోవ సోమవారం, రెండోవ మంగళవారం.


ప్రధాని నరేంద్ర మోడీ ఎప్పుడు చెప్పే విధంగా జనతా జనార్దన్ అంటే ప్రజలే దేవుళ్ల అనే మాటను నిజం చేస్తూ ప్రజలకు అందుబాటుగా వారి వారి నియిజకవర్గాలతో పాటు, నెలకు రెండు రోజులు పార్టీ కార్యాలయంలో " వారధి" కార్యక్రమంలో భాగంగా ఉండాలని పార్టీ నిర్ణయించింది.

పార్టీ ప్రజాప్రతినిధులతో పాటు పార్టీ ముందుగా నిర్ణయించిన అధికారప్రతినిధులు మరియు పార్టీ పదాధి కారుల సమన్వయంతో కలిసి "వారధి" కార్యక్రమంను విజయవంతం చేస్తారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయ మూలధన వ్యయంతోనే వికసిత్ భరత్ - వికసిత్ ఏపీ సాధ్యం

ముగ్గురు ఐఏఎస్ విద్యార్థులు ఢిల్లీలో ఒక శిక్షణ అకాడమీలో ఆకస్మిక వరదనీరు ప్రవాహం వల్ల మరణం సంభవించిన సందర్భంగా ఢిల్లీ హైకోర్టు ఉచితలపైన ప్రభుత్వాలు చేసే వ్యయ పరిమితి అధికంగా ఉండడం వల్ల మౌలిక సదుపాయాల కల్పనలో విఫలం అవడం ఇటువంటి ప్రమాదాలకు దారి తీస్తుందని చేసిన వ్యాఖ్య అన్ని ప్రభుత్వాలు పరిగణనలోకి తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.

రాష్ట్రంలో కూడా రాష్ట్ర రహదారుల నిర్వహణ లోపం వల్ల 2019 - 24 మధ్య జరిగిన రోడ్డు ప్రమాదాలలో అనేకమందికి తీవ్రగాయాల అవటం, అందులో కొంతమంది ప్రాణాలు కోల్పోవడం చూశాం. ఇది కేవలం నాటి రాష్ట్ర ప్రభుత్వం అసమర్ధ పాలన



వల్లే జరిగింది అనే విషయం విదితమే. పోలవరం, వెలిగొండ, హంద్రీ నీవా, గాలేరు - నగరి, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి వంటి ప్రాజెక్టుల పురోగతి గత 5 సంవత్సరాలు జగన్ పాలనలో నిర్లక్ష్యం వల్ల ప్రజలకు త్రాగు నీరు, ప్రజలకు సాగు నీరు, పరిశ్రమలకు నీరు అందక ఇబ్బందులు ఎదురయ్యాయి.

2019 24 మధ్య రాష్ట్రంలో విశాఖ-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్, బెంగళూరు - చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ మరియు హైదరాబాద్ - బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ మూడు ఉన్న ఒక్క పారిశ్రామిక నోడును కూడా పూర్తి చేయాలని దౌర్భాగ్య స్థితి నాటి సీఎం జగన్ రాష్ట్రంలో నెల్కొల్పారు.

గ్రామపంచాయతీలు, నగర మున్సిపాలిటీల నిధులను సకాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వకపోవడం, అలాగే కేంద్ర నుండి ఆర్థిక సంఘం సిఫారసుతో వచ్చిన నిధులు కూడా ప్రక్కదో మళ్లించడం వల్ల రాష్ట్రంలో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో గ్రామ పట్టణ పాలక సంస్థలు విఫలమయ్యాయి. దీనికి ప్రధాన కారణం, జగన్ నేతృత్వంలోని వైకాపా ప్రభుత్వ నిధుల మళ్లింపు.

కేంద్ర ప్రభుత్వ నిధులు, మూలధనవ్యయం ద్వారా మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనతో ప్రజల జీవన ప్రమాణాలు పెరిగి స్థానిక, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ఆర్థిక పరిపుష్టికి ఉపయోగపడతాయి, కానీ ఆంధ్ర ప్రదేశ్‌లో గడచిన 5 సంవత్సరాలలో తద్విరుద్ధంగా కార్యక్రమాలు జరిగాయి కాబట్టే అప్పులు పెరిగి ప్రజలకు మరియు ప్రభుత్వానికి ఆదాయం వచ్చే ప్రాజెక్టులు లేకుండా పోయాయి.

గడచిన అయిదు సంవత్సరాలలో ప్రజల జీవన ప్రమాణాలు పెంచే లేదా సులభతర జీవనానికి అవసరమైన మరియు పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన లేదు. మూడేళ్ళుగా కేంద్ర ప్రభుత్వం మూలధన వ్యాయాన్ని రికార్డ్ స్థాయిలో పెంచుకుంటూ పోతూ వాస్తవ వ్యయం దానికి అనుగుణంగా చేస్తూన్న, మన రాష్ట్రంలో మాత్రం దానికి భిన్నంగా మూలధన వ్యయం బడ్జెట్ కేటాయింపుల్లో కనీసం 40% కూడా కేంద్ర బడ్జెట్ 2024 25 లో 11.11 లక్షల కోట్లతో వరుసగా మూడోసారి మూలధన వ్యయం కోసం అత్యధికంగా కేటాయింపులు జరిగాయి.

రాష్ట్రాలు మూలధన వ్యయాన్ని అధికంగా చేసే దిశగా ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వము వడ్డీ లేని దీర్ఘకాలిక రుణాలను 1.50 లక్షల కోట్లు కోట్లు వరకు కేటాయించడం గమనార్హం. మూలధన వ్యయ కేటాయింపు మరియు వడ్డీలేని రుణాలతో 15 లక్షల కోట్ల మూలధన వ్యయం ఈ ఆర్థిక సంవత్సరంలో జరిగే విధంగా కేంద్ర ప్రభుత్వం కార్యచరణను తీసుకుంది.

అంతకు ముందు రెండు సంవత్సరాలలో కూడా వరుసగా 10 లక్షల కోట్లు, 7.50 లక్షల కోట్లు కేటాయింపులు చేయడమే కాకుండా అంతకుముందు గడచిన రెండు సంవత్సరాలలో అదనంగా రాష్ట్రాలకు మూలధన వ్యయం కోసం వడ్డీలేని రుణాలు 1 లక్ష కోట్లు, 80 వేల కోట్లు కేంద్ర ప్రభుత్వం సమకూర్చడం జరిగింది.

మరోవంక ఆంధ్రప్రదేశ్‌లో 2014-2019 మధ్య మూలధన వ్యయం క్రింద 60 వేల కోట్ల రూపాయిలు అయితే, 2019 - 24 మధ్య జగన్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వంలో చేసిన వ్యయం కేవలం 25 వేల కోట్ల రూపాయలు మాత్రమే, అందులో 11 వేల కోటలకు పైగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన వడ్డీలేని దీర్ఘకాలిక రుణాలు కలుపుకొని చేసిన వ్యయం.

రాష్ట్ర బడ్జెట్ పరిమాణం 2019 - 24 మధ్య గత 5 సంవత్సరాలకన్న ముందుకన్నా రెట్టింపు అయిన కూడా మూలధన వ్యయంను భారీగా కోత విధించారు, వాస్తవానికి గడచిన అయిదు సంవత్సరాలలో కనీసం 1 లక్ష కోట్ల వరకు మూలధన వ్యయం ఖర్చు చేయాల్సింది, కేవలం 25 వేల కోట్లు మాత్రమే జగన్ ప్రభుత్వం ఖర్చు చేసినందున ఇరిగేషన్ ప్రాజెక్టులు కాలేదు, మౌలిక సదుపాయల కల్పనలేక రాష్ట్రం అభివృద్ధి ఆనవాళ్లు లేకుండా పోయి అప్పులు మిగిలాయి.

కేంద్ర ప్రభుత్వం ఆత్మనిర్భర్ భారత్ క్రింద మేక్ ఇన్ ఇండియా ప్రోత్సహించేందుకు కోసం ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్(పీఎల్ఐ) ప్రకటిస్తే కేవలం ఒకటి లేదా రెండు సంస్థలు మాత్రమే రాష్ట్రంలో పొందగలిగాయి, మరి ఆ సంస్థలు అంత భారీగా కేంద్రం నుండి ప్రోత్సాహకాలు అందుకునే అవకాశం ఉన్నప్పుడు తదనుగుణంగా లక్ష్యాలు ఎందుకు సాధించలేదో రాష్ట్ర ప్రభుత్వం సమీక్ష చెయ్యాలి. అలాగే, పీఎల్ఐ స్కీమ్ ఉన్నా రాష్ట్రంలో గత ఐదేళ్ళు పరిశ్రమలు ఎందుకు అనుకున్నంత స్థాయిలో రాలేదో సమీక్షించి పరిస్థితులు చక్కదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కోరుతున్నాం.

రాష్ట్రంలో వికసిత ఆంధ్ర లక్ష్యంగా పనిచేస్తున్న డబుల్ ఇంజన్ సర్కార్ ఆరు ఇరిగేషన్ ప్రాజెక్టులను ప్రాధాన్యత తీసుకోవడం, పారిశ్రామిక నోడులు అభివృద్ధికి అడుగులు వేయడం గమనిస్తే కేంద్ర ప్రభుత్వంతో సమన్వయంతో అవసరమైన మూలధన వ్యయం చేయడం ద్వారా వికసిత ఆంధ్రను వికసిత భారత్ లో భాగస్వామ్యం చేయడం తథ్యం, దీని కోసం ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్స్ ను వ్యూహాత్మకంగా రాష్ట్రం వినియోగించుకుని పారిశ్రామిక ప్రగతి సాధించాలని ఆకాంక్షిస్తున్నాం.

## కాకాణీ.. నీకు సిగ్గు శరం ఉన్నాయా?

- రైతుల కోసం మేము చాలా చేశాం.. మీరేం చేశారో చెప్పగలరా?
- కాకాణికి తెలిసింది ఒక్కటే దోచుకోవడం..అడ్డంగా దొరికిపోతే బూతులు తిట్టడం
- సోమిరెడ్డికి మేత అని ప్రచారం చేయడానికి సిగ్గుందా..?
- వైసీపీ హయాంలో పంచభూతాలను దోచేసి ఇప్పుడు దొంగే దొంగ..దొంగ అంటూ కేకలు పెడుతున్నాడు
- భూ అక్రమాలకు సర్వేపల్లి నియోజకవర్గాన్ని అడ్డాగా మార్చాడు
- పొదలకూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియాతో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

పొదలకూరు,మహానాడు:
వైసీపీ పాలనలో వ్యవసాయ, ఉద్యాన, ఇరిగేషన్ శాఖలను పడుకోబెట్టేశారు. నెల్లూరు జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు ఆ శాఖలకు మంత్రులుగా ప్రాతినిధ్యం వహించి నిర్వీర్యం చేశారు. 2014-19 మధ్యకాలంలో ఉద్యాన శాఖ పరిధిలో అమలు చేసే వివిధ స్కీముల ద్వారా జిల్లాలో రూ.371 కోట్లు ఖర్చుపెట్టాం.

అదే 2019-24 మధ్య కాలంలో కేవలం రూ.119 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టారు. అందులోనూ రూ.1.87 కోట్లను ఆ ప్రభుత్వం బకాయి పెట్టగా మా ప్రభుత్వం వచ్చాక మంత్రి అచ్చెన్నాయుడు రైతులకు రూ.1.57 కోట్లు విడుదల చేశారు.జిల్లాలో మళ్లీ ఇప్పుడు రూ.10 కోట్లు ఉద్యాన రైతుల కోసం ఖర్చుపెట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు.

వైసీపీ పాలనలో తోడేరు రెడ్డి మంత్రిగా వెలగబెట్టి ఉద్యాన రైతుల కోసం మేము ఖర్చుపెట్టిన దాంట్లో మూడో వంతు కూడా ఖర్చుపెట్టలేకపోయారు. సర్వేపల్లి నియోజకవర్గానికి సంబంధించి తీసుకుంటే 2014-15, 2018-19 మధ్యకాలంలో




36.74 కోట్లు ఖర్చు పెడితే, వైసీపీ హయాంలో రూ.18.73 కోట్లు ఖర్చు చేశారు.

సామాజిక సాగునీటి గుంతలకు మా ప్రభుత్వ హయాంలో రూ.70 వేలు నుంచి రూ.20 లక్షల వరకు ఉచితంగా ఇచ్చాం.. రైతుల కోసం ఎన్నో పథకాలు అమలు చేశాం.మంత్రిగా కాకాణి ఏనాడైనా ఇలా పథకాలు అమలు చేశారా.. కనీసం వాటి గురించి తెలుసా. ఎప్పుడైనా ఒక్క సమీక్ష పెట్టి ఏడ్చారా?

ఎంతసేపటికి కలెక్షన్లు లెకపెట్టుకోవడం..టోలు గేట్లలో దండుకోవడంతో సరిపెట్టుకున్నాడు..పదవుల కోసం కాకాలు పట్టడమే పనిగా పెట్టుకున్నాడు. మా ప్రభుత్వ హయాంలో రైతుల కోసం ఏమి చేశామో అధికారిక లెక్కలతో చెబుతున్నాం.. మీ హయాంలో ఏమి పొడిచారో చెప్పే దమ్ముందా?

గత ఏడాది మిచాంగ్ తుఫాన్ సంభవించి నిమ్మతోటల రైతులు భారీగా నష్టపోతే పరిహారాన్ని వైసీపీ వారికే పరిమితం చేశారు. రైతులను ఆదుకునే నష్టపరిహారం పంపిణీలోనూ రాజకీయాలు చేయడం వారికే చెల్లింది. కనీసం మానవత్వం లేకుండా వ్యవహరించారు.

మినీ ట్రాక్టర్, పవర్ టిల్లర్, తైవాన్ స్ప్రేయర్లు తదితర పరికరాలను 50 శాతం సబ్సిడీపై మా ప్రభుత్వ హయాంలో అందిస్తే వైసీపీ ప్రభుత్వంలో పూర్తిగా మూసేశారు. మా హయాంలో ఐదు ఎకరాల లోపు రైతులకు 90 శాతం సబ్సిడీతో సూక్షసేద్య పరికరాలు అందజేశాం. వైసీపీ పాలనలో రైతులకు ఏ వ్యవసాయ పరికరం అందకుండా చేశారు.

ఏ రోజైనా రైతుల కోసం మంత్రిగా అప్పటి సీఎం జగన్మోహన్ రెడ్డి గడప తొక్కాడా. కనీసం ఆ ధైర్యం ఉండి ఏడ్చిందా? ప్రజలకు సంబంధించిన ప్రతి అంశాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లే ధైర్యం నాకుంది. నిన్న జరిగిన పొలిట్ బ్యూరో సమావేశంలోనూ జిల్లాకు కృష్ణా జలాల తరలింపు గురించి మాట్లాడాను.

సమాజంలో అత్యంత దయనీయ స్థితిలో ఉన్న గిరిజనుల జీవితాల్లో మార్పు తీసుకొచ్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరాను. గతంలో నెల్లూరు ప్రాంతంలో గిరిజనుల కోసం ఐటీడీఏ సాధించిన విషయాన్ని గుర్తుచేశాను. ప్రజల కోసం మేము చేసినవి చెప్పేందుకు అనేకం ఉన్నాయి. కాకాణికి చెప్పుకోవడానికి ఉన్నది ఒక్కటే సవిటి కాలువల మీద విగ్రహాలు నిర్మించడం. చిట్టేపల్లిలో క్వార్ట్జ్ తవ్వకాలకు నిర్వహించిన ప్రజాభిప్రాయసేకరణపై మాట్లాడటానికి కాకాణికి సిగ్గుందా?వైసీపీ ప్రభుత్వంలో అన్నీ అనుమతులు ఇచ్చేశారు. మైనింగ్ శాఖ కూడా ఎన్వోసీ ఇచ్చేశాక ఇప్పుడు పర్యావరణ అనుమతుల కోసం పబ్లిక్ హియరింగ్ నిర్వహించారు. సోమిరెడ్డికి మేత అని వాట్సాప్ గ్రూపుల్లో పెట్టుకోవడానికి కొంచెం అంటే కొంచెం కూడా సిగ్గులేకుండా పోయింది.

వరదాపురం మైన్‌లో మైనింగ్ లీజు, పర్మిట్లు లేకుండానే కాకాణికి 68 ఎకరాలు మేత. మొగళ్లూరులో 50 ఎకరాలు మేత, పులికల్లులో మేత, ముదిగేడులో మేత, మరుపూరులో మేత. ఒక గ్రావెల్, ఒక మట్టి, ఒక ఇసుక, ఒక క్వార్ట్జ అనే తేడా లేకుండా సర్వం దోచేసి ఇప్పుడు సిగ్గు లేకుండా మాట్లాడుతున్నాడు. విరువూరులో ఒకరు సొంత అవసరాల కోసం రెండు ట్రాక్టర్లు ఇసుక తోలుకెళుతుంటే పోలీసులు పట్టుకున్నారు. మా ప్రభుత్వంలో పోలీసులకు స్వేచ్ఛ ఉంది.

మీ ప్రభుత్వ హయాంలో బరితెగించి తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలకు భారీ ఎత్తున ఇసుకను తరలించినా పట్టించుకున్న అధికారి లేడు.అధికారంలో ఉండగానే మాకు ముగ్గురు సిట్టింగ్ ఎమ్మెల్యేలను కాకాణి గిఫ్ట్‌గా పంపాడు.. ఎన్నికల్లో వైసీపీని జిల్లాలో జీరో చేశాడు.

సర్వేపల్లి, అక్కంపేట, రామదాసుకండ్రిగ, కొమ్మలపూడి... ఇలా చెప్పుకుంటే పోతే ప్రతి గ్రామంలోనూ భూఅక్రమాలే. అక్రమ మైనింగ్ దందాతో చెరువులు, రిజర్వాయర్లు రూపు కోల్పోయాయి. తిప్పలు, కొండలు లేచిపోయాయి. ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకోకపోతే మా నాయకులు తాట తీస్తారని కాకాణి గుర్తుంచుకోవాలి..

జనం గుండె చప్పుడు


# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | శనివారం 10, ఆగస్టు 2024

## మీ బాబాయి హత్య కేసులో ఫోన్‌డేటా, కాల్ లిస్ట్ సిబిఐకి, కోర్ట్‌కి ఇచ్చే ధైర్యం ఉందా?

● మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు



**గొల్లపూడి,మహానాడు:** జగన్ రెడ్డి మాట్లాడుతున్న మాటలు ఆయన మానసిక పరిస్థితికి అద్దం పడుతున్నాయి. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక జగన్ రెడ్డి పెడ బొబ్బలు పెడుతున్నాడు అసెంబ్లీలో మాట్లాడే ధైర్యం లేక తాడేపల్లి కొంపలో కూర్చుని మాట్లాడుతున్నాడు.

ప్రతిపక్ష హోదా కావాలని, సీఎం సెక్యూరిటీ కావాలని కోర్టులో కేసులు వేసిన జగన్ రెడ్డి నేడు రేపో ముఖ్యమంత్రి పదవి కావాలని వేసిన ఆశ్చర్య పడనవసరం లేదు ఈ రాష్ట్రానికి జగన్ వద్దు అని 11 సీట్లు ఇస్తే శవం ఎక్కడ కనపడ్డా వెళ్లి పేలాలు వేరుకొని జగన్ అయితే.. జగన్ అయితే అని గగ్గోలు పెడుతున్నాడు.

శాంతిభద్రతల పేరుతో 36 హత్యలని అవినీతి రోత పత్రికా.. సోషల్మీడియా వేదికగా అసత్య ప్రచారాలు చేస్తున్నాడు పెద్దిరెడ్డి పాపాలకు సాక్ష్యాలు లేకుండా చేయాలని మదనపల్లి ఫైల్స్ ఘటన జరిగింది.జగన్ తీసుకున్న అహంకారపు మూరపు నిర్ణయాల వల్ల రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ నేతలు జండా పీకేస్తున్నారు. మీ బాబాయి హత్య కేసులో ఫోన్ డేటా కాల్ లిస్ట్ సిబిఐ కి కోర్‌కి ఇచ్చే ధైర్యం ఉందా..?

## అవయవ దాతలకు సత్కారాలు అభినందనీయం

### దర్శి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



**దర్శి, మహానాడు:** బ్రెయిన్ డెత్ సంభవించిన అవయవ దాతల కిడ్నీ, లివర్, ఊపిరితిత్తులు, గుండె లాంటి అవయవాల మార్పిడితో వేలాది మందికి పునర్జన్మను అందిస్తున్న అవయవ దాతలను రాష్ట్ర ప్రభుత్వం సత్కారించాలని నిర్ణయించడం అభినంద నీయమని దర్శి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ఈ మేరకు ఆమె శుక్రవారం మీడియాతో మాట్లాడారు. జిల్లా కలెక్టర్ అవయవదాత ఫోటోతో వారు అందించిన అవయవాల వివరాలను పేర్కొంటూ పత్రికా ప్రకటన చేయాలని, అవయవదాతలకు స్ఫూర్తిని అందించే సందేశాన్ని ప్రచురింప చేయాలని పేర్కొనడం అభినందనీయమన్నారు. ప్రపంచంలో స్వీడన్, అమెరికా, జపాన్ లాంటి దేశాలలో అవయవ దానాలు అత్యధికంగా జరుగుతుంటే భారతదేశంలో ప్రతి 10 లక్షల మందిలో ఒక్కరే శరీర దానాన్ని చేస్తున్నారని వివరించారు. ప్రభుత్వం ప్రకటించిన సత్కారాలు, గౌరవాలతో మరింత మంది అవయవ-శరీర దానాలకు ముందుకు వస్తారని డాక్టర్ లక్ష్మీ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా

### - ఎస్పీ సతీష్ కుమార్

**గుంటూరు, మహానాడు:** జిల్లాలో సమస్యాత్మక ప్రాంతాలపై ఎస్పీ సతీష్ కుమార్ ప్రత్యేక నిఘా పెట్టారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు చేస్తున్నారు. తెల్లవారు జామున మొదలైన సెర్చ్



ఆపరేషన్.. 150 మంది పోలీస్ సిబ్బందితో గుంటూరు మిర్చి యార్డు సమీపంలో ఉన్న కొత్త కాలనిలో సాగిన సెర్చ్ ఆపరేషన్, పత్రాలు లేని 18 వాహనాలు సీజ్ చేశారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అనుమానిత వ్యక్తులపై నిఘా పెట్టినట్టు తెలిపారు. అసాంఘిక శక్తులు, నేరస్థులపై చట్టపరమైన చర్యలు తీసుకుని, సామాన్య ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడం జరుగుతోందన్నారు. ప్రజలు తమ సహకారాన్ని అందించాలని, సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, అనుమానాస్పద వ్యక్తులకు సంబంధించిన ఏదైనా సమచారాన్ని పోలీసులకు తెలపాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## అంబేద్కర్ స్మృతివనం ఘటన చరిత్రలో చీకటి రోజు

● మాజీ మంత్రి మెరుగు నాగార్జున, మాజీ ఎంపీ నందిగం సురేష్

**తాడేపల్లి,మహానాడు:** ఆంధ్రప్రదేశ్ చరిత్రలో గురువారం ఒక చీకటి రోజని మాజీమంత్రి మెరుగు నాగార్జున ఆవేదన వ్యక్తం చేశారు. విజయవాడ నడిబొడ్డున భారతదేశ భావితరాల దిక్సూచి, భారతరాజ్యంగా నిర్మాత, దేశం విచ్ఛిన్నం కాకుండా ఉండాలన్న తలంపుతో రాజ్యాంగాన్ని ప్రసాదించిన మహనీయునియొక్క శిలాఫలకాన్ని, విగ్రహాన్ని విధ్వంసం చేయడానికి పూనుకోవడాన్ని తీవ్రంగా ఖండించారు. స్వయంగా ప్రభుత్వమే దాడి ఘటనలో ఇన్వాల్స్ అయి చేయించడం దారుణమన్నారు.

బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ ఆంబేద్కర్ విగ్రహాన్ని విజయవాడలో ఏర్పాటు చేయడానికంటే ముందు అనేక ఘటనలు చోటుచేసుకున్నాయన్నారు.

చంద్రబాబు గతంలో సీఎంగా ఉన్నప్పుడు ఏపీలో అంబేద్కర్ విగ్రహం పెట్టండి అని అడిగినందుకు కేసులు పెట్టారని, ఎక్కడో ముళ్లపొదల్లో విగ్రహం పెడుతున్నారని చూడ్డానికి వెళ్తే కూడా కేసులు పెట్టారని నాగార్జున మండిపడ్డారు. ఇవాళ విజయవాడ నగరం నడిబొడ్డున బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టే స్థలాన్ని తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అప్పనంగా అమ్ముకుని వారి మనుషులకు అప్పగించాలని కుట్రలు చేస్తే దాని మీద ఎన్నో ఉద్యమాలు జరిగిన నేపథ్యాన్ని గుర్తు చేశారు.

ఈ విగ్రహానికి ఒక చరిత్ర ఉందని ఇదొక గొప్ప స్మారకమని కొనియాడారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఏర్పాటు చేసిన ఈ విగ్రహాన్ని చూసి తపించాలని, భావితరాలకు ఉపయోగం ఉంటుందన్న ఆలోచనతో ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తుచేశారు.

విగ్రహా కమిటీ ఛైర్మన్గా పనిచేసిన వ్యక్తిగా అంబేద్కర్ భావజాలం మీద వైయస్.జగన్మోహన్రెడ్డికి ఉన్న తపన, అకుంఠితమైన దీక్ష, పట్టుదల చూస్తే ఎవరికైనా



శెభాష్ అనిపిస్తుందని పేర్కొన్నారు. అలాంటి విగ్రహాన్ని లక్షలాది మంది సమక్షంలో ఆవిష్కరించుకున్నామన్నారు.

గవర్నర్ బంగ్లాతో పాటు విజయవాడ మున్సిపల్ కమిషనర్ గారి బంగ్లాకు కూతవేటు దూరంలో అత్యంత పటిష్టమైన భద్రత ఉన్న ప్రాంతంలో నెలకొల్పిన అంబేద్కర్ విగ్రహాంపై నిన్నరాత్రి దుండగులు, ప్రభుత్వ అనుమతి, అండదండలు, స్వయంగా ముఖ్యమంత్రి అండతో పలుగుతో దాడిచేయడం క్షమార్హం కాని నేరమని మండిపడ్డారు. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి అంబేద్కర్ భావజాలంపై ఉన్నటువంటి ఆలోనను ఈ చర్య తేటతెల్లం చేసింద న్నారు. మమ్మల్ని ఏం చేసినా, మేం ఏమైపోయినా బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మా పై ఉందన్నారు.

ఇలా వదిలేస్తే ఈ రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ విగ్రహాన్ని కూలదోసే అవకాశం లేకపోలేదని దానికి పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు వహించాలని డిమాండ్ చేశారు.

అంబేద్కర్ విగ్రహాలను ధ్వంసం చేస్తే విగ్రహం ఉండదని భయపెట్టాలని చూస్తూ.. విగ్రహాన్ని ఏర్పాటు చేసిన జగన్మోహన్ రెడ్డికి పేరు రాకూదని.. ఆయన పేరు ఉండకూడదని కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారని మండిపడ్డారు.ఇందులో ఇన్వాల్వ్ అయిన వారిపై బాధ్యత కలిగిన ప్రభుత్వంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

మరోవైపు ఈ ప్రభుత్వం, అధికారుల మీద మాకు నమ్మకం లేదని.. అంబేద్కర్ విగ్రహానికి కేంద్ర బలగాలతో రక్షణ కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.

హామీల అమలు చేయకుండా దాన్ని డైవర్ట్ చేయడానికి నందిగం సురేష్ ఇచ్చిన హామీలు అమలు చేయని కూటమి ప్రభుత్వం ఈ 60 రోజుల్లో హత్యలు, కిడ్నాప్లు, అత్యాచారాలు, కిడ్నాప్ల వంటి అకృత్యాలకు పాల్పడుతుందన్నారు. హామీల అమలు చేయడానికి కమిటీ వేస్తామని లోకేష్ చెబుతున్నారని.. హామీ ఇచ్చినప్పుడే ఆ కమిటీ వేసుంటే బాగుండేదని ఆయన ఎద్దేవా చేశారు. మరోవైపు సూపర్ సిక్స్ అమలు చేయాలంటే భయమేస్తు ందని చెప్పడం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు చేతకానితనం బయటపడిందన్నారు.

హామీల అమలు చేయకుండా దాన్ని డైవర్ట్ చేయడానికి దాడులు, అఘాయిత్యాలు చేస్తూనే ఇంకా కడుపు మంట చల్లారక ఏకంగా మహానుభావుడు బీఆర్ అంబేద్కర్ విగ్రహంపైన దాడికి దిగడంపై ఆయన తీవ్ర ఆక్షేపణ తెలిపారు.

## టీటీడీ ఉద్యోగులపై వేధింపులు మానుకోవాలి

● తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి డిమాండ్

**తిరుపతి, మహానాడు:** టీటీడీలో పని చేస్తున్న దాదాపు 50 మందికి పైగా ఇంజినీరింగ్, ఇతర శాఖల ఉద్యోగులకు స్టేట్ విజిలెన్స్ విభాగం షోకాజ్ నోటీసులు ఇవ్వడం దుర్మార్గమని తిరుపతి పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మద్దిల గురుమూర్తి అన్నారు. ఇది ఉద్యోగస్తుల్ని బెదిరించడమే అని ఆయన పేర్కొన్నారు. తక్షణం ఉద్యోగులపై వేధింపులు మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యోగులెవరూ ఆందోళన చెందొద్దని, మీ పార్లమెంట్ సభ్యుడిగా ఎల్లవేళలా అండగా వుంటానని ఆయన భరోసా ఇచ్చారు. టీటీడీ ఉన్నతాధికారులు, కూటమి ప్రభుత్వం ఉద్యోగుల వేధింపు విధానాల్ని మానుకోకపోతే పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్లడానికి కూడా వెనుకాడనని



ఆయన హెచ్చరించారు.

### ఎవరిపై కోపంతో ఎవర్ని వేధిస్తున్నారు?

రాజకీయంగా ప్రత్యర్థులమైన తమపై కోపంతో, ఉద్యోగుల్ని వేధించడం హేయం అని ఆయన అన్నారు. నెల రోజులుగా విజిలెన్స్ విభాగం టీటీడీలో అణువణువునా శోధించారన్నారు. అయినప్పటికీ కొండను తవ్వి ఎలుకను కూడా పట్టుకోలేకపోయారని ఆయన అన్నారు. ప్రభుత్వ పెద్దల మెప్పు కోసం విజిలెన్స్ అధికారులు టీటీడీ ఉద్యోగుల్ని అవమానించేలా, కించపరిచేలా నోటీసులు ఇచ్చారన్నారు. శ్రీవారి దర్శనానికి వచ్చే కోట్లాది మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, ప్రపంచంలోనే అత్యున్నత ప్రమాణాలతో నడుస్తున్న సంస్థ టీటీడీ అని అన్నారు. ఇందుకు కారణం ఉద్యోగుల నిబద్ధతే అని ఆయన ప్రశంసించారు.

కొత్త ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో అనూహ్యంగా వేధింపులను ఎదుర్కొంటున్న టీటీడీ ఉద్యోగులకు అండగా వుంటానని, ఎవరూ భయపడొద్దని ఆయన భరోసా ఇచ్చారు. ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఇప్పటికైనా టీటీడీ, ప్రభుత్వ తీరు మారకపోతే పార్లమెంట్‌లో గళమెత్తుతానని ఆయన హెచ్చరించారు.

## పథకాలు ఉచితమా? అనుచితమా?

**(మొదటిపేజీ తరువాయి..)**

ఎవరో కాదు. 50%గా ఉన్న అల్పాదాయ వర్గాలు, 40%గా ఉన్న మధ్యతరగతి జనులే. వారంతా. మీకు తెలియని, మనందరికీ తెలియని విషయం భారత్‌కు పన్నుల రూపంలో లభించే 97% ఆదాయం ఈ రెండు వర్గాలే చెల్లిస్తున్నాయి అంటే మీరు నమ్మగలుగుతారా ? ఇది ముమ్మాటికీ నిజం.

అది ఎలాగో చూద్దాం. అసలు ఎవరు ఈ దేశ సంపదను దోచుకునేదో కూడా తెలుసుకుందాం. కాబట్టి ఇప్పటి నుండి మీరు పేదలను చూసి ఈసడించుకోకండి. అసలు అన్ని దేశాలలో వ్యవస్థలు ఎలా నడిచాయో ముందు తెలుసుకోవాలి. రాచరికంలో రాజు చెప్పిందే ధర్మం. మంచో, చెడో వెంటనే తీర్పులు అమలయ్యేవి. తరువాత నియంతృత్వ ప్రభుత్వంలో అధ్యక్షుడు చెప్పిందే న్యాయం అయ్యింది.

అసలు విచారించకుండానే జనాలను మాయం చేయడం, అంతం చేయడం దీని లక్షణం. ధర్మ బద్దంగా శిక్షలు అమలు చేస్తే ఫలితాలు వేంటనే వస్తవి గానీ, నియంత నిదానంగా వ్యవస్థలను గుప్పెట బిగించి మొత్తం సమాజాన్ని నియంతృత్వంతో దోచు కుంటాడు. ప్రశ్నిస్తే అంతం చేస్తాడు. చరిత్రలో అందరూ నియంతలూ ఇలాగే వ్యవహరించారు.

ఇక ప్రజాస్వామ్యంలో ప్రజల చేత ప్రజల కొరకు.. ఎన్నికల ద్వారా.. ఎన్నుకోబడిన ప్రజా ప్రభుత్వాలే, నీతివంత మైన పాలన అందిస్తాయని, సంక్షేమ పథకాలు అందరికీ అందిస్తాయని భావిస్తారు. కానీ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని గొప్పగా చెప్పుకునే భారత్ పేదరికం ఎక్కువుగా ఉన్న ప్రపంచ దేశాలలో ఒకటి. భారత్‌లో 25 కోట్లకు పైగా జనాభా ఇంకా పేదరికంలోనే మగ్గుతున్నారని, దాదాపు 12% ప్రజలు ఇంకా దారిద్యరేఖకు దిగువనే జీవిస్తున్నారని 2023 నీతి ఆయోగ లెక్కలే చూపిస్తున్నాయి.

కానీ ఇంకా ఎక్కువగానే ఉండవచ్చునని ప్రజాసంఘాలు చెబుతున్నాయి. 80 కోట్ల కుటుంబాల ప్రజలు గరీబ్ కల్యాణ్ అన్న యోజన పథకం కింద ఉచిత రేషన్ నేటికీ అనుభవిస్తున్నారు. ఇటీవల ముగిసిన 18వ లోక్‌సభ ఎన్నికల్లో 93 % సభ్యులు అంటే 543లో 504 మంది కోటీశ్వరులేనట. బి.జె.పి 240 సభ్యుల్లో 227 మంది సభ్యులు, కాంగ్రెస్ నుండి 92 మంది కోటీశ్వరులట. బి.జె.పి కి మద్దతు ఇచ్చిన టి.డి.పి , జె.డి.యుల్లో చాలా మంది కోటీశ్వరులే.

2009లో లోక్‌సభ సభ్యుల్లో 315 మంది కోటీశ్వరులుంటే.. 2024 కు అది 504 కు చేరింది. 46 % లోక్ సభ సభ్యులు నేర చరితులు ఎన్నిక కాగా , అందులో బి.జె.పి నుండి 94 మంది, కాంగ్రెస్ నుండి 49 మంది క్రిమినల్ కేసులున్న వారు ఎన్నికైనారు. ఇందులో 15 మంది మహిళలపై అత్యాచారాలు చేసిన వారున్నారు. 2009లో 162 మంది ఎన్నికయితే 2024లో నేరచరితుల సంఖ్య 251 కు చేరింది. బ్యాంకు ఎగవేత దారులైన పారిశ్రామిక వేత్తలు, క్రిమినల్ నేరస్తులు, కోటేశ్వరులు, వ్యాపారస్తులు 90% పైగా వుంటే, వీరు చట్టాలు ఏ విధంగా రూపొందిస్తారు?

పేదల పట్ల వీరికి జాలి, దయ ఉంటాయా? అసలు చట్ట సభల్లో పాల్గొనే తీరిక, ఓపిక ఉంటాయా? తమ వ్యాపార వృద్ధి కోసం కార్పోరేట్ వ్యవస్థకు అనుకూలంగా చట్టాలు చేసుకోకుండా ఉంటారా? అందుకే ప్రభుత్వాలు కార్పోరేట్ సంస్థలకు 14 లక్షల కోట్ల రుణాలను రద్దు చేశాయి. ఇంకా చేస్తూనే వుంటాయి. మరి ప్రజాస్వామ్యంలో మంచి జరుగుతోందా ? చెడు జరుగుతోందా ?

ఈ లోక్ సభ సభ్యుల కార్పోరేట్ అనుకూల నిర్ణయాలు వల్ల భారత్‌లో సంపన్నులు, అతిపెద్ద సంపన్నులుగా మారుతున్నారని అంతర్జాతీయ సంస్థల లెక్కలు చెబుతున్నాయి. ఒక్క శాతం ధనవంతుల దగ్గర జాతీయ ఆదాయం దాదాపు 23 % వాటా వీరి వద్ద పోగుబడి వున్నదట. అదే వ్యక్తిగత సంపదకు వస్తే.. ఈ ఒక్క శాతం ధనవంతుల దగ్గర 40 % సంపద పోగుబడి వుంది. భారత జనాభాలో అల్పాదాయ వర్గాలు 50 % , మధ్యతరగతి వర్గాలు 40 % గా వుండగా , వీరి సంపద క్రమేపీ తగ్గిపోతూ , సంపన్నుల వద్దకు చేరిపోతోంది. ఇలాంటి విధానం ప్రపంచంలో ఏ దేశం లోనూ లేదని చెబుతున్నారు. 2017 జూలై 1 న జి.ఎస్.టి ( గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ ) తీసుకువచ్చారు. 64% జి.ఎస్.టి ఆదాయం 50% అల్పాదాయ పేదల నుండే వస్తోందని, 33% జి.ఎస్.టి 40 % గా ఉన్న మధ్య తరగతి ప్రజల నుండి లభిస్తోందని, కేవలం 3 % మాత్రమే 10%గా ఉన్న సంపన్నుల వద్ద నుండి వస్తోందని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి.

2012 - 23 మధ్య ఈ ఆర్థిక అసమానతలు విపరీతంగా పెరిగి ఒక్క శాతం అతి సంపన్నుల దగ్గర 40 % పైగా సంపద పోగుబడి ఉంది. జి.ఎస్.టి వల్ల పన్ను ఒక్కసారే చెల్లించడం వల్ల వినియోగదారునికి లాభం అని ప్రభుత్వం చెబుతోంది. పాత పన్నుల విధానం ప్రకారం ఉత్పత్తి వ్యయం 100 రూ.లు అనుకుంటే , లాభం 10 % , 12 % ఎక్సైజ్ , హోల్ సేల్ డీలర్ వద్ద 12.5% వాట్ వేయగా 138.6 అవుతుందని , అప్పుడు హోల్ సేల్ డీలర్ 10% లాభం కలిపితే 152.46 అవుతుంది.

అదే జి.ఎస్.టి అమలు చేస్తే 100+10+%gst 12% R% 123.2 అవుతుంది. హోల్ సేల్ లాభం 10 % కలిపితే 135.52 అవుతుంది. ఒక్కసారి టాక్స్ కట్టడం వల్ల ధర తగ్గుతుందని , ఇన్పుట్ టాక్స్ క్రెడిట్ చెల్లింపు వల్ల వ్యాపారికి లాభం ఉంటుందని , సరుకు రాష్ట్రాలకు వచ్చేడప్పుడు చెక్ పోస్ట్ ల వద్ద ఏ ఇబ్బందీ ఉండదని , స్థానికంగా ఏ ఇతర పన్నులు వసూలు చేయరాదని , ఈ విధానం అమలు వల్ల పన్ను ఎగవేత దారులను పట్టిస్తుందని, ఆదాయ, పన్నుల శాఖ తెలియజేస్తోంది.

ఏ నెలకు ఆ నెల జి.ఎస్.టి పన్నులు చెల్లించడం వల్ల అవకతవకలకు వీలుపడదని, ఒకవేళ తప్పుడు ఇన్వాయిస్ చూపిస్తే వెంటనే దొరికి పోతారని, అలా తప్పుడు ఇన్ వాయిస్ వల్ల 2023లో 13,175 కోట్ల ఆదాయం అదనంగా ప్రభుత్వానికి వచ్చిందని, 2024 లో అయితే ఈ మూడు నెలలకే 19,690 కోట్ల ఆదాయం వచ్చిందని ప్రభుత్వం చెబుతోంది. కొన్నింటికి ఎక్కువ పన్నులు విధిస్తారని, ఆన్ లైన్ గేమింగ్ లాంటి వాటిల్లో 20% పైగా పన్ను విధిస్తారని , అధిక పన్ను వేసే ఇలాంటి చోట్ల పన్ను ఎగవేసే అవకాశం ఉందనీ చెబుతున్నారు.

ఆ లోపాలను కూడా సరిదిద్దు వలసిన అవసరం ఉంది. పన్నులు ఎగవేస్తున్నారు అంటే ఎవరో సహకరిస్తున్నారు అని అర్థం. ప్రభుత్వానికి , పోలీస్ శాఖకు తెలియకుండా ఏదీ జరగదు. ఒకవేళ జరిగినా వారు వెంటనే గుర్తించగలరు. కానీ రాజకీయ నాయకులే అక్రమాలకు తెర లేపుతున్నారని , వాటికి ఉద్యోగులు సహకరిస్తారని ఆర్థిక విశ్లేషకులు చెబుతున్నారు.

భారత్ ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగినా ఉచిత రేషన్, ఉచిత పథకాలు ఇంకా అందుతూనే ఉన్నాయి. ఇంత చేసినా సంక్షేమ పథకాలకు చేసే ఖర్చు జాతీయ స్థూల ఉత్పత్తిలో 1.5 % మాత్రమే. అందుకే 190 దేశాల మానవ అభివృద్ధి సూచీలో భారత్ 132 స్థానంలో ఉన్నదని , అన్నిరకాల అత్యంత అసమానతలు ఉన్న 157 దేశాలలో భారత్ 95 స్థానంలో ఉన్నదని , ప్రజల ఆనందంగా గడిపే సూచీలో 153 దేశాలలో భారత్ 144 స్థానంలో ఉందని , దేశమంతా జీవనదులు పారే భారత్ లో తాగే నీటికి కూడా ఇబ్బందులు పడుతున్నారని , ఇబ్బందులను ఎదుర్కొనే 122 దేశాలను తీసుకుంటే భారత్ 120 స్థానంలో ఉన్నదని గణాంకాలు చెబుతున్నాయి.

దేశంలో ఉన్న పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు , వ్యవసాయం, భవన - రోడ్ల శ్రామికులు, సన్న - చిన్నకారు రైతులు అంతా 63 % పన్నులు కడుతున్నారని , ప్రభుత్వ - ప్రైవేటు ఉద్యోగులు, వ్యాపారులు, భూస్వామ్య రైతులు 34% పన్నులు కడుతున్నారని, ఎలా చూసుకున్నా అల్పాదాయ వర్గాలే పన్నులు అందరికంటే ఎక్కువ కడుతున్నారని కార్మిక , శ్రామిక నేతలు చెబుతున్నారు.

వారినే మనమంతా ఉచితాలకు ఎగబడుతున్నారు అని తిట్టు కుంటున్నాము. దోపిడీ చేస్తున్నది దోపిడీ చట్టాలను చట్ట సభల్లో ప్రవేశ పెట్టి, వాటిని అమలు చేసే రాజకీయ నాయకులు , రుణాలు - పన్నులు ఎగవేత దారులయిన సంపన్నులు మాత్రమే. అభివృద్ధి చెందిన దేశాల్లో కూడా విద్య , వైద్యం ఉచితంగానే అందిస్తారు. వృద్ధులకు పెన్షన్ సౌకర్యం ఉంటుంది. కమ్యూనిస్ట్ దేశాల్లో అయితే నివాసాలు కూడా ఉచితంగా అందిస్తారు. కానీ ఎక్కడా పని చెయ్యకుండా ఉచితంగా ఇవ్వరు.

ఆడా - మగా ఎవరైనా శ్రమ చేయవలసిందే. అక్కడికీ ఇక్కడికి తేడా ఏమిటంటే.. ఏ ప్రభుత్వం వచ్చినా అది మనం చెల్లించే ప్రజల పన్నుల ధనం అని గ్రహించాలి. అభివృద్ధి చెందిన దేశాల్లో ప్రభుత్వం-ప్రజలు బాధ్యతతో వ్యవహరిస్తారు. ఏ ప్రభుత్వం వచ్చినా సౌకర్యాలు అందరికీ నిబంధనల ప్రకారం అందించ వలసిందే. రాజకీయ ప్రమేయం అనేది ఉండదు.

కానీ భారత్ లో అందించే సేవలన్నీ తమ సొంత జేబుల్లో నుండి ఇస్తున్నట్లుగా , తమ బొమ్మలు వేసుకుని ఫోజులు కొడతారు మన రాజకీయ నాయకులు. పూర్తిగా ఏ పార్టీ అధికారం లోకి వస్తే, ఆ పార్టీ కనుసన్నల్లో పాలన నడుస్తుంది. పూర్తిగా పార్టీ స్వామ్యం తోనే దోపిడీ కొనసాగుతోంది. నిజమైన లబ్ధి దారులను ప్రజాస్వామ్యం పేరు చెప్పి హింసకు , పీడనకు గురిచేస్తున్నారు.

9
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | శనివారం 10, ఆగస్టు 2024

# సమగ్ర ప్రణాళికతో
# ఆదివాసీల్లో పేదరిక నిర్మూలన

(మొదటిపేజీ తరువాయి..)

వనరులు ఇచ్చి పేదరికం నుండి బయటకు తీసుకొస్తాం. మీ జివితాల్లో వెలుగులు రావాలని కోరుకుంటున్నానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.

విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఆదివాసీలు పండించే ఉత్పత్తులు, తయారు చేసే కళాకృతులను పరిశీలించారు. అరకు కాఫీని తాగారు.





స్వాతంత్రోద్యమంలో ఆదివాసీల పాత్ర, చరిత్రను తెలియజేసేలా రూపొందించిన ఫోటో ఎగ్జిబిషన్ ను తిలకించారు. ఆదివాసీ చీరను అడవి తల్లికి సమర్పించారు. అనంతరం ఆదివాసీలను ఉద్దేశించి సీఎం ప్రసంగించారు.

## డీఎస్సీ రాసే గిరిజన అభ్యర్థుల కోసం శిక్షణా కేంద్రాలు

'ఇటీవల 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించాం. డీఎస్సీకి పోటీ పడే గిరిజన అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ అందిస్తాం. గిరిజన విద్యార్థుల కోసం విశాఖ, విజయవాడ, తిరుపతిలో స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేస్తాం. ఆదివాసీల్లో అనేక కళలున్నాయి అరకు గిరిజన నృత్యం దేశంలోనే ప్రత్యేకమైంది. అనేక కళలున్న ఆదివాసీలు చాలా రంగాల్లో వెనకబడి ఉన్నారు. ప్రతి యేడాది ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నిర్వహించాలని ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో నిర్ణయించారు.

ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించాలని జీఓ నెంబర్ 123ను నాడు తెలుగుదేశం ప్రభుత్వంలోనే విడుదల చేసి నిర్వహించాం. కానీ గత ప్రభుత్వం ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించడం మానేసింది. మన దేవానికి రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము ఉన్నారు, ఆమెను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలి.





పాఠశాలలో ఉపాధ్యాయిరాలిగా పని చేస్తూ అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్రపతి అయ్యారంటే అదీ ఆదివాసీల్లో ఉండే ప్రతిభ. ఆదివాసీలు అనగానే శౌర్యం, ప్రతిభ, నైపుణ్యం కలిగి ఉంటారు. ప్రకృతిని ఆరాధిస్తారు. ఎగ్జిబిషన్ లో ఏకలవ్యుడి ఫోటోలు చూశాను.

గిరిజన కుటుంబంలో పుట్టాడు. విలువిద్యను అందించేందుకు గురువులు నిరాకరిస్తే పట్టుదలతో విద్యనభ్యసించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. అలాంటి వ్యక్తి గిరిజనుల్లో పుట్టుడం అదృష్టం. వ్యవసాయం, హస్తకళలు, నృత్యం, సంప్రదాయ ఆహారాలను గిరిజనులు పాటిస్తున్నారు. వాటిద్వారా అభివృద్ధికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. స్వాతంత్ర్యం పోరాటంలో ఆదివాసీలు పెద్దఎత్తున పోరాడారు.

బిర్సాముండా, తాత్యాబిల్, మన తెలుగువారైన కొమరం భీం లాంటి వాళ్లు బ్రిటిష్ వారి గుండెల్లో రైళ్లు పరిగెత్తించారు. అల్లూరి సీతారామరాజు మీ అండతోనే బ్రిటిష్ వారి ఆధిపత్యాన్ని అంతం చేయడానికి పోరాడి ప్రాణత్యాగం చేశారు. అందుకే దేశానికే ముద్దబిడ్డగా మిలిగిలారు. మీ త్యాగాలు, మీ మద్దతు జాతి మరవదు. దేశంలో 10.42 కోట్ల మంది గిరిజనులున్నారు. రాష్ట్రంలో 5.56 శాత మంది ఉన్నారు.' అని సీఎం వివరించారు.

## ఆదివాసీలు వెనకబాటుతనంపై సమగ్ర అధ్యయనం

'మీలో అనేక కట్టుబాట్లు ఉన్నాయి. మైదానంలో ఉండే వారి జీవన ప్రమాణాలు తక్కువగా ఉన్నాయి...ఏజన్సీలో ఉండే వారికి కనీసం రోడ్లు కూడా సరిగా లేవు. సమైఖ్య రాష్ట్రంలో చైతన్యం అనే కార్యక్రమం పెట్టి పెనుమార్పులకు శ్రీకారం చుట్టాం. మైదాన ప్రాంతాల్లో ఉండేవారి కంటే ఏజన్సీలో ఉండేవారికి వనరులు ఎక్కువ అందుబాటులో ఉంటాయి. అరకు కాఫీని ప్రమోట్ చేశాం. అభివృద్ధి చేయడానికి ఉన్న అవకాశాలను అందింపుచ్చుకున్నాం.

చాలామంది అర్గానిక్ ఆహార ఉత్పత్తులను పండిస్తున్నారు. ఎక్కడా దొరకని తేనె మన ప్రాంతాల్లో దొరుకుతోంది. కాఫీకి ప్రాధాన్యం ఇవ్వడమే కాకుండా వ్యాపారంలో ముందుకు తీసుకెళ్లడంతో పాటు సాగును ప్రోత్సహించాం. ప్యారిస్ లో కూడా ప్రస్తుతం అరకు కాఫీ అమ్ముతున్నారు. కొన్ని పెద్ద పత్రికలు కూడా అరకు కాఫీ గురించి రాస్తున్నాయి. వ్యవసాయంలో అరకు కాఫీ కూడా భాగమని కథనాలు రాస్తున్నాయి. ప్రధాని నరేంద్రమోడీ కూడా గతంలో అరకు కాఫీకి బ్రాండ్



అంబాసిడర్ గా ఉన్నారు.

ఆదివాసీల మహిళలు డ్వాక్రా సంఘాల్లో కూడా ఉన్నారు. పేద మహిళలను సంఘటిత శక్తిగా మార్చాలని నాడు ఆలోచించాను. మారుమూల ప్రాంతాల్లోని ఆడబిడ్డలు చేసే కుల, చేతివృత్తులను ప్రోత్సహించాం. మల్టీ గ్రెయిన్ బిస్కెట్ల తయారీని ప్రోత్సహించాం. ఏ పని చేసినా అనునిత్యం సాధన చేస్తూ నైపుణ్యం పెంచుకుంటే ఆదాయం వస్తుంది. కానీ ప్రభుత్వం నుండి ఆధారం లేకపోవడంతో దెబ్బతిన్నారు. ఆదివాసీలు ఎందుకు వెనకబడి ఉన్నారో అధ్యయనం చేస్తున్నా'నని అన్నారు.

## గత ప్రభుత్వం దుర్మార్గంగా
## 16 సంక్షేమ పథకాలు రద్దు చేసింది

'స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లైంది. చాలా వర్గాలు అభివృద్ధి చెంది ముందుకెళ్తున్నాయి. కానీ ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఆర్థికంగా వెనకబడి ఉన్నారు. ఆదివాసీల్లో పుట్టిన పిల్లలతో పాటు తల్లులు కూడా చనిపోతున్నారు. ఈ సంఖ్యను తగ్గించాలి. పిల్లల సంఖ్య తగ్గితే వృద్ధుల సంఖ్య పెరుగుతుంది. మన పిల్లలే మనకు ఆస్తి. వారిని బాగా చదివిస్తే మనం కష్టంలో ఉన్నప్పుడు చూసుకుంటారు.

దేశంలో తలసరి ఆదాయం రూ.1.72 లక్షలు ఉంటే ఏపీలో రూ. 2.20 లక్షలు ఉంది. కానీ ఆదివాసీల్లో రూ.1.20 లక్షలే ఉంది. పేదల జీవన ప్రమాణాలపై శ్రద్ధ పెడతాం. అన్ని విధాలా పైకి తీసుకొస్తాం. తెలుగుదేశం పార్టీ హయాంలో 16 పథకాలు తీసుకొచ్చాం. 199 గురుకులాలు తీసుకొచ్చాం. 2,705 విద్యాసంస్థల్లో ప్రస్తుతం 2,45,380 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు.

ఆదివాసీల్లో విద్యాభ్యాసం తక్కువగా ఉందని ఆలోచించిన ఎన్టీఆర్ ఏ ఊరిలో స్కూలు కావాలంటే ఆ ఊరిలోనే స్కూలు నిర్మించారు. గురుకుల పాఠశాలలు తీసుకొచ్చారు. గిరిజన






ప్రాంతాల్లో గిరిజనులే ఉపాధ్యాయులుగా ఉండాలని చెప్పిన వ్యక్తి ఎన్టీఆర్. మీ పిల్లల విద్య కోసం 2014-19లో రూ.450 కోట్లు ఖర్చు చేస్తే గత ప్రభుత్వం సగం కూడా ఖర్చు చేయలేదు. గిరిజన పిల్లలు అటవీ ప్రాంతాలకు పరిమితం కాకూడదని ఐఏఎస్, ఐఐఎంలలో చదవాలని శ్రద్ధ పెట్టాం.


సివిల్ సర్వీస్ కోచింగ్‌కు వెళ్లేందుకు 1000 మందికి రూ.13 కోట్లు ఖర్చు చేశాం. కానీ గత ప్రభుత్వం రూ.3 లక్షలు మాత్రమే ఖర్చు పెట్టి ముగ్గురికే ట్రైనింగ్ ఇచ్చింది. గిరిజనుల్లో ప్రతిభ ఉంది...దాన్ని సానబెట్టి బయటకు తీయాలి. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి విదేశాల్లో చదువుకునేందుకు రూ.15 లక్షల చొప్పున సాయం అందించి 55 మందిని విదేశాలకు పంపాం. దీనికోసం రూ.7.5 కోట్లు ఖర్చు పెట్టాం.

కానీ గత ప్రభుత్వం అంబేద్కర్ పేరు తొలగించి జగన్ పేరు పెట్టుకుని ఒక్కరికి మాత్రమే విదేశీ విద్యను అందించింది. బెస్ట్ అవైలబుల్ స్కూళ్లు, కార్పొరేట్ స్కూళ్లలో చదువించుకునేవారి కోసం ప్రభుత్వం నుండి ఫీజులు చెల్లించాం. గిరిపుత్రిక కింద 9,222 మంది గిరిజన యువతులకు రూ.56 కోట్లు పెళ్లికానుక అందించాం. దాన్ని కూడా గత ప్రభుత్వం నీరుగార్చింది. గిరిజనులు చనిపోతే రూ.5 లక్షలు ఆర్థిక సాయం బీమా ద్వారా అందించాం.

రహదారి సదుపాయం లేని ప్రాంతాల నుండి ఆసుపత్రులకు డోలీల్లో వెళ్తున్నారని గుర్తించి ఫీడర్ అంబులెన్సులు తీసుకొచ్చాం. కానీ గత ప్రభుత్వం వాటిని కూడా నిర్వీర్యం చేయడంతో మళ్లీ డోలీల్లో మోసుకొచ్చే పరిస్థితికి తీసుకొచ్చింది. డోలీల్లో తీసుకొచ్చే సమయంలో ప్రసవం అవుతున్నారంటే ఏంటి ఈ దౌర్భాగ్యం.? ఆధునిక యుగంలో ఉన్నాం...అయినా డోలీల్లో తీసుకొస్తున్నారంటే అందరూ బాధపడాలి. ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగితే మాతా,శిశు మరణాలు తగ్గుతాయి. సరైన పౌష్టికాహారం అందించేందుకు బాలింతలు, పిల్లలకు ఫుడ్ బాస్కెట్ ప్రవేశపెట్టాం.




దోమల బెడద నుండి తప్పించుకోవడానికి దోమ తెరలు అందించాం. ట్రైకార్ ద్వారా ఉపాధి, భూమి కొనుగోలుకు రూ.685 కోట్లు ఖర్చు చేశాం. గిరిజన ప్రాంతాల్లో మొబైల్ టవర్లు ఏర్పాటు చేశాం. మేము ఉచితంగా కరెంట్ ఇస్తే దాన్ని కూడా గత ప్రభుత్వం రద్దు చేశారు. బాక్సైట్ తవ్వకాలు నిలిపేస్తే లేట్ రైట్ పేరుతో తవ్వకాలు చేశారు' అని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు.



## లంబసింగిలో మ్యూజియం ఏర్పాటు

'ఆరోగ్య, ఆర్థికంతో పాటు కుటుంబానికి కావాల్సిన వసతులపై సమగ్ర విధానం తీసుకొస్తాం. ఇంకా విద్యుత్తు, మరుగుదొడ్లతో పాటు తాగునీరు లేని గ్రామాలున్నాయి. ఈ గ్రామాల్లో ప్రతి ఇంటికీ కనీస అవసరాలు కల్పిస్తాం. గిరిజన వాడల్లో రోడ్లు, వీధి దీపాలు ఏర్పాటు చేస్తాం. పాఠశాలకు పిల్లలందరూ వెళ్తున్నారో లేదో కూడా సమీక్ష చేస్తాం. గ్రామంలోని వనరులు ఉపయోగించి ఆదాయం పెంచే మార్గం చూపిస్తాం. ట్రైకార్ ద్వారా రుణాలు ఇస్తాం. 2014-19 మధ్య ఇచ్చినట్లుగానే ఇన్నోవా కార్లు అందిస్తాం. గతంలో 80 స్కూళ్లను





రెసిడెన్సియల్ స్కూళ్లుగా మార్చాం...వాటి కోసం కొత్త భవనాలు నిర్మిస్తాం.

గిరిజనుల్లోని సమరయోధుల త్యాగాలను తెలియజేసేందుకు లంబసింగిలో మ్యూజియం ఏర్పాటు చేస్తాం. గ్రామ సచివాలయాల్లో పని చేసే ఏఎన్ఎంలను ట్రైబల్ వెల్ఫేర్ స్కూళ్లలో పెట్టి పిల్లల ఆరోగ్యాన్ని పరీక్షించేలా చేస్తాం. దేశంతో పాటు, ప్రపంచంలోని ముఖ్య నగరాల్లో అరకు కాఫీని ప్రమోట్ చేసి మరింత గుర్తింపు తీసుకొస్తాం. అరకు కాఫీ నాణ్యతను పెంపొందిస్తాం. వాణిజ్య పంటల కంటే కాఫీ పంటకు ఆదాయం అధికంగా వచ్చేలా చేస్తాం. మీరు పండించే ఆర్గానిక్ పంటల ఉత్పత్తులకు మార్కెట్ సదుపాయం కల్పిస్తాం.

తయారు చేసే వస్తువులను ఓఎన్డీసీ ఫ్లాట్ ఫాం ద్వారా వినియోగదారులకు నేరుగా వినియోగించేలా చేస్తాం. జీవో నంబర్ 3 నాకు బాగా గుర్తు ఉంది...నేనే తీసుకొచ్చా. విశాఖలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీకి ఉపఎన్నికలు ఉండటం వల్ల మాట్లాడలేకపోతున్నా...మీ పిల్లల భవిష్యత్తుకు ఏం చేయాలో అదంతా చేస్తా. సీతంపేట ఐటీడీఏలో రూ.7 కోట్లతో సమగ్ర పసుపు ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తాం. ఎన్టీఆర్ అడ్వంచర్ పార్క్ ను రూ.2.54 కోట్లతో అభివృద్ధి చేస్తాం. పార్వతీపురం ఐటీడీఏ కొమరాడ మండలంలోని పూర్ణపాడు-లాబేసు గ్రామాల మధ్య నాగావళి నదిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మిస్తాం. చింతూరు ఐటీడీఏ పరిధిలో 11 ఎత్తిపోతల పథకాలను రూ.2.5 కోట్లతో నిర్మిస్తాం.

పాడేరులో మెడికల్ కళాశాలను రూ.500 కోట్లు ఖర్చు చేసి పూర్తి చేస్తాం. 418 ఏకోపాధ్యాయ పాఠశాలలకు రూ.50 కోట్లతో భవనాలు పూర్తి చేస్తాం. అల్లూరి సీతారామరాజు మన్యం జిల్లాలో ప్రధాన కేంద్రంలో మూడు ప్రధాన రహదారుల కారిడార్ ను రూ.50 కోట్లతో పూర్తి చేస్తాం. పాడేరు ఏజన్సీలో రూ.10 కోట్లతో పర్యాటకాన్ని అభివృద్ధి చేస్తాం. 2,191 గిరిజన గ్రామాలకు త్వరలో రోడ్డు మార్గాలు నిర్మిస్తాం. 16,816 గిరిజన నివాస ప్రాంతాలకు తాగునీరు లేదు, ఆ ప్రాంతాలకు కుళాయి ద్వారా నీళ్లు అందిస్తాం.' అని సీఎం హామీల వర్షం కురిపించారు.

## మీ భూములు దోచుకునేందుకు గత ప్రభుత్వం తెచ్చిన చట్టాన్ని రద్దు చేశాం

'ఆదివాసీ దినోత్సవం సందర్భంగా మీకు శుభాకాంక్షలు తెలపడమే కాదు...నిర్దిష్ట ప్రణాలికతో అభివృద్ధి చేస్తాం. అరకు పార్లమెంట్ పరిధిలో 5 స్థానాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించారు. మంచి పనులు జరగాలంటే ఆలోచనా విధానం కూడా మారాలి. మొన్నటి ఎన్నికల్లో సుడిగాలి వచ్చింది...ఆ సుడిగాలిలో తిరిగి రానంతగా జగన్ కొట్టుకుపోయారు. దీనికి కారణం అవినీతి, దోపిడీ, పేదల పొట్టకొట్టే పాలకులు ఉండటమే.

ఇక్కడుండే వారిని అడుగుతున్నా....గత ప్రభుత్వంలో ఎవరికైనా న్యాయం జరిగిందా.? మీకు ఒక్క రుణమైనా ఇచ్చిందా.? మీ పిల్లల భవిష్యత్తు ను నిర్వీర్యం చేశారు. గిరిజనులపై దౌర్జన్యాలు చేసి కేసులు పెట్టారు. అందుకే నిశ్శబ్ధ విప్లవం వచ్చి ఎవరూ ఊహించని విధంగా 93 శాతం స్థానాలు కూటమికి వచ్చాయి. మీరు అనేక కష్టాలు అనుభవించారు. వైసీపీ ప్రభుత్వం రూ.10 లక్షల కోట్లు అప్పులు చేసింది..వాటికి ప్రతి నెలా వడ్డీలు కట్టాలి. ఇప్పటికే కొన్ని పథకాలు అమలు చేస్తున్నాం.ద

ఎన్నికల ముందు చెప్పిన విధంగానే పింఛను రూ.3 వేల నుండి రూ.4 వేలకు పెంచి పెద్దకొడుకుగా ఉన్నా. వాలంటీర్ల లేకుంటే పింఛన్లు ఇవ్వలేరని చెప్పి 35 మంది వృద్ధుల ప్రాణాలు తీశారు. కానీ మనం ఒక్కరోజులోనే 97 శాతం మందికి పింఛన్లు అందించాం. అసాధ్యాన్ని సుసాధ్యం చేసే శక్తి తెలుగుదేశం పార్టీకి ఉంది. ఆగస్టు 15న అన్నా క్యాంటీన్లు ప్రారంభిస్తున్నాం. రానున్న రోజుల్లో గిరిజన ప్రాంతాల్లోని అన్ని మండలాల్లో అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేస్తాం.

ల్యాండ్ టైట్లింగ్ యాక్టు ద్వారా మీ భూములను దోచుకోవాలని చూశారు. అందుకే ఆ చట్టాన్ని రద్దు చేశాం.' అని సీఎం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖా మంత్రి గుమ్మడి సంధ్యారాణి, ఎమ్మెల్యేలు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 10, ఆగస్టు 2024



# అప్పు చెల్లించకుండా పోలీసు అధికారి బెదిరిస్తున్నారు

## 23వ రోజు మంత్రి లోకేష్ 'ప్రజాదర్బార్'కు విన్నపాల వెల్లువ

## సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి హామీ

**అమరావతి, మహానాడు:**

ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తున్న విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ "ప్రజాదర్బార్" కు విన్నపాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఉండవల్లిలోని నివాసంలో 23వ రోజు "ప్రజాదర్బార్" కు మంగళగిరితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తులను స్వీకరించిన మంత్రి.. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయా సమస్యలను శాఖలవారీగా విభజించి పరిష్కరించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

### వైసీపీ అండతో అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు

సత్యసాయి జిల్లా ధర్మవరానికి చెందిన సాకే కుల్లాయప్ప మంత్రి నారా లోకేష్‌ను కలిశారు. గత వైసీపీ ప్రభుత్వ అండతో ఆర్టీసీ కండక్టర్‌గా పనిచేసే ఎమ్ఎస్ రమణప్ప తనపై అక్రమ కేసులు నమోదు చేయించి వేధిస్తున్నారని ఫిర్యాదు చేశారు. అధికారులకు చెప్పినా పట్టించుకోలేదని వాపోయారు. అతడి నుంచి ప్రాణహాని ఉందని, విచారణ చేసి తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని సెకండరీ హెల్త్ డైరెక్టరేట్ లో పనిచేస్తున్న 203 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని సిబ్బంది మంత్రి నారా లోకేష్ ను కలిసి కోరారు. ఏపీ సమగ్ర శిక్ష సొసైటీలో ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ విభాగంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల విద్యాభివృద్ధి కోసం కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న 1350 మంది ఐఈఆర్పీలను విద్యాశాఖలో విలీనం చేసి క్రమబద్ధీకరించాలని ఏపీ భవిత స్పెషల్ ఎడ్యుకేటర్ ఫెడరేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. తమ కుమారుడికి కొడగెహళ్లి ఏపీఆర్ఎస్ పాఠశాలలో ఐదో తరగతి సీటు కల్పించాలని సత్యసాయి జిల్లా ఉప్పెడిపల్లికి చెందిన బి.వెంకటేష్ కోరారు. పుట్టుకతో దివ్యాంగుడైన తాను డిగ్రీ వరకు చదివానని, ఉద్యోగం కల్పించాలని తూర్పుగోదావరి జిల్లా దేచర్లకు చెందిన వెలగాల వెంకటేష్ విజ్ఞప్తి చేశారు. పుట్టుకతో అంధుడినైన తనకు గత వైసీపీ ప్రభుత్వం దివ్యాంగ పెన్షన్ తొలగించిందని, తిరిగి పునరుద్ధరించాలని మాచర్లకు చెందిన ఎమ్.కొండలరావు కోరారు.

### అప్పు చెల్లించకుండా పోలీసు అధికారి బెదిరిస్తున్నారు

తమ వద్ద 8 ఏళ్ల క్రితం రూ.5 లక్షల అప్పు తీసుకున్న పోలీసు అధికారి తిరిగి చెల్లించకుండా బెదిరిస్తున్నారని గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు మండలం కర్నూతలకు చెందిన మిక్కిలి మరియమ్మ మంత్రి నారా లోకేష్ ను కలిసి కన్నీటిపర్యంతమయ్యారు. గతంలో అసెంబ్లీ చీఫ్ మార్షల్ సెక్యూరిటీ ఏఎస్పీగా పనిచేసిన తియోఫిలాస్ కు పొలం తాకట్టుపెట్టి అప్పు ఇచ్చాం. ఇంతవరకు చెల్లించలేదు. జగన్ రెడ్డి పేరు చెప్పి బెదిరిస్తున్నారు. ఈ విషయంపై 2022లో డీజీపీకి ఫిర్యాదు చేయడం జరిగిందని, ఎలాంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు. భర్త లేని తనకు పొలమే జీవనాధారం అని, విచారణ జరిపి తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

### సీఎం రిలీఫ్ ఫండ్‌తో ఆదుకోండి

బుర్రకథల ద్వారా ప్రజలను చైతన్యపరచిన తనకు కళాకారుల పెన్షన్ అందించి ఆదుకోవాలని మంగళగిరి నియోజకవర్గం నవులూరుకు చెందిన షేక్ షంషున్నీసా విజ్ఞప్తి చేశారు. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న తనకు జీవనాధారం లేదని, విజయవాడ రైతు బజార్ లో జీవనోపాధి కల్పించి ఆదుకోవాలని కుంచనపల్లికి చెందిన సాగి చంద్రశేఖర్ రావు కోరారు.

రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయానని, అద్దె ఇంట్లో జీవనం సాగిస్తున్న తనకు ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని తాడేపల్లికి చెందిన పి.వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. అనారోగ్యానికి గురై తమ తల్లిదండ్రులు స్వర్గస్థులయ్యారని, తాము నలుగురం ఆడపిల్లలమని, ఏ ఆధారం లేని తమకు ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని మంగళగిరి 20వ వార్డుకు చెందిన శ్రీదేవి, వెంకటలక్ష్మి, శిరీష, నాగప్రియ కోరారు. బ్లడ్ క్యాన్సర్ తో చికిత్స పొందుతున్న తన 11 ఏళ్ల కుమార్తెకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద వైద్య సాయం అందించాలని ఉండవల్లికి చెందిన మేకల ఆదినారాయణ విజ్ఞప్తి చేశారు. ఆయా విన్నపాలను పరిశీలించి పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.























11
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | శనివారం 10, ఆగస్టు 2024

## ఘనంగా నందమూరి బాలకృష్ణ

# స్వర్ణోత్సవ వేడుకల కర్టన్ రైజర్

కనీవినీ ఎరుగని రీతిలో టాలీవుడ్‌లో ఒక హీరో 50 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకోవడం గొప్ప విషయం. 'తాతమ్మ కల' చిత్రంతో తెరంగేట్రం చేసిన నందమూరి బాలకృష్ణ నటుడిగా 50 ఏళ్లు పూర్తి చేసుకుంటున్నారు. ప్రస్తుతం బాబీ దర్శకత్వంలో 108వ సినిమా చేస్తున్నారు. బాలకృష్ణ 50 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న శుభతరుణంలో ఆయన స్వర్ణోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు తెలుగు చలన చిత్ర పరిశ్రమ భారీగా సన్నాహాలు చేస్తోంది.

సెప్టెంబర్ 1న జరగబోయే వేడుక వివరాలను వెల్లడించేందుకు బుధవారం ఎఫ్ఎన్‌సీసీలో కర్టన్ రైజర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంతోమంది అతిరథమహారథులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో నందమూరి రామకృష్ణ, నందమూరి మోహనకృష్ణ ఇద్దరూ స్వర్ణోత్సవ వేడుకల పోస్టర్‌ను లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో నందమూరి మోహనకృష్ణ మాట్లాడుతూ.."మా తమ్ముడు బాలకృష్ణ నటుడిగా 50 ఏళ్లు పూర్తి చేసుకోవడం నిజంగా గొప్ప విషయం.





# 'డబుల్ ఇస్మార్ట్'

## ఆడియన్స్‌ని చాలా ఎంటర్‌టైన్ చేస్తుంది

డైనమిక్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, ఉస్తాద్ రామ్ పోతినేని హైలీ యాంటిసిపేటెడ్ పాన్ ఇండియా మూవీ 'డబుల్ ఇస్మార్ట్' థియేట్రికల్ రిలీజ్ కౌంట్ డౌన్ ప్రారంభమైంది. సెన్సేషనల్ ప్రమోషనల్ కంటెంట్ తో నేషనల్ వైడ్ గా హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తున్న ఈ మూవీ ఆగస్ట్ 15న ప్రేక్షకుల ముందుకు రానుంది. బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ ఈ మూవీ పవర్ ఫుల్ రోల్ పోషిస్తున్నారు. కావ్య థాపర్ హీరోయిన్. బిగ్ బుల్ అనే స్పెషల్ సాంగ్ లాంచ్ చేశారు మేకర్స్. పూరి జగన్నాథ్ తన విలన్‌లను పవర్‌ఫుల్ క్యారెక్టర్స్‌ని ప్రెజెంట్ చేయడంలో స్పెషలిస్ట్.

ఇప్పుడు ఆయన డబుల్ ఇస్మార్ట్‌లో మెయిన్ విలన్‌పై ఒక పాటను ఇంక్లూడ్ చేశారు. బిగ్ బుల్ క్యారెక్టర్‌ని సంజయ్ దత్ పోషించారు. మణి శర్మ కంపోజ్ చేసిన "బిగ్ బుల్" విజువల్, మ్యూజికల్‌గా పవర్ ఫుల్ నెంబర్. హై ఎనర్జీ, పండుగ వాతావరణంలో సెట్ చేయబడిన ఈ పాట, కావ్య థాపర్ గ్లామర్ టచ్ యాడ్ చేసింది, సినిమాలోని కీలక పాత్రలను ఒకచోట చేర్చింది. వారి పెర్ఫార్మెన్స్ డ్యాన్స్ ఫ్లోర్‌ను ఆదరగొడుతోంది. భాస్కరభట్ల రవి కుమార్ సాహిత్యం బిగ్ బుల్‌పాత్ర ఎసెన్స్‌ని ప్రజెంట్ చేస్తోంది.
పృధ్వీ చం,సంజన కల్మంజే వోకల్స్ ట్రాక్‌కి మరింత





## ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్

# భారీ బడ్జెట్ యాక్షన్ చిత్రం ప్రారంభం

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్‌కు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆదరణ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. క్రేజీ ప్రాజెక్ట్స్‌తో అందరి దృష్టిని ఆకర్షిస్తోన్న ఈ స్టార్ హీరో ఇప్పుడు బ్లాక్ బస్టర్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో భారీ పాన్ ఇండియా మూవీని చేస్తున్నారు. కెజియఫ్, సలార్ చిత్రాల తర్వాత నీల్ డైరెక్షన్‌లో తెరకెక్కుతోన్న ఈ మూవీకి ఎన్టీఆర్ నీల్ అనే వర్కింగ్ టైటిల్‌ను పెట్టారు. ఎప్పుడో అధికారికంగా ప్రకటించిన ఈ చిత్రం ఎప్పుడెప్పుడు మొదలవుతుందా అని ఫ్యాన్స్ సహా ప్రేక్షకులు ఎదురు చూడసాగారు. అందరి ఆశలను నిజం చేస్తూ శుక్రవారం ఈ చిత్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు.

హైదరాబాద్‌లో ఈ మూవీ పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ అతని కుటుంబ సభ్యులతో పాటు డైరెక్టర్ ప్రశాంత్ నీల్, పలువురు సినీ ప్రములు హాజరయ్యారు. అభిమానులకు ఆనందాన్నిచ్చేలా 'ఎన్టీఆర్ నీల్' ప్రాజెక్ట్‌ను జనవరి 9, 2026లో విడుదల చేస్తున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్ కానుంది.

బ్లాక్ బస్టర్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్స్‌తో మెప్పించిన దర్శకుడు ప్రశాంత్ నీల్ ఇప్పుడు ఎన్టీఆర్ వంటి మ్యాన్ ఆఫ్ మాసెస్‌ను నెక్ట్స్ రేంజ్లో ప్రొజెక్ట్ చేస్తారనటంలో సందేహం లేదు. ఈ విషయం ఫ్యాన్స్‌లో మరింత ఆసక్తిని పెంపొందిస్తోంది. ఇండియన్ సినీ హిస్టరీ ఈ మూవీ సరికొత్త రికార్డులను క్రియేట్ చేస్తుందని అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

ప్రతిష్టాత్మకమైన నిర్మాణ సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్స్‌పై ఈ సినిమా రూపొందనుంది. ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబో మూవీ అంటే అభిమానుల్లో, ప్రేక్షకుల్లో ఎలాంటి అంచనాలుంటాయో, ఆ ఎక్స్‌పెక్టేషన్స్‌ను మించేలా ఎన్టీఆర్‌నీల్ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మించి, కెజియఫ్ తరహా ఓ సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందించనున్నారు మేకర్స్. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్స్‌పై నందమూరి కళ్యాణ్ రామ్, నవీన్ ఎర్నేని, రవి శంకర్ ఎలమంచిలి, హరికృష్ణ కొసరాజు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. భువన్ గౌడ సినిమాటోగ్రఫీ అందిస్తోన్న ఈ చిత్రానికి రవి బస్రూర్ సంగీతాన్ని అందిస్తున్నారు. చలపతి ప్రొడక్షన్ డిజైనర్‌గా వర్క్ చేస్తున్న ఈ భారీ చిత్రం కోసం స్టార్ యాక్టర్స్, నటీనటులు సిద్ధమవుతున్నారు.




# ది డీల్ పోస్టర్ ఆవిష్కరణ

డిజిక్వెస్ట్, సిటిడెల్ క్రియేషన్స్ బ్యానర్లో.. డాక్టర్ అనితారవు సమర్పణలో రూపొందిన పద్మారమాకాంతరావు, కొల్వి రామకృష్ణ నిర్మాతలుగా వ్యవహరించినన "ది డీల్" సినిమా పోస్టర్ ను హైదరాబాద్ లోని ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ హాల్ లో ఆవిష్కరించారు. ఈ కార్యకరమానికి ముఖ్య అతిథిగా హాజరైన రిటైర్డ్ ఐఏఎస్ డాక్టర్ కేవి రమణాచారి సినిమా పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నటన, దర్శకత్వంపై మంచి అవగాహన ఉన్న హను కోట్ల ది డీల్ సినిమాతో మన ముందుకు రావడం సంతోషకరమని అన్నారు. సస్పెన్స్ థ్రిల్లర్‌గా వస్తున్న ఈ సినిమా మంచి విజయం సాధించాలని ఆకాంక్షించారు. తెలుగు సినీ రంగంలో అడుగు పెడుతున్న దర్శకుడు హను కోట్లకు అభినందనలు తెలిపారు. సినిమా కథానాయకుడు, దర్శకుడు హను కోట్ల మాట్లాడుతూ.. రంగస్థలం నుండి సినిమా వైపు అడుగులు వేస్తున్నాను ప్రేక్షకులు ఆశీర్వదించాలని కోరారు. ఒక డిఫరంట్ స్టోరీతో మీ ముందుకు వస్తున్నానన్నారు. డిజిక్వెస్ట్ ఇండియా లిమిటెడ్ ఎమ్.డి. కె.బాసి రెడ్డి మాట్లాడుతూ.. డీల్ సినిమా చూశాను చాలా బాగా వచ్చిందని తెలిపారు. పెద్ద స్టార్స్ లేని



సినిమాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు. టిఎఫ్‌పిసి అధ్యక్షుడు కె.ఎల్. దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ కంటెంట్ ఏ కింగ్ లాంటిదని అన్నారు.




# 'మిస్టర్ బచ్చన్'లో బ్యూటీఫుల్ క్యారెక్టర్ చేశాను

**- హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే**

మాస్ మహారాజా రవితేజ, మాస్ డైరెక్టర్ హరీష్ శంకర్ హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'మిస్టర్ బచ్చన్' అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. ప్రతిష్టాత్మకమైన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై అత్యద్భుతమైన గ్రాండియర్‌తో నిర్మాత టి.జి.విశ్వ ప్రసాద్ ఈ సినిమాని నిర్మించారు. ఇందులో రవితేజకు జోడిగా భాగ్యశ్రీ బోర్సే నటించింది. మిస్టర్ బచ్చన్ ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజున విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**మిస్టర్ బచ్చన్ ప్రాజెక్ట్‌లోకి ఎలా వచ్చారు ?**

మాది ఔరంగాబాద్, మహారాష్ట్ర. మా నాన్నగారు ఉద్యోగ రిత్యా లాగోస్(నైజీరియా) షిఫ్ట్ అయ్యారు. అక్కడే నా స్కూలింగ్ జరిగింది. బిజినెస్ మ్యానెజ్మెంట్ కోసం ముంబై వచ్చాను. గ్రాడ్యువేషన్ లో ఉండగా చాలా మంది మోడలింగ్ చేయమని ప్రోత్సహించారు. ఆ ఫీల్డ్ లోకి అడుగుపెట్టిన తర్వాత చాలా నచ్చింది. కెమరా భయం పోయింది. కొన్ని కమర్షియల్స్ చేశాను. మంచి అవకాశం ఎదురుచూస్తున్నప్పుడు మిస్టర్ బచ్చన్ అవకాశం వచ్చింది. హైదరాబద్ కి వచ్చి ఆడిషన్ ఇచ్చాను. నా ఆడిషన్ మేకర్స్ కి నచ్చింది. జిక్కీ పాత్రకు నేను పర్ఫెక్ట్ అని సెలెక్ట్



చేశారు. తర్వాత లుక్ టెస్ట్ కోసం వచ్చినపుడు రవితేజ గారిని కలిశాను.

**మీ మొదటి సినిమాతోనే మాస్ మహారాజా రవితేజ గారితో నటించే అవకాశం వచ్చింది కదా.. ఆయన ఎనర్జీ మ్యాచ్ చేయగలిగారా ?**

నేను ఏదైనా చేసినప్పుడు హండ్రెడ్ పెర్సెంట్ ఇవ్వడానికి ప్రయత్నిస్తాను. హార్డ్ వర్క్ చేయడానికి సిద్ధంగా వుంటాను. రవితేజ గారితో వర్క్ చేయడం చాలా ఎక్సయిటింగా అనిపించింది. రవితేజ గారు ఛార్మింగ్ పర్సనాలిటీ.

**ఇందులో మీ పాత్ర ఎలా వుండబోతోంది ?**

ఇందులో నా పాత్ర పేరు జిక్కీ. తను తెలుగు మార్వాడి గర్ల్. తను చాలా క్యూట్, లవబుల్. డైరెక్టర్ గారు ఈ క్యారెక్టర్ ని చాలా బ్యూటీఫుల్ గా తీర్చిదిద్దారు. బచ్చన్ లైఫ్ లో జిక్కీ చాలా ఇంపార్టెంట్ రోల్ ప్లే చేస్తుంది. సినిమా అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ తో ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేసేలా వుంటుంది.

**ఇందులో మీ మెమరబుల్ మూమెంట్ ?**

ఇందులో క్యాసెట్ రికార్డింగ్ షాప్ లో ఓ సీన్ వుంటుంది. ఆ సీన్ చేసిన తర్వాత డైరెక్టర్ గారు.. 'ఐయాం ప్రౌడ్ అఫ్ యూ' అన్నారు. అది నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది.

**తొలి సినిమాకే తెలుగులో డబ్బింగ్ చెప్పడం ఎలా అనిపించింది ?**

ఇది నా మొదటి తెలుగు సినిమా. నా వాయిస్ ఐతే ఆడియన్స్ మరింత రిలేట్ చేసుకుంటారని డైరెక్టర్ గారిని కోరాను. తెలుగు డబ్బింగ్ చెప్పడం మొదట్లో కాస్త డిఫికల్ట్ అనిపించింది. అయితే డైరెక్షన్ డిపార్ట్మెంట్, టీం చాలా సపోర్ట్ చేసింది. దాదాపు వారం రోజుల్లో డబ్బింగ్ ఫినిష్ చేశాను. చాలా బావొచ్చింది.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144